శ్రీరస్తు.

బాలరామాయణము.

ద్వితీయభాగము.

షష్ఠాంకము.

(తరువాత శూర్పణఖయు మాయామయుండును బ్రవేశింతురు.)

శూర్ప—మాయామయా! తాతగారి తెలివితేటలు నీకుఁ దెలిసినవేకదా? తాను జేయఁ బూనినకార్యము మనయిరువురివలనంగాని నెఱవేఱ దని మనల నియోగించినాఁడు.

మాయా—శూర్పణఖా! తాతగారి మతిచాకచక్యము నీవు నాకుఁ జెప్పవలయునా! చంద్రుఁడు చల్లనివాఁ డని యెవరికిఁ దెలియదు.

గీ. తగునుపాయంబులను [illegible] ప్రాభవంబును [illegible]
నీతిశాస్త్రంబునందు [illegible] జేయఁదలచినకార్యంబు సిద్ధిఁ జెందు.

కావున మనము మాల్యవంతునియొద్దకే పోదముగా.

శూర్ప—అట్లే చేయుదము (అని యిరువురు పరిక్రమింతురు)

మాయా—గీ. రావణుఁడు చేయుచున్నకార్యములయందు
మంచిచెడ్డలు గురించి [illegible]
మాల్యవంతుఁడె యున్నాఁడు [illegible]
[illegible]

(అంతట మాల్యవంతుఁడు ప్రవేశించును)

మాల్య—(స్వగతము నభినయించి) [illegible]

[illegible]

గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
ఇటులు [illegible]
[illegible]
[illegible]
[illegible]

(అని స్మృతి నభినయించుచు) కైకేయీదశరథులవృత్తాంత మేమైనదో తెలియనేలే దు (అని నలుదిక్కులుఁ గలయంజూచుచుండ శూర్పణఖయు మాయామయుఁడును బ్రవేశింతురు)

మాయా—ఆర్యా! జయము జయము.

శూర్ప—కనిష్ఠమాతామహా! జయము జయము.

మాల్య—వత్సలారా! కుశలమా! మీపోయినకార్య మేమాయెను.

మాయా—దేవర సెలవిచ్చినట్లే జరిగెను.

మాల్య—సవిస్తరముగాఁ జెప్పుడు.

మాయా—ఆర్యా! వినుము. ఒకనాఁడు దశరథుఁడు కైకేయితో దేవేంద్రునికి సాహాయ్యము చేయుటకై యసురవిజయంబున కమరావతీపురి కేగఁగాఁ జూచి రాముని వంచించుటకై శూర్పణఖయు నేనును కైకేయీదశరథుల రూపంబులో సమరాంగణమునుండి వచ్చినట్లయోధ్యాపురి కేగఁగా మమ్ము వటివందిమాగధులిట్లు కైవారముఁ జేసిరి.

చ. అసురుల నెల్లఁ బేర్మిగులు నట్లనిలోఁ బరిమార్చి చక్కఁగా
నెసలు పదింటియందు నపుఁదీవలు బ్రాఁకఁగఁ జేసి దేవతా
బిసరుహనేత్ర లందఱకు వేడుక మోములఁ నిండఁగాఁగళ
బ్రసహితుఁ డౌచు మాదశరథక్షితిపాలుఁడు వచ్చెఁ బ్రోలికిన్.

మాల్య—తరువాతఁ దరువాత.

శూర్ప—తరువాత నో తాతా! సంగరవిజయమును విని పురజనులెల్లఁ దూర్యములు వాయించిరి. వారాంగన లాడిరి. తోరణము లలంకరించిరి. జెండాలు కట్టిరి. పరిమళచూర్ణములు వెదఁజల్లిరి.

మాల్య—తరువాతఁ దరువాత.

మాయా—తరువాత మాయాకైకేయీదశరథులమైన మేమిరువురమును యుద్ధాస్థానమునకుం బోతిమి. పిదప మానశూర్పణఖచే బోధింపఁబడి మంథర యను కైకేయీపరిచారిక నాసమీపమునకు వచ్చి కైకేయి వచనములుగా నిట్లనియె.

క. వరములు రెం డొసఁగితి వొం, బరమున గ్గమునందుఁ బోవుపట్టున రథతూ
బర మూడిపడిన నేతూ, బరమున సంబరులు ద్రేలు బన్నితి వేడ్కన్.

క. అం దొకటిఁ జేయఁదగు నా, నందనునకుఁ బట్టబంధనము కౌసల్యా
నందను నరణ్యమునకుం, బంపుగఁ బదునాలుగేండ్లు నుండియుం గొనకన్.

మాల్య—తరువాతఁ దరువాత.

శూర్ప—అప్పుడు మనమాయామయుఁడు నిజముగ దశరథుఁడువలెనే వినిన చెట్లును పుట్టలును రాళ్ళును రప్పలును గూడ నేడ్చుపగిది నతికరుణగా నేడ్చెనఁట.

శ్యా—మాయామయా! తక్కినవృత్తాంత మంతయు నీవే చెప్పుము కవిముఖమునుగా విని నంతసంతస మితరులవలన వినినఁ గలుగదు.

మాయా—(నవ్వి)

క. కుడియెడమప్రక్కలం బడి, వెడలెడు కన్నీరు యమునవిధమున మిన్నే
ర్పడువునఁ బ్రవహింపంగ నే, నడలితి నిజమైనకరుణ మనుకొనుపగిదిన్.

మాల్య—స్వామిభక్తి గలవారికిఁ జేయరానిపనియును మతిమంతుల కసాధ్య మగుకార్యంబును లేవుగదా తరువాతఁ దరువాత.

మాయా—ఎట్టకేల కంగీకారముం జూపి నట్లభినయించుచుఁ దుట్టతుదకు రాముని యరణ్యాగమనము స్థిరపఱచితి నతఁడును బోవుటకుఁ బ్రయత్నించెను.

శూర్ప—అతఁ డొక్కఁడే కాఁడు సీతతో లక్ష్మణునితోఁ గూడ బోనెంచెను.

మాయా—ఆర్యా! పగవారి నైనను మహాత్ములను వంచించునప్పుడు దుర్మార్గులకైనను దుఃఖము రాకమానదు సుమీ.

గీ. క్రూరజాతిగదా దైత్యకులము మొదట
నందులోఁ గార్యపరుఁడనై యరిగితి గద
తండ్రిపనుపునఁ బోలె నాతండు వనికిఁ
గదలుటలు చూడ నిజము నాకె డెప్పుపట్టెనే!

ఒకనిష్ఠమాతామహా! యింకొక విచిత్రమైన విశేష మాలకింపుము.

గీ. ఇల్లు వాకిలి విభవంబు లెల్ల విడిచి, తండ్రిపనుపున నగ్రకాంతారములకుఁ
బోవునాఁడును గనుమాయఁ బోక వాని, మొగము పున్నమజాబిల్లిపగిది నుండె.

తరువాత మే మిరువురమును సత్యదశరథుడు వచ్చునేమో యని సందియపడుచు మా మాయారూపంబులు విడిచి యేమి కాఁబోవునో చూత మని యాపౌరులలో నొకరులమై యచటనే యుంటిమి. పిదప నెవరో మాయాకైకేయీదశరథరూపంబులతో రామభద్రుని వంచించి రని పెద్దకోలాహలంబు పురము నాల్గుప్రక్కల నిండెను.

మాల్య—తరువాతఁ దరువాత.

మాయా—తరువాత వామదేవప్రభృతు లందఱు రామభద్రుఁ డడవికిఁ బోవుదారి క

ష్టమైన విరిసిన వృత్తాంతముం జెప్పి కాళ్లను గడుపును బట్టుకొని ఒలిమ లీనను నత
డు శ్లోకార్థముం జెప్పెను.

ఉ. జనకుఁ డటంచు నే నలసతాసన మాదలఁ దాల్చినాఁడఁ బ
ట్టసమున నింక రాజు భరతప్రభు వే నదునాలుగేఁడులుం
జనకుఁడు గాక వాఁ డొకనిశాచరుఁడే యగుఁగాత యక్షుఁ డై
నను నగుఁగాక నే సురల నమ్ముఁడు మీకు జోహారు చేసెదన్.

అని చెప్పి యుషవికి జానకీసౌమిత్రులతోఁ గూడఁబోయెను మేమును దేవరపాదము
లమునను వర్చితి మింకఁ జేయంపగిన పనుల భారమంతయు మీతలనే యున్నది
(అని మాయామయుఁడును శూర్పణఖయు నిష్క్రమింతురు)

(పయనాత మాతలిసారథికం బగురథంబుతో దశరథుండును గైకేయియుఁ బ్ర
వేశింతురు)

దశ — ఆర్యా మాతలీ యింకను రఘురాజధాని యెంతదూరమున నున్నది.

మాత — మహారాజ అదిగో సరయూనది! దానిచేఁ జుట్టి కోఁబడిన ప్రాకారము కలదే
సాకేతపురము (అని రథము వేగముగాఁ దోలును)

కైకే — ఓసరయూనదీ! భగవతీ! తల్లీ నమస్కారము మేము ప్రవాస మేగివచ్చినప్పుడు
ముందుగా మా నేత్రములకుఁ బ్రత్యమామృతకబల మగుసాకేతపురము నేఁడేలొకో
కాలకూటకబళముగాఁ గానుపించుచున్నది. అయోధ్యఁ జూచుటయం దిన్నాళ్ళ
నలెఁ గాక నా చెంపము వ్యాకుల మగుచున్నది, నాకొడుకులను గోడండ్రను సుఖ
ముగాఁ జూచెదనా చెప్పుము.

దశ — ఓప్రియురాలా!

సీ. శాంతచిత్రము లైనచత్వరాంతరభాగముల నందు కేలొకో మూకలైరి
వినరాదు మార్దంగికనినాద మేలొకో మధురసంగీతసంభ్రమముతోడ.
పేరవ చేలొకొ బ్రహ్మనాదము లాగమములు ఘనపడక మజాఘనలతోడ
క్రీడాసమస్యపూర్తిజ్ఞయొనర్ప కూరకే సుకవీంద్రు లేలొకో స్రుక్కవడిరి.

గీ. అమితసందిష్టనంబును నలుపబిర్ర, మధికవిద్వద్వివాదము ననుపమాన
సరసకవితాప్రసంగంబు నతిపగిదు, మాన మైయుండు మనరాజధానియందు.

(అని రథావతరణ మభినయించును)

మాత — మహారాజా! తొందరపడక ప్రయాణము నేను దేవేంద్రునిపాలికిం బోయెద
(అని నిష్క్రమించును)

దశ—(దిగి లోనికిం బోయి) ఎవఁడురా! అచట.

(తెరలో) అయ్యా నేను కాంపిల్యుఁడను సౌవిదల్లుఁడను.

దశ—సుమంత్రుని వామదేవుని ద్వరఁగా బిలువుము (అనఁగా సౌవిదల్లుఁడు పోయి వామదేవునితోఁ బ్రవేశించును)

వామ—దశరథమహారాజ! నేను వామదేవుఁడను సుమంత్రుండును వచ్చుచున్నాడు

దశ—(వినక శాంతచిత్రములైన అనుపద్యమును మరలఁ జదువును)

వా ఉ. జననీ మూకునిఁ జేయుమా నను నమస్కారంబు మద్వాణి!

(దంపతులనిరువురినుద్దేశించి)

చె. వ్వినరో నివ్వవు మీకుఁ బ్రాణములు దేవీ దేవరా ప్రోవుఁడీ

(దంపతు లిరువురు నాకులపడుచు వడుగుదురు)

వనవాసంబునకేగె రాఘవుఁడు సవ్యాజంబుగా నేఁడు మీ

తనువుల్ దాల్చిన యాయకాం ద్రనుప సీతాలక్ష్మణోపేతుఁడై.

(విని హారామ హాలక్ష్మణ హాసీత యని దంపతు లిరువురను మూర్ఛవోదురు)

వామ—దేవా! ఊరడిలుము ౨. తల్లీ! ఊరడిలుము ౨.

దశ—(మూర్ఛనుండి లేచి) వామదేవా! కారణమేమి?

వామ—కేకయకులమునకుఁ బెద్దదుర్యశముఁ దెచ్చుకారణము.

కైక—మాపిల్లఁడు భరతుఁ డొనరిచిన దుశ్చేష్టలు కావుగదా (ఆలోచించి) భరతుని దుశ్చేష్టలైనచోఁ గేకయకులమున కేమి రఘుకులమునకే యపకీర్తి వచ్చును

వామ—తల్లీ పాపము శాంతించునుగాత. చంద్రుఁ డెంచకాయునా.

దశ—త్వరఁగాఁ జెప్పుము నా డెందము మిగులఁ దొందరపడుచున్నది.

వామ—గీ. ౧ రెండువరములు మిమ్ముఁ గోరెనఁట కైక

౨ యొసఁగితిరఁ టీరు నా వరయుగ్మకంబు.

దశ—ఆఁ! ఔను కోరినదియు నిజమే యిచ్చినదియు నిజమే.

వామ— ౩ భరతునకు రాజ్యమం దొక్కవరముచేత

౪ రాము వనవాస మొక్కవరంబుచేత.

కైక—అయ్యో! యెంతనిర్భాగ్యురాల నైతిని.

దశ—అక్కటా యెంతకష్టము సంప్రాప్తించినది.

చ. ముదుసలిగాన లేఁజిగురు బోఁడికి నచ్చుఁ డటంచు నన్ను ని

ట్టి దురిత మెట్లు చేసెనొకో డెందము తాయిగ నంచుఁ గాక ని

[illegible] నుసు [illegible] ని [illegible]

[illegible] నున్నారో.

([illegible]) రామదేవా! ఆ కైకేయీ వరములు [illegible] నున్నారో

జాన — రామభద్రు [illegible] బంపించిన వెంటనే లేచిపోయితి.

[illegible] — [illegible] రామభద్రు) నేలతో [illegible]

రాలేదా?

జాన — [illegible] చెప్పి [illegible] నీ మాటలే చెప్పి రాకపోయె

ను (అని జనకుడు [illegible])

[illegible] — నాయనా! రామభద్రా! [illegible]! నీవును [illegible] మాట

[illegible]?

[illegible] — [illegible]! [illegible] జూచితివే.

(అని [illegible]) ఓ పిల్లీ! [illegible] రామభద్రు [illegible]! సీతాజననీ! [illegible]

[illegible] ప్రాణము

లు [illegible]! [illegible] సీకెట్లు [illegible]

[illegible] అనుభవించుటకే పుట్టితివా కోడు

రా! ఓ పిల్లీ [illegible]! నావలన నీవును బరిహాసపాత్రురాల వైతి

వి. ఓ కౌసల్యాదేవి [illegible] ఓ సుమిత్రా నిన్ను జూ

[illegible] (అని ఏడ్చుచుండగా కౌసల్యాసుమిత్రలు ప్రవేశింతురు)

కౌ — [illegible] సుమిత్రా! [illegible] పుట్టినవాడే [illegible]! రా

మునకే [illegible] లేకపోయె పిల్లవాడైనను వానికి గ

లబుద్ధి [illegible] లేదు.

సుమి — [illegible] కౌసల్యాదేవీ! వేయుమాట

లేల [illegible] యున్నభర్తనైనను గా

పాడుకొందుము [illegible].

[illegible] — [illegible]! [illegible] లేచిపొమ్ము. కౌసల్యా

సుమిత్రలు [illegible] వారి [illegible] ఎట్లు [illegible].

[illegible] — [illegible] యోకౌసల్యాదేవీ! రాముననుసరించిన

పుత్రుని [illegible] సుమిత్రా! రాఘవు నడవికంపించి భరతునకుఁ బెట్ట

[illegible] యిప్పటి నేయున్నది.

దశ—నాయనా! ఆమాట విని నా పుత్త్రిక యేమనెనో!

రామ—అత్తగారి పలుకులు వేదములంటివి అవి తలఁచుకొనిన హృదయము మెండ విచ్చి కాలిపోయినట్లు కాలిపోవును.

ఉ. ఈ గిరిపుత్త్రికాపదములఁ బలుక నాలయముఁ బూర్ణుఁడు కాఁడు మైక యు
ప్పొంగి వచించు నే నిజము పాపిని దగ్గిరఁ బెంచుఁ గూడఁ బో
నోఁ ధరయందు నిర్మలమనస్థితిపాలకులంబున నీతం
డుఁ గనుచుండె నానుడి కనితో విలు సజ్జముఁ జేసి యుంచెఁగా.

సుమి—ఇది మాతామహుని యానతి ప్రకారము మున్ను మన పూని వస్త్రములకు త్త్రిక నొసఁగి యేమి.

దశ—ఆపుత్త్రికామాటలు విని రామభద్రుఁ డేమనెను?

రామ—ఇదిగో చెప్పుచున్నాను.

సీ. జనకునియానఁ గానలను సంచరియించుటఁ గష్టమేమి తా
తనియులు గొప్పగొప్పమునిరాజులసేవ లభించుఁ గొందలన్
వనధిఁ గట్టి శక్తి గలవాఁడె నొకండనె యుండుఁ దండ్రి గి
వనయము నానయున్ వినుల వానటగాఁగ సత్కృ మున్నహో.

కైక—ప్రకృతిసుకుమారికి యగు మానవుకులాంగనారత్న మేమనియెనో!

రామ—తల్లీ! జానకి పుట్టినింట నొండె యత్తయింటనొండె ప్రియభీమాతనుగ నోట రామచంద్రుం
డు మరలి వచ్చునంతకు నుండుము వింధ్యాచలకాననభూములు నీవంటి సుకుమారులకు
శ్రేష్ఠ్యవంతురాండ్రు సంచరింపఁ దగినవి కావు అని చెప్పినను నామె చెప్పిన యొం,
త్తర మీపత్త్రమునందు వ్రాసియున్నది విస్తరించిన శోకంబుచే దగ్గుత్తికపడి నేను చె
ప్పలేకుంటిని (అని పత్త్రికదశరథునిచేతి కిచ్చి తాను బోరున నేడ్చును)

దశ—(చదువుచున్నాఁడు)

చ. జనకుఁడు సర్వరాజనరచారు పదం దగుఁగాక మామగా
వినుఁ డెఱిగంటి కేని సభ రూఢిమహింతురుగాక రామచం
ద్రునిచరణారవిందములు నోముచుఁ గానలలోఁ జరించు నా
మనమున కున్నసంతసము మాములుఁ దండ్రులుఁ జేయనేర్తురే.

కౌస—అతిప్రియమైన దుఃఖమాఁపుకొని?

గీ. తమ్మకుఁడ్డుండు తోడురాఁ దరుణితోడ, జనకునానతి నడవికిఁ జనెనపుత్త్రు
కథను ముదమందవలసినకాల మున్న, జలముఁ జార్చెనె పాపిలోచనము లకట.

(వాల్మీకి వెనుక్కి తోఁటలో)

ద. వాడిన సిగ్మ్య రాఘవపుణ్యమును రామునివేప నిత్యము
స్థిరతరవక్షమున ఏవని దోఁగల రంధ్రముల యానల గానము
నిలుఁ చిత్రిదాఁకు కులకీర్తులను బాలలఁటే ప్రసూ
నమానవపంగకాంత లనునాత్మజు తేలోకా పేవు చేనిటకున్.

[illegible] —— నా రామచంద్రుఁడు రాజచిహ్నములు విడిచి తాపసవేషముఁగ [illegible] చెంగెనా! యేమి.

[illegible] [illegible] పరిమాణము [illegible] చంద్రుఁడు.

[illegible] [illegible] చేసి నిర్భుఁడ [illegible] [illegible] నిర్భుఁడ
[illegible] [illegible]! [illegible] [illegible] వినుచున్నావు?
[illegible] —— [illegible] నాఁడు [illegible] [illegible] [illegible]
[illegible] —— [illegible] [illegible] [illegible] [illegible].
[illegible] —— [illegible] [illegible] [illegible] [illegible] నిర్భుఁడ
[illegible] —— [illegible] [illegible] [illegible] [illegible]!
[illegible] —— [illegible] [illegible] [illegible] [illegible].
[illegible] —— తాపసాశ్రమములు [illegible] నాయన్న [illegible]
[illegible] —— గీ. [illegible] [illegible], [illegible] [illegible]
[illegible] —— [illegible] [illegible] [illegible], [illegible] [illegible].
[illegible] —— [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెల్లనలగుచున్నవి

గీ. స్వర్ణ నేను వెంట బని కేగ భగిని పగిదిఁ
దాను యజమానితోఁ బోవఁ దలఁచు మంచి
గురుజనత్రపఁ దల వంచుకొనుచుఁ గంటె
నైగ గావించె వత్సలత్మ్యుఁడు నతికి.

[illegible] —— వేయునేల యోగ్యులయిందు మనలత్మ్యుఁడును రామచంద్రునకు శిష్యుఁడే కాఁడు వాఁడు పరువాని.

[illegible] —— క. [illegible] [illegible], [illegible] మేల్మియు [illegible]
[illegible] గురుజన [illegible], [illegible] యొక్క [illegible] [illegible] [illegible],
[illegible].

సీ. స్త్రీ జనుల్ దనై పలుక సాంగిన ప్రనాకనపుటకి నాటిసాంగిన మునాకుఁడ మున్క
ఘన చెను కొనుమనాకుఁ గూడ మాఁపు పిలచిం నీచిన్నిముఖపురా జేసరాత
శారికా మాటలు నాలింపు మికనైన రంతు నాతోఁ బాపురమ్మలార!
పంజరయుంచు నావిూఁద దాత్యూహి నీవు నాయాశ లేదింక లీలాశుకంబ
యనుచుఁ బ్రిత్యేక మవెగి పెంచినసమస్త, పక్షులను జేతనిడు రుచుఁ బైనమునకు
సెలవు గోరిన నీళ పల్కులు సమస్త, పౌరజనములగుండియ ల్పగులఁ జేసె.

కైక—మాజానకికిఁ గోరికలంతయున్న నెంతో యూపిరము.

వామ—దాని కేమి యీమాట వినుఁడు.

చ. అడుగుల నంటి నచ్చుప్రియయశంసనుఁ జూపెను బంజరంబు వెం
బడిఁ జనుదెంచె లేడి బలిమాలి మరల్చెను జిల్కమాటకుం
బెడిచెవియొగ్గ నన్నఁ బ్రనవీసుతచర్యలు విన్నఁ గన్న నె
వ్వఁడు జయవెట్టఁ డెవ్వఁడు కృపాపరుఁడై కయివెట్టఁ డిప్పురిన్.

దశ—తరువాతఁ దరువాత?

వామ—దేవా! యీమాటలకేమి, యీమాటలు చెప్పినఁ బుండుమీఁదఁ గారము జల్లినట్లుండు నని యేఁజెప్ప సంశయించుచుంటిని.

శా. క్రీడోద్యానమ నీకుమంగళము ని న్నీతిఁణంతునోడోలికా
క్రీడాగారమ నీకు భద్రి మనురక్తింజూపు మేనాటికిం
గ్రీడావాపిక నీవు మిమ్ముల నిఁకేరిం జూచునో చూచదో
క్రీడావస్తువులార మర్వకుఁడు పేర్మింజూచి మీజానకిన్.

దశ—హా! రఘుకులభద్రి రామభద్రి! అట్టి దిలీపవంశమున కేలయీవిపరీతచరిత్రము!

గీ. వసుధ యేలుచుండె వహ్వారే! దశరథ, ఝూర్ధవుండు మూఁడుగాళ్ళముసలి
క్షీరకంఠుఁడైన శ్రీరామచంద్రుండు, కానకేగుచుండెఁ గాంతతోడ.

వామ—సఖా! భూదేవేంద్రి! మీమాట లటుండ మనపౌరులకు రామచంద్రప్రవాసదుఃఖ మెట్లు చల్లార్పఁగలము!

ఉ. అక్కడఁ బౌరకాంతల సమాజము గొమ్ములు బొందుకోవడిన్
ముక్కలుగాఁగ హారముల ముత్తెము లూడుచు బాష్పపజ్కితో
నొక్కటిగాఁగ నేడ్చు మెడలొప్పగ నొక్కలఁ దూర్చి వీక్షిన
ల్సక్కల నున్న పంజరపుఁ బక్షులు నెక్కనవంత నేడ్వఁగన్.

రా—(నిట్టూర్పు విడిచి)

గీ. [illegible] నము [illegible] మను [illegible]
([illegible]) [illegible] !

[illegible] మనోపలము రాము, చందనంబు నాకు జ్వాలన మయ్యె
([illegible]) సఖా! [illegible] ?

గుహు—నేను గూడ వెంటవత్తునని పట్టుపట్టిన భరతునకు నిజపాదుకాయుగళ మిచ్చి నందిగ్రామమున నీవు పూజించుచుండుమని యొసగి [illegible]. భరతపాలిత రాజ్యరక్షణంబునకై చిన్నతమ్ముని సహాయునిగా నుండుమని యాజ్ఞాపించి సుమంత్రుని వెంటఁ దీసికొని సీతాలక్ష్మణులతో నీకాడు [illegible] బోయెను.

(ఇంతలో సుమంత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు)

సుమం—ఆర్యానతిగా దేశ మతిక్రమించి పదునాలుగేండ్లు బోవు రామభద్రుని చేఁ బ్రతిపదంబునను [illegible] నయ్యో [illegible] శ్రీ [illegible] వించి [illegible] ప్రవేశించితిని. [illegible] గారు [illegible] ముందు [illegible] గాదో (అని యాలోచించి రామభద్రుని గుర్తించి) [illegible] యున్నాఁడు (అనిసమీపించి) మహారాజా! జయము జయము. [illegible] రామభద్రుఁడు సుమంత్రునిద్వారా [illegible] మున్నాఁడు.

రా—(నోటమాటరాక [illegible]) [illegible] వనవాసచరిత్రము సంపూర్ణముగా [illegible].

రా. భార్యలు—సీతాలక్ష్మణ [illegible] మా రామభద్రునకుఁ గుశలమా?

సుమం—[illegible] జనుల [illegible] వారిదుశల [illegible].

రా—సఖా! సుమంత్రి! [illegible] వనవాసచరిత్రము [illegible] తెల్పుము?

సుమం—దేవా! అయోధ్య నగరి [illegible] చెప్పుదునా? ఆకర్ణింపుము.

చ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]—[illegible]! [illegible]! [illegible]
[illegible]

పోయితివా!

దశ—వారి సుకుమారశరీరములేమి! కైకయు నిర్దయురాలు. తరువాత?

సుమం—పురసమీపప్రదేశమతిక్రమించి పోయినపిదప.

గీ. దృష్టిపథమును దాటువరకు మమ్ముఁ జూచి, యేమియు నెఱుఁగక కష్టపడుచు నడువ
నోపలేనని యన్న నొప్పించి యారాత్రి, లక్ష్మణుండు కుశస్థలమున నిలిపె.

కైక—ఎట్టులైనను లక్ష్మణుఁ డవసర మెఱిఁగినవాఁడు.

సుమం—మఱునాఁడుదయమున నాకుశస్థలమునుండి నడువ నారంభింపఁగా,

గీ. కుశకంటకంబు చూచుకొని మెల్ల నడువుము, పైనఁ గప్పికొనుము పైఁటకొంగు
యెండ ప్రబలునంచు నేర్పుచు నేర్పిరి, పథికసతులు సతికి బాటనడక.

ఇట్లు కొన్ని దినంబులు నడిచి క్రమముగా గంగాతీరమునకుఁ జేరితి మని నిశ్చయించు
కొనుచుండి మార్గాయాసపరిశ్రాంత యగుసీత యచ్చటనున్న చేలకాపరులగు కన్య
కలం జూచి స్త్రీస్వభావసులభంబగు చాపల్యంబునఁ దోఁవయడిగిన వా రిట్లనిరి—

ఉ. అల్లదె పంటచేల్చిలుక లవ్వరివెన్నుల పైనవ్రాలుఁ బై
నుల్లసితాబ్జ మెక్కుచెఱు వున్నది నాఁగటి నిల్వచాలులం
దెల్లెడఁ దుంగతావు లొలయించు పొలంబులు కొన్నిదాఁటఁగాఁ
దల్లి సమస్తభక్తజనతాపనివారణి గంగ గన్పడున్.

రాజభార్యలు—మాపురాణశ్వశురుం డగు భగీరథుని కీర్తిపతాక యగు గంగ వృ
త్తాంతము ముసలిజవదారులు చెప్పఁగా వినుటయే గాని మేమెన్నఁడును జూడలేదు
ఇప్పుడు మారఘుకుటుంబ మాగంగాతీరమున నున్నదా? తరువాతఁ దరువాత?

సుమం—తరువాతఁ బొద్దు గ్రుంకువేళకు గంగయొడ్డునకుం జేరి దాఁటుటకై నావ
యెక్కిరి.

కైక—భగవతి! తల్లీ భాగీరథీ! భగీరథునిపేరు తలఁచుకొని యైనఁ బుట్టింటివైపు వా
రిని సుఖముగా నవ్వలియొడ్డుఁ జేర్పుము.

దశ—(తొందరతో) సుమంత్రా! నావకుఁ గర్ణధారుఁ డున్నాఁడా లేఁడా?

సుమం—దానికేమి లోపము! మనలక్ష్మణునకు మిత్రుఁడును నిషాదాధిపతియు నగుగు
హుఁడేకర్ణధారుఁడు.

కౌస—తరువాతఁ దరువాత?

సుమం—ఉ. అంబుధరంబు స్వర్గవసుధాతలలోకము లాక్రమింపఁగా
నంబుజవైరియున్న మదనారి శిరంబున నాటలాడు లో

కాం॥ నభాపహాంత్రి నములాత్మ నమర్త్యఘునిం దరించిబా
స్నాంబువు గ్రీష్మఁ దాపసుల యాశ్రమభూములు చేరి రందఱున్.

రాజభార్యలు—అమ్మయ్య! ఇప్పటికి మంచిచోటికిఁ జేరిరి. తరువాత?

సుమం—పిదపఁ బ్రయాగకుఁ బడమటివైపుననుండి పోవుచు నొకరాత్రి గడపి వేగి యమునానదిని దాఁటి చిత్రకూటపర్వతమునకుఁ జేరితిమి.

దశ—దేవీ! కౌసల్యా! చిత్రకూటారణ్యము సుకుమారులగు మనసీతవంటివారు సహనఁదగినది కాదు సుమీ!

సుమం—గీ. పచ్చి యులపంబు నేసినపర్ణశాల, యందు సౌమిత్రినీతఫలాదికంబు
లారగించుచుఁ గొన్నినాళ్లట వసించి, రితరగోష్ఠులఁ జుట్టాల నెల్లమఱచి.

మఱియును నచ్చట—

ఉ. నారలు కట్టుచీర లశనంబులు దుంపలు మంచిపండ్లుప
హారము లిష్టితోళ్లు శయనంబులు కొండగుహల్ నరేశ్వరా
గారము లద్రిభూములును గాననభూములు నాటచోట్లువి
పీఠవరాగ్రపూర్తి కటవీగృహవర్తికి రామమూర్తికిన్.

కౌస—ఆహా! ఎంతపుణ్యమో! మాసీత వనములయందును గృహిణియై కాఁపురము చేయుచున్నది!

సుమం—ఇదిగో యింకొకమాట చెప్పుచున్నాను.

ఉ. మంచిఫలంబు లేఱి యజమానికి ముందుగ విందొసంగి శే
షించినపండ్లు లక్ష్మణునిచేత భుజింపు మటంచుఁ బెట్టి గా
లించుచుఁ బచ్చిపండ్లు రుచిలేనిఫలంబులు కొన్ని తాను భ
క్షించును నారిలేఱిన సుశీలయన న్వనుండె సీతయున్.

కౌస—మహారాజు కడుపునఁ బుట్టి యీదరిద్రసంసారకృత్యము లెన్నఁడు నేర్చుకొంటివమ్మా కోడలా!

దశ—దేవీ! ఒకరు నేర్పనేల? అన్నియు దైవమే నేర్పును.

సుమం—ఈమాట యాలకింపుఁడు? హృదయము కరీషమువలెఁ గాలిపోవును. మార్గాయాసకరము లగుప్రయాణములయందు.

ఉ. వేఁటకుఁబోయి బిట్టలసి వేఁ జను దెంచిన నాథుఁ జూచుచుం
పైఁట చెఱంగు జాఱఁగ గుబాలున లేచి భుజంబువీఁ ద వి
ల్లెలు నందిపుచ్చుకొని యేఁకటఁ గొమ్మలకుం దగిల్చి తా

బోఁటిరొమ్మునర్చ్చపేవ తలపోసిన నబ్రిమొనర్చ్చ నేరికిన్.

దశ—తరువాత?

సుమం—జానకి నపహరింపఁ దలఁచిన విరాధప్రముఖులఁ జంపియు సీతశరీరమును మ్రుక్కుచేఁ జీలినకాకి నేకాక్షిం జేసియు నాయాశ్రమభూములు నిష్కంటకములుగాఁ జేసి దక్షిణదండకారణ్యంబునం బడి పోయిరి.

దశ— సుమంత్రా! క్రొత్తకోడలు సీతయొక్కయుఁ గుఱ్ఱవాఁడు లక్ష్మణుని యొక్కయుఁ బ్రథమపథికత్వము నామదిని వివశముగాఁ జేయుచున్నది.

సుమం—వివశునిగాఁ జేయక యానందపఱచునా యేమి?

గీ. అలసి కూర్చుండుతఱి నాథుఁ డవనిజాత
యలసియును దాను విసరుఁ బైతాంచలమున
వత్సలక్ష్మణుఁ డంఘ్రిసంవాహనంబు
వరుసఁగావించు నలసట వడక తాను.

రాజపత్నులు—దేవా! ఆగర్భశ్రీమంతు లగునీసీతాలక్ష్మణుల కీపథికజనయోగ్య మగుగురుజనశుశ్రూష యె ట్లలవడినదో!

సుమం—మహాభాగులకు మంచిపనులు నేర్చుకొననక్కఱలేదు.

దశ—మారామభద్రునకు జానకికంటె లక్ష్మణునియందే యొక్కుడు దయ.

సుమం—దేవరసెలవిచ్చినమాట నిజమే.

గీ ఘోరకాంతారములలోని దారులందుఁ
బుడమికానుపుతోఁ గూడ నడచునపుడు
బాష్పసంరోధయత్నసంపాతియైన
రాఘవుని దృష్టి భ్రాతపై వ్రాలుచుండు-

కాని, నాకీవ్యాపారము దలఁచిన రాముని మీఁద మిక్కిలి కోపమువచ్చును.

చ నగములపొంత దారిఁజనునాఁడు కుమారుఁడు ముందుఁ గొన్నిలేఁ
జిగురులు రాల్చుచు న్నడువ సీతయుఁ బాదములందు నల్లచి
మ్మఁగ నుసురుస్సురంచుఁ దనమాటునరాఁ దెగఁద్రిప్పరాముఁ డొ
క్కగడియ నిల్వనీక మొనగాఁడగుచుం బవలంతయున్ననిన్.

తరువాత నిట్లు నడచుచుఁ బోయిపోయి.

గీ. అజగరశ్వాసభీతమృగాంగణంబు, హరినఖధ్వస్త దంతావళౌరవంబు
నశనకందార్థశబరఖాతాచలంబు, వింధ్యగిరిఁ జేరెరాఘవోర్వీధవుండు.

కౌస—పితృవాక్యపాలకులైన నాపెంపుడుకుమారులు మారోవెల భయంకరములగు కోఁ
రలుగల సింహములచేఁ బులుఁగుచున్న సర్పములనెత్తురనుభ్రాంతిచే నాలుకలుచాఁచి
నాకుచుండు మాణిక్యములచే నావృతమగు పద్మరాగమణులును గల వింధ్యారణ్యమున నడచు
చున్నారా! హా! హతదైవమా చాలుఁ జాలు! లేయనంటిబోదెను గలుతుండా
ఘాతమునరా! రాఘవకుటుంబమును ననుఁ నలోఁ గాపాడుము.

దశ—గర్వాక్రైన మాటనివాఁడను నేనేమిచేయఁగలను? మాలతీపుష్పమాల దర్భచే
గ్రుచ్చఁబడుచున్నది.

సుమం—మహారాజ! వనములలో నిట్లు కష్టములపాలగుచున్న జానకియు.

ఉ. కొండలుచూచి భీతిలడి కొంపాడిగ సనుదోయి మూర్ఛను నో
రెండి భరింపలే కలసి యెచ్చటినీళ్ళను గ్రావఁబోవుఁ గూ
ర్చుండఁగఁ జెట్టుబెట్టుకడ కొయ్యనఁ జేరుచు నిల్చుఁ గాఁపురం
బుండఁదలంచు రమ్యముగ నున్నవనంబుల నెల్లచోటులన్.

దేవా కష్టతర మగునింకొకమాట విన్నవించుచున్నాను.

ఉ. నీరులు లేనిచోట ధరణీసుత దప్పిక మూర్ఛవోవ శో
కాలసచిత్తుఁ డైనతనయన్నను వద్దని చెప్పి మాలుదా
నీలతయాకులందిగిచి నేర్పవ దొన్నెలుగట్టి తమ్ముఁడే
వేళను నీటిచోట్లు కనిపెట్టి జలంబులు దెచ్చునచ్చుగన్.

(అందఱును నిట్టూర్పునిగిడించుచున్నారు.)

కౌస—నాయనా! లక్ష్మణా! ఇచ్చటికిరమ్ము, నీపాదపద్మములు శిరసావహింతును?

కైక—సఖి కౌసల్యా! రాముఁడెక్కడ లక్ష్మణుఁడెక్కడ? సుమంత్రుఁడెక్క
డనో జరగిన కథను జెప్పుచున్నాఁడు.

దశ—నాకివేమియుఁ దెలియవు, విషాదసముద్రములో మునిఁగిపోవుచున్నాను.

కౌస—రఘువంశమునఁ బుట్టి మీవలె నెవ్వరు వింధ్యారణ్యనివాసదుఃఖమనుభవించిరి
రా కొడుకా!

సుమి—అయ్యో వెఱ్ఱిదానవు, వారందఱు రామభద్రునిలఁజే!

కైక—కైకమాత్రము ప్రతినగరములో నున్నది. అందఱి నోళ్ళలోఁ బడినది.

కౌస—తరువాతఁ దరువాత?

సుమం—తరువాత.

మ. అరుణద్యోతము పక్వతాళదలతుల్యంబైన కాలంబునం

ఏనిఁ దటికాహం పరిత్రుటముల స్వరంగ నింపించి మ
న్యాగసమ్ములేఁ జీవనారూపం బంబి యోగా సాధించె సౌమిత్రి రా
దరమొసాఁగఁ బాలపాన్పైకటి సీతారాఘవాఖ్యలం బిగన్.

దశ—(విశేషకరుణమతో) తరువాతఁ దరువాత?

సుమం—ఇట్లు కొంతకాలమేగిన పిదప.

గీ. కదలిచేపటి పయూపకరుని విడ్డి, గిరులకుఁ బత్తాక శ్రీవింధ్యగిరికిఁ గరము
కరిణిబూలుంతిరాపంబు కానిపించె, నర్మదానది దనకరాస్వయుల కడట.

దశ—ఆర్యావర్త దక్షిణాపథములకుఁ బొలిమేర యగు నది యిదియేనా?

సుమం—తరువాత నన్ను పటినుండి మరలిపొమ్మనిరి. నేపోనని కోపగించినను వీమీఁ
దనొట్టుపెట్టికొని బలాత్కారముగా మరలించిరి.

క. మాతండ్రికి పంపనమున, చేతులు మొగిడించి ముందు చెప్పుమనియెఁద
ర్వాల నొక యేలుగట్టఁగ, నీతనుజాతుండు కంట నీరము వెట్టెన్.

కౌస—ఆర్య, రాముని వదలి వచ్చితివా యేమి?

సుమం—తల్లీ, మనలనందఱను రాముఁడే వదలెను.

కౌస—తరువాతఁ దరువాత?

సుమం—ఉ. తీరతలంబునం దిసుమతిన్నెల నేరటిచెట్లతోఁపులం
దీరములందు బట్టపవల్లెలను బిచ్చుకగూళ్లయాటచే
జాఱిచి పిచ్చిలోపలవిసంస్థులగుప్పథనర్మదాపగో
త్తారణ మాచరించె వసుధాసుత చూపఱు లెల్ల నేడ్వఁగన్-

సుమి—ఆర్యా! నీకెట్లు తెలిసెను?

సుమం—నేను వారల నవలోకించుచు నీవలయొడ్డున నే యుండి యారాత్రి గడపితిని
వారును నది దాఁటియవ్వలియొడ్డున నారాత్రి గడపి మఱునాఁడుదయమున—

చ. కడవలఁ బోసినట్లు కడగన్నుల నీరము జార్చు నన్ను నా
యెడయును జూచుచుం జనిరి యింపగుమాటలు చెప్పుకొంచుఁగా
ల్నడ నలదక్షిణాటవికి నర్మదయావలియొడ్డునుండి నే
నడలుచుఁ జూపు మాచువఱకాడెసవంకకుఁ గాంచివచ్చితిన్.

దశ—నాయనా! రామభద్రా? నాకుఁ బ్రియమిత్రమును మలయాచలవాసియుఁ బక్షి
రాజుఁ నగుజటాయువునుగూడ నన్నేడిపించినట్లె యేడిపింతువు గాఁబోలును.

(తరువాత నాకసమునుండి దిగుచు దక్షిణాంగుఁడు ప్రవేశించుచున్నాఁడు)

రత్న—గీ. ౧. చంద్రహాసాసి దెబ్బచేఁ జావుదప్పి
౨. వేలుకొంటిని మింటితెమ్మెరలచేత

దశ—సుమంత్రా! ఇంతవఱు మనపిల్లలకు మార్గమంతయు శుభప్రదముగ నున్నదిగదా? సీతకేమియు శకునలోపము రాలేదుగద?

సుమం—దేవా! మనరామచంద్రుఁడే యందఱికిని శుభశకునము. జనదారిముత్తైదువులందఱు వచ్చి ముద్దుపెట్టుకొని దయాకౌతుకములతో మనసీత కిట్లుపదేశించిరి.

"కూఁతురా! విదేహరాజనందనీ! పతివ్రతాశిరోమణి! అరణ్యప్రదేశములు కొంచెము జాగ్రత్తగా నడువఁదగినది. కాళ్ళునొప్పివెట్టినను రామచంద్రుననుసరించియే నడువుము గాని విడువకుము.

ఉ. కొండలనుండు నేస్తురెలుఁగు ల్గుహలోఁ బొదరిండ్ల సింగపుం
దండములుండుఁ బెంబులదండులు మేఖలనుండుఁ జెట్లయం
దుండును గొండెముచ్చులు మదోద్ధతవాతులభిల్లమండలం
బుండెడిచోట్లు పెక్కులు వనోర్వికఠోరముగాక యుండునే.

ఓసీరధ్వజసువాసినీ! ఇంతియేకాదు—

ఉ. తంపరమాని ముండ్లపొదదారులఁ బయ్యెద వ్రేలనీక ము
న్ముందఱి రాతిగొప్పులు కనుంగొనుమా విటపంబు లడ్డమై
నం దలవంచుమా యడవినాగులుపుట్టలు చూచిపోవుమా
సుందరి! దావవహ్నిఁ గలచోట్లను గుబ్బల లీన్వఁ బోకుమా.

రత్న—గీ ౩. వ్యోమమార్గమ్మునుండి వాయుగతిచేతఁ
౪. దివిరి దిగుచుంటి ఱెక్కలు తెగియు నేఁడు.

(ఆలోచించి) ఇట్టివాఁడనయ్యు—

గీ. నీరెవపకుండు తామ్రపర్ణీజలంబు, లందు ఱెక్కలు దడిపిగతాహిపాశములు గఁజందనధాత్రీజముల నొనర్చి, పక్షిరథుఁజేరితి జటాయుపనుపుఁ జేసి.

కావునఁ బూజ్యుఁడగు దశరథుం జూచెదను. (అనియెదుటఁ జూచి) ఇతఁడే దశరథమహారాజు! ఎవఁడురా యక్కడ?

గీ బాల్యమిత్రుండు గృధ్రాధిపతియు నగుజ
టాయునకు సేవకుండాజటాయు వనుప
వచ్చె రత్నశిఖండుఁ డన్పక్షి యనుచు
దశరథున కెఱిఁగింపుఁడు త్వరితముగను.

కౌస — [illegible] చిత్రములేమున్నవి?

వత్స — (ప్రణామాంజలి ఘటించుచు) [illegible] దయ!

కౌస — శ్రీవాల్మీకి మునిగురువుగారు సుఖముగా నున్నారా?

వత్స — ఏ బ్రాహ్మణోత్తముని ప్రభావమున బ్రతికియున్నాఁడుగాని స్వస్థానమున లేఁడు.

కౌస — నాయనా! కథాప్రసంగమే సవిస్తరముగాఁ జెప్పుము. నీమాటచేఁ జాలవ్యాకుల మడఁగింపుము.

వత్స — ఒకనాఁటియుదయమునఁ గానసభ్యులైనటువంటి [illegible] లన్ని యుఁ గన్నులకు దృశ్యములుగాఁ జేయుచు నేలికయగు లక్ష్మణుని నొద్దకు వచ్చి యిట్లు విన్నవించినవి:— ప్రాతస్సంధ్యానంతర మాచరించుకొని జానకీలక్ష్మణుల తో నుటజద్వారంబున రామచంద్రుఁడున్న సమయమున—

ఉ. దేవా కొంకిందునాల్గు వనుచరించిన యింద్రునిచాపమో పల
ద్రోహణగోత్రమో! యని కుతూహలపల్లవమానస్కులౌ మునుల సం
దేహము చెంది తాపససతీమణులందఱు గుంపుగూడి కో
లాహలమాచరింపఁగఁ జెలంగెను బంగరులేడియుండరన్.

రామచంద్రుండును జానకితో నేత్రములను సంతుష్టిపఱుపుము, దీనిం జూడుము చూడుమని యామృగముం జూపి యిటనియె:—

ఉ. కోనలు తీర్చి పత్త్రములు గ్రుచ్చినభంగి శరీరకాంతి న
త్త్యాపల నింపరిచాపరుచిలీలలు విస్తరింపఁగఁ జేయుచుం
ద్రోవల వెంటవెంటఁ బడి తోలుచుఁ దాపసబాలు రంపఱుం
బోవఁగ మింటమంటఁబడిపోవుకురంగముఁ జూడు మంగనా.

తరువాత దానిం జూచి లక్ష్మణుఁడు నిట్లనియె:—తల్లీ! జానకీ! యీపూడపగినపగు ను, చూడుము—

గీ మరకతమయంబు పార్శ్వయుగ్మంబు కాళ్ళు, పల్లవంబులు ముత్యాలబంతిమున్నట్టి
కనులు వైడూర్యమయములు కనుము దీని, చర్యమనలనుమిగుల నాశ్చర్యపఱచు.

కౌస — తరువాతఁ దరువాత?

వత్స — విచిత్రరచన గలయాయిఱ్ఱితోలునం దభిలాష వొడమియున్న సీతయింగితంబె ఱింగి రామచంద్రుండు నుటజసంరక్షణార్థము సౌమిత్రినుంచి తాను దానివెంటఁ బోయె. కొన్నినిమిషంబుల కనంతర మన్న రాక్షసుంఘటఁగాంచి యాయద్భుత భూతమువలన నేమియపాయము వచ్చెనో యని సౌమిత్రియు సఘానికం దాపసకాంతలకప్పగించి రామునన్వేషింపఁ బోయెను

కౌస——నాయనా! లక్ష్మణా! మాణిక్యకురంగముకొఱకు సీత నొక్కతెను కాంతారము
న వదలి పోకుమా!

సుమం——దేవీ! యిది జరిగినవృత్తాంతముగాని జరుగుచున్నది కాదు.

దశ——తరువాతఁ దరువాత?

రత్న——క. ఆకర్ణాకృష్టగుణం, బై కోదండమున బాణమమరిచి రాముం
డాకాంతారంబున మా, యాకృతి యగులేడి వెంట నరుగుచునుండెన్.

దశ——(ఆకులభావముతో) అప్పుడేమి జరిగెను?

రత్న——క. సురవనితల నెంపజాలెనో, చెఱగొని పలుతిట్లువడియు సీతాదేవిం
దరలించెఁ బుష్పకంబున, సురవైరి దశాననుండు సురమార్గమునన్.

దశ——నాయనా రామా?

క. అతిరాక్షసభువనసం, డితములు నాయంపగములునేఁ దాలంకా
పతిపదితలలును త్రుంచెద, నతనికి గావింపఁగాల శక్తుఁడె వచ్చెన్.

(అని లేవఁబోవుచు)

సుమం——దేవా! యిది యతిక్రాంతవృత్తాంతము గాని బాణప్రయోగకాలమా!

దశ——(నిట్టూర్చి) అనివార్యమైనదీ కష్టము! రఘురాజకుటుంబమున కింకొక కళం
కము గూడఁ బట్టించినదా దైవము! (ఆలోచించి) ఆమాయామృగము గూడ మా
రీచుఁడే యై యుండును.

క. ఆమాయలేడికతమునఁ, రాముం డెట్లైననో లేక రామవికలతన్
నామతి నిర్భాగ్యుఁడై, యీమెయిఁ దలపోయునో, యనేకవిపత్తుల్.

సుమి——జానకీ! అడవిలోనైన సుఖముగా నుండక రాక్షసులచే హరింపఁ బడితివా?
మాలనైన మింపకమునుపే హాలాహలము మ్రింగియున్న మాకడుపుల మంటింత
చిచ్చు పెట్టితివా!

కైక——కైకేయీదుర్యశోంకురమునకు రెండవ యాకు గూడ బయలుదేఱినది.

దశ——(తెలతెలవోవుచు) తరువాతఁ దరువాత?

రత్న——ఈవృత్తాంత మంతయుఁ దనభృత్యులవలన విని జటాయువు గృధ్రకపోతసై
న్యములతో రావణుని కష్టపఱుపఁ దలంచి మలయాద్రినుండి బైలువెడలె.

దశ——బాగు బాగు చెలికాఁడా! స్నేహమునిలిపితివి నీకోర్కెలైన నొకటియు నా
కోర్కెలైన నొకటియునా!

రత్న——గీ. ఏమి చూచిన [illegible] దిక్కు—

తే. మిన్నంటి కెలఁకు లెసఁగు దేసం
గట్టికొక్కులు ఖ్రుహియు నాకసంబు
గప్పెఁ జటాయు పాపకంకుఁడాఁకె.

దశ — సంపాతికి సహోదరుండును నాకుఁ జెలియు ననూరునందనుఁడగు జటాయువు పరాక్రమము నాకుఁ జెప్పవలయును.

రత్న — ఇట్లు తాఁకి గృధ్రరాజాభిమానోక్తముగ నిట్లనియె.—

ఉ. వచ్చితివోరి! నేమలయువాసిసి నన్ను జటాయువంద్రుసి
యిచ్చునుపంతు లే దిఁకె నుమానము తాల్పుము చంద్రహాస మే
దెబ్బట నున్నదీపులుఁగు లెల్లను మాంసము మీఁగి యాసచే
నచ్చెగ నేఁడు నీతలల యంపలిరత్నములేలు రావణా!

దశ — ఓహోహో! సాటిలేనిబలమే చూపించెను?

కౌస — భగవతి జయలక్ష్మి! మాజటాయువునం దభిమానముంచుము.

రత్న — పిదప ననూరుగరుడులవంశమునయం దుదయించిన మే మంపఱమును దాత జటాయువున కడ్డపడితిమి. యుద్ధమునుబ్రారంభమాయెను.

మ. కనులుం గర్ణములు న్లలాటములు పక్షంబుం దలల్మున్నగా
దనుజాధీశునిమేను పక్షిపతి వాతం జీరుచుండంగ వెం
టనె తన్మాంసము ముక్కముక్కలుగ నోటం గ్రుచ్చి భక్షింపసా
గెను గృధ్రంబులు రాఁబులుంగు లతిభక్తిన్ నేనినగ్గించుచున్.

పిదప సమస్తపక్షులచేతను నాకులీకృతుం డగురాక్షసరాజు చంద్రహాసము ధరించి పక్కలనెల్ల నుక్కడంపఁ జొచ్చిన జటాయువును విజృంభించి యోహాటింపకుఁ డని తలపడెనంతట నాపతత్రిదానవనాథాన్యోన్యసంగరమునందు—

గీ. పఙ్క్తికంఠుని కత్తిచే వాటుపడని, చోటు తిలయంత పక్షిరాజునకు లేదు
పక్షిపతిముక్కుచేఁ బోటుపడనిచోటు, నావగింజంతలేదు దశాననునకు.

కౌస — భగవతీ సంగ్రామలక్ష్మి! మాసీతనుబందియనుండి వదలించుము.

దశ — తరువాతఁ దరువాత?

రత్న — తరువాత మాయొడయుం డగు జటాయువు—

గీ. చంద్రహాసక్షతికిసైన జడియకప్పు, డాకసంబున కెగసి యల్లాడు చుండి
దిగ్గజాంసుశములతోడ దీఁటు వచ్చు, గోరులంపదింటఁ బదితల గ్రిరివై చె

దశ — బాగు బాగు గరుడాగ్రజా! మేలు మేలు సూర్యసారథీ! రత్నమునంటికొడు.

తను బాలయువ్రసు గాంచితివి! తరువాత నేమయినది?

కౌస — దుష్టుండగు చెలికాండ్రలో నొకఁ డపహరించుచున్నపుడు చేయవలసిన సాహాయ్యమంతయుఁ జేసెను. ఇంకే నేమిచేయఁగలఁడు!

రత్న — తరువాత.

గీ. కత్తి వేటునఁ దననాసికాపుటంబు, తెగియుఁ గత్తిని మొక్కవోవఁగనొ...నదియె మొదనాళ్ళ గ్రుంపఁగనవనిఁబడియె, నంతటఁ జూడయు మీసన్మిత్రయుఁ వగచు.

ఎన్నటి కంటఁగల పాపిణుండగు నీ చెలికాఁ డీయపచారము గావించె. 'సఖా దశరథమహారాజ!—

గీ. అరుణాత్మజుండు సంపాతికనుజుఁ డన్న
యారాము చెవఁగంచె మైత్రికిననుగుణముగఁ
బోరి న ...యుఁ డొదు దశముఖునిచేత
జీవముం బాసె నీవు లజ్జింపకుండ.

కౌస — దేవా? రాఘవవంశమునకే కాదు యావత్పుణ్యలోకస్థ మిత్రులకుఁగూడ ద్రోహము చేసితివి.

సుమి — అడవిలోనుండువారికే కాదు జగమంతటికిని చెప్పవలయును.

రత్న — దేవా! నాకు సెలవిమ్ము నిజకులకులాయమునకుం బోయెద?

దశ — మంచిది పొమ్ము.

రత్న — (పరిక్రమించి నిష్క్రమించును)

కైక — ఓ యుత్తరకోసలనరేశ్వరా! ఇంక రాఘువవంశ మేమి కావలసినది?

దశ — (విచారముతో) ఏమి కావలసినదో నాకుఁ దెలియదు. నామనస్సుమాత్రము—

గీ. మేనకోత్పలరు నిమిషు మిహిగపుత్రి, జలము గంగోదకముల నెచ్చటను గలసె
నట్టి పుణ్యతీర్థంబునఁ బ్రాణిఁ బాసి, యందఁగోరెడు వాసవార్ధాసనంబు.

(అందఱు నిష్క్రమింతురు)

— గద్య. —

ఇది... శ్రీతిరుపతివేంకటేశ్వరకవిప్రణీతంబైన యాంధ్రబాలరామాయణ నాటకమునన్
ప్రథమాంకము



శ్రీః స్తు.

బాలరామాయణము.

సప్తమాంకము.

(పిదప వైతాళికుఁడు ప్రవేశించుచున్నాఁడు)

వైతా—(నాల్గుదెసలు పరికించి తెరవంకకుఁ జూచి) ఓరీ! చందనదండా! తెల్ల వాఱెనదిరా! నిద్రలెమ్ము. [illegible]లవిడువుము.

చ. తగరపుఁగాంతి తారకలఁ దారక తెల్లను నల్పసంఖ్యగా
ముగిసెను దివ్వెలం బసుపుమోటికలో యనఁ బొల్పెఁ జందురుం
డగపడెఁ బారసీయఘుటికాకృతిఁ దూరుపుమింటిచాయయుం
దగియెఁ బురాణమద్యసమతామధురం బగు డాలు పెంపునన్.

తెరలో—ఆర్యా! కర్పూరచందన! ఇదిగో నిద్రమేలుకొనవచ్చినది. లేచుచున్నాను—

కర్పూ—ఔరా! ఏమినీయుత్సాహము! మంత్రశక్తిలేని రాజును లాఁతికబ్బాఁకులఁ జూడని కవియుఁ గైవారము చేయని వందియు నెందులకును బనికిరారు సుమీ

తెరలో—అట్లయిన నీపక్కనుండి లేవకయే కన్నులు మూసికొని కైవారము చేసెదను.

కర్పూ—ఇది నీయందింకొక విశేషము.

తెరలో—ఔను సత్యమే. సరస్వతీప్రసాదమును బ్రత్యక్షము చేయఁగల బ్రాహ్మము హూర్తముగదా?

గీ. దీప్తి దొలఁగెను నంతఃప్రదీపములకు, వికసనముఁ దప్పెఁ గాఁడ్రుంపినకలువయు
నాలసాలలు జనరవవ్యాకులమ్ము, లినుఁడు కైసేయుఁ బ్రాగ్దిశ నింక వేగ.

కర్పూ—ప్రాతఃకాలవర్ణనముతోఁ బనియేమి! శ్రీరామచంద్రుని నుతింతము. ప్రభుస్తోత్రపాత్రమే కదా వైతాళికులకు వ్రతము—

చ. దినమణివంశమౌళి జగతీత్రయికిన్ మణిపూస గాధిభూ
మునికి వటుండు తాటకను మొత్తినవాఁడు కోసలాత్మజా
మనమునకుం బ్రమోదము రమాపతి మారటమూర్తి కీర్తికిం
గని యగుఁగాత రాఘవుఁ డకారణమిత్త్రుఁడు భక్తకోటికిన్.

తెరలో—సఖా! కౌసల్యాగర్భ వారాశి రాకానిశాకరుం డగు రామచంద్రుండు—

గీ. ఎవని ముక్కంటి సెగ హరియించె మదను, బ్రహ్మమూర్ధము గోసె నెవ్వానికరంబు
వానివిలు పాఁపరానారితోన విఱిచి, నట్టిరౌద నేఁటికైనఁ జల్లాఱలేదు.

కర్పూ —(సంతోషముతో రాముని నుద్దేశించికొని)

క. అని జంభునిఁ జంపిన యిం, ద్రుని గెల్చిన యామినీచరునిఁ బసవిత్తా
ఓను గిట్టిన యజ్ఞసుత్రుం, చినరాముని గెల్చి తీవ శ్రీరఘురామా.

తెరలో—గీ. పీణపలె నీవు పార్వతీవిభుని వింటి
నారి మీటంగ వెడలిన యారవమునఁ
బ్రాణమెడసిరి మున్న ఖరాదులెల్లఁ
బిసపఁ దావకశరములు పృథివిఁ గూల్చె.

కర్పూ—గీ. ధాత సృజియింపనేల నేత్రములు మాకుఁ
బుట్టుగుడ్డులఁ జేసినఁ బోవునంచు
నీరు విడిచిరి కనులకై నీవు మాయ
లేడి నేసినతఱిఁ జూపలేని సురలు.

మఱియును—

గీ. త్వత్కృపాకబంధచారణోత్సవముఁ జూచి, రెవరు వారికి మనముల నెలమి చెవరు
కనుల కెప్పలు వ్రాలవు గండములజ, నిందుపులకమ్ములును బోవు నేఁటికైన.

తెరలో—క. గిరికాట్టహాసరాశి, స్ఫురణము గల వాలికీర్తి సుడివడిపోవం
జరణాగ్రంబున దుందిభి, శరీరమును మీటితీవ క్షణమాత్రమునన్.

మఱియును—

గీ. లీల భవదేకశరమునఁ, దాళము లేడింటికేడు దరములుగా వా
తూలము శ్రుతిగాల్లోకుల, వేలభవద్యశముఁ బరిఢవింపరె రామా?

కర్పూ—చ. కపులకుఁ జక్రవర్తి సురకాంతునకుం గొమరుండు రావణుం
బ్రపనపఁ జంకలో నిఱికి నాలుగువార్ధుల ముంచినాఁడు శ
ర్మపటుఁడు వాలి హైమనలమాలి సహోదరుతోడఁ బోరువాఁ
డపగతజీవుఁ జేయనొకయమ్మునఁ గూల్చితి వీవు రాఘవా?

తెరలో—క. ఒనరించితి వింధ్యమందర, కనకనగకళిందమలయ కైలాసక స
హ్యానగముల నుండువానరు, లను సుగ్రీవాధిగాఢులను శ్రీరామా.

కర్పూ—చ. హనుమ పయోధిదాఁటి దనుజాధిపుప్రోలున నున్నజానకిం
గనుఁగొని యామెకీవిడిన కానుక నిచ్చి యశోకభూమిరు
హ్వనమును బాడుచేసి బలవంతుని నక్షునిఁ జంపి క్రమ్మర
న్ననుఁగనెఁ గాదె దానికిని నీమహిమంబ కతంబు రాఘవా?

చరలో—మ. ఇతర ప్రియావమున్ విభీషణజేంద్ర విచారణముం గణింప కే
కతయొకఁ గొంతు మాదనుజకాంతలు లో మ్ములు బాఁదుకొంచుఁ జే
స్లు తెగి ధాత్రలిం బడి నలో యని యేడ్పులు వెట్టసాగి ర
క్షితటమునందు నీవు వరధంగాని యున్నపుడే రఘూద్వహా.

కర్ప్పా—శా. లంకారాజ్యము గట్టె రాఘవుఁడు సోదరుఁడెక్కటి గ్గింపనే
శంకం జెందక యా విభీషణునకున్ సమ్యక్ప్రతిష్ఠావిధిన్
లంకానాథుని మోము లన్నియు నవేలశ్యామ భూతెంబులై
యంకింపించెను గోపనహ్నిన దగిరవ్యూహంబునుం గన్నులన్.

ప్రతీహారి—(సత్వరముగాఁ బ్రవేశించి) ఓరీ యలీకవైతాళిక ! ఎందులకురా యీ

కర్ప్పా—ఆర్యా! మా రామదేవుని శౌర్యగుణసంపదలు కొనియాడుకొనుచుంటిమి

ప్రతీ—దశరథమహారాజుగారి మరణము వినినది మొదలు రామచంద్రుఁడు నేరావ
ణునిఁ జంపునంతవఱకు నన్నెవ్వరు నుతింపకుఁ' డని నిషేధించెఁ గాదా!

కర్ప్పా—నేను విభీషణుని వైతాళికుఁడను పరదేశిని గావున నాయానతి యెఱుంగక
నుతించితిని. క్షమింపుము, (అంవినయముతో) తండ్రిమరణవార్త వినియు రా
ముఁ డిట్లు యుద్ధసముత్సాహమునం బ్రవర్తించుచున్నాఁ డేమి?

ప్రతీ—(నవ్వి) ఓరీ తెలివితక్కువవాఁడా! నీవు సత్పురుషులలో మెలఁగినవాఁడవు
కావు. కావున వారిచరిత్రములు నీకుఁ దెలియవు.

గీ. ఆపదలు వచ్చెనేనియుఁ ననుభవింత్రు చెలఁగి కర్తవ్యములు గూడఁ జేయుచుంద్రు
సజ్జనులు వారికెవ్వరు సాటిరారు, వారికింగలధైర్య మెవ్వరికిరాదు

కర్ప్పా—ఆర్య! కోపింపకుము. తెలియక యడిగితిని. కాని రామభద్రుఁ డిపు డేమి
చేయుచున్నాఁడు?

ప్రతీ—సముద్రతీరమునం దిసుమతిన్నె మీఁదఁ గుశప్రస్తరముపై నుపవిష్టుండై నిట్టుం
డి భగవంతుం డగు భాగీరథీవల్లభుని ధ్యానించుచున్నాఁడు.

ఉ. రావణు మీఁదనల్క జలరాశి పయిం గ్రుథ వింట మోదముం
బావనిమీఁద నచ్చెరువు పాపి శశాంకునిపై నసూయ సు
గ్రీవుని మీఁదఁ బేర్మియు లగింపగఁ జేయుఁ విలోకనంబులం
గేవలమేగ రాత్రిసర కేసరి కాకుత్స్థరామమూర్తికిన్.

కర్ప్పా—ఆర్య! యిట్లున్నను సముద్రునకుఁ దెల్పిరా లేదా?

ప్రతీ—ఆరని పేరే జలనిధిగదా!

కర్పూ—అట్టి సముద్రుని విషయమై రామభద్రుఁ డేమనెనో?

ప్రతీ—ఇట్లనెను. వినుము చెప్పుచున్నాను—ఓరత్నాకరా

క. రాముఁడు నీయొడ్డునఁ గడు, నియమంబున దర్భశయ్య నిద్రించెంగా
రామా నెదు పలఁపుముతో, ద్రోమది సగరుని భగీరథునిఁ మర్ధమువున్.

కర్పూ—అంతలోపమే వచ్చిన గోష్పదమునువలె సముద్రమును దాఁటినవాఁడే.

ప్రతీ—(నలువంకలఁ బరికించి) ఓప్లవంగయూథపతులార! ఓగోలాంగూలసేనానా యకులార! ఓఋక్షభల్లసేనానులార! వీరులు చేయఁదగినపని మీరలు చేయుట లేదు. సముద్రప్రాంతవనంబులం దాట లాడుచు నడుగులు లెక్కవెట్టుకొనుచు నా నడునాలసిరి!

కర్పూ—(చూచి) ఈవానరులు నిజసలాచారములు లెక్కింపమి యటుండ నీమాట గూడ లెక్కింపకున్నారు.

ప్రతీ—ఇదిగో యిప్పటిని దోలుకొనుచున్నాను. రోఁతిమూఁకగదా! ఓవానర యూథులార!

చ. కనుఁగొని పూర్వమొక్కచులుకంబుగఁ ద్రావె నగస్త్యుఁ డీపయో
ధిని బడబానలంబున కిదేకస తిండి యపెంగి పొంగుచుం
డును బొలిమేర దాఁట దెపుడుం బ్రళయాంతమునం దరాకృతిం
గను మనవారు త్రవ్వినదిగా యిది దీనికిఁ జింతయేటికిన్.

చ. చెఱియొకయింత యింతయగుఁ జేరి జలంబులు త్రాగఁబోయినం
జెఱియొకరాయి లోపలకుఁ జిమ్మినఁ జాలును బూడిపోవఁగా
వెరవు లెఱుంగలేకిటులు వేసరుచై భయమంద నేల పెం
పఱుదు రండు వేగఁ బ్లవగాధిపులార పయోధి దాఁటఁగన్.

కర్పూ—ఓసుగ్రీవప్రతీహార! నీమాట లరణ్యరోదనములు. ఈవానరయూథపతులు మాత్రము చెట్లు దిగరు.

ప్రతీ—(చేతితోఁ జూపి) ఈచిల్లరమూఁక రాకపోయినను గొందఱు పనిచేయుచు న్నారు చూడుము—

గీ. అంసములు రెండు చేతుల నప్పళించి, సైన్యపతియగు నీలుండు సవరించుఁ
కిలకిలధ్వని వినలేక నలువయిదుమ్మఁ, జెందు సిరుకేల నెనిమిది చెవులుమూయు.

గీ. ఆవులించిన నెలవులయంతరమున, అంసములు వోలె నిడుపవోటులు గనఁబడఁ

దోఁకఁ జేఁబట్టి ఘూర్ణింపుతోయి రాశి, యుల్లంఘించెనై మహనీయముల చెలఁగను.

సీ. మూఁడులోకములు మిమ్మునని మూఁడడుగులుగా, నల త్రివిక్రముఁ డంతఁ గొన్న యంతవాఁడు
వార్ధిఁ గట్టుటవిని జాంబవంతుఁడకట, ముదిమిపైఁ గోపగించుచు మూల్గుచుండె.

ఉ. ఆలసియుమాగిఁ వెంగిపుఁ దెరూల నభంబునఁ బాఱ పాండురో
ద్యములు పర్వికిఁ స్వచ్ఛపుఁ బల్కులు చీలిని తెప్పరాగమున్
నంగడి మేని చెన్నొంటిగ గంధపు కుంపెంగఁ జేసికొంచుఁ గొం
డలు జలరాశిలోపలఁ బడాలున నై మునుఁగెఁడె నేర్పునన్.

సీ. తారకాపతి పయనభ్యుదయముఁ జెంది, కేసరాఘ్ర్యాత్త్వనామోద భాసురప్ర
లంబశైవాలనాలతలను వహించి, పడసెఁ గుముదుండు కుముదహాసంబు ఫలితె.

క. ద్వీపికుం డీసున్మ్రకుళిత, మను దృష్టింజూచె సౌందుఁ డశ్వసుతుఁడు నైం
గ్యపుఫులినంబున మెసలికెఁ, బవగొలి పెం గిజముతోడఁ బాణియుగమునన్.

క. అంబుధిఁ దాఁటెద దైత్యకు, లంబుందునమెదను గపిబలములారా మీ
రింబుగ మల్లొమసమూ, హంబుం బట్టు కొనుఁడంచు హనుమయునవ్వున్.

గీ. తార గుబ్బల మీఁది పూతయును వేయి, తమ్మిపూవంపలును గల తనయురంబుఁ
జూచుకొని యెంచుకొనుచుండెఁ జులుక పేయ, మీపయోరాశియనివాన రేశ్వరుడు

...తీ—సఖా! నీవు చెప్పినవంతయు నిజమే (చమత్కారముతో ముందుఁజూచి) విచి
త్రముగఁ గవ్వీడక తిరుగుచుండు జలమనుజదంపతులచేతను నింద్యమానంబు లగు
శంఖినీ యూథంబులచేతను మిగిలినబడబాగ్ని జ్వాలలచేతను మిన్నంటుచు నిన
మండలంబునుదాకు తరంగములచేతను దాపాతిశయముచేఁ బగులు ముత్తెపుఁ జి
ప్పలనుండి పైకెగయు ముక్తాఫలంబులచేతను నిట్టటు కదలు మత్స్యకచ్ఛపాది
జలచరములచేతను బైకిఁ దేలియాడు మీనపృష్ఠంబులచేతను మందేతరాక్రంపనము
లొనర్చు మకరములచేతను. సరీసృపచక్రంబులచేతను నెగురుచున్న పక్షవత్పర్వ
తంబులచేతను పటావటప్రవిష్టనష్టపన్నగములచేతను గరివరముబ్యమానదురవగాహ
మహాప్రవాహములచేతను బాడబశాంతి నొనర్చుకొనుచు జలస్తంభన విద్యచే డాగి
యున్న మునిగణంబులచేతను విముక్తోపరిగమనులగు విబుధసిద్ధసాధ్యవిద్యాధ
రాదులచేతను దీరతరుకులాయంబులు వదలి మింటికెగసి చూచుపక్షిగణములచే
తను దూరముగఁ బారిపోయి యవలోకించు కపికుటుంబములచేతను గర్భవాసం
బు వదలి పాఱిపోవు దైత్యసుందరులచేతను మథనకాలావశిష్టోష్ణరుచ్ఛ ...

ను గాంచుటచే నుదయించు నిశాకరపారిజాతకౌస్తుభాదులచేతను విరాజితంబగు నీ పారావారముంగనుంగొన సంతసంబును భీతియు నచ్చెరువుంగూడ గలుగుచున్నది. మఱియును.

గీ. పొగయు మిణుగుఱ్ఱుమంటలు బూది నీల
మణులు మాణిక్యములు విద్రుమములు ముత్తె
ములును నైక్యంబుఁ జెందఁగ బడబవహ్ని
జాసరంబుల కానవాల్ తెలియదయ్యె.

ప్రతీ—(సవిశేషముగా) సఖా! ఇటు చూడుము.

గీ. హరనయనవహ్నియో ప్రళయానలంబొ, లేక కాలాగ్నిరుద్రుఁడో గాక బాడ
బాగ్నియో యిది కాదు కాదకట తెలిసె, దాశరథి హస్త బాణాగ్రగామిశిఖి

కావున నేడిదో గొప్పపనిచేయుటకు సంరంభించి సుగ్రీవవిభీషణులతోఁ గలసియున్న. రామునొద్దకే పోదము రా (అని యిరువురు నిష్క్రమింతురు)

యిది విష్కంభకము.

పిదప సుగ్రీవవిభీషణులును హనుమంతుఁడును గొలువ రామలక్ష్మణులు ప్రవేశించుచున్నారు.

రాము—(బాణమెక్కు పెట్టి యాకసము వంకకుం జూచి యొరపలవంచి నమస్కరించి)

చ. సగరుని చేతఁ ద్రవ్వఁబడి సాగరమై పిదపన్ భగీరథా
నుగయగు దివ్యగంగకు ననుంగు ప్రియుండగు వారిరాశిపై
కెగసె మహంబకాగ్ని యెడుమీనికతంబునఁ బెద్దలార నా
కు గతి మఱొండు లేక దయఁ గోరితిఁ గావుఁడ దప్పు సైపరే.

విభీ—సఖా! సుగ్రీవ మన రామదేవుని చరిత్ర శశాంకశేఖరునిఁగూడ దాటును జూమీ

గీ. ఉరుకనుప్పయ్యె బడబాగ్నియును యుగాంత
వాయువులు గూడ జలహృతబలములయ్యె
దేశలోపల నట్టివార్ధినిని రామ
బాణముఖ గ్రాఁచె నతిబాడబంబులగుచు.

సుగ్రీ—మిత్రమా విభీషణ యింతకుమున్న వినియుఁ గనియుఁ గూడ నెఱుంగనిరాముని విక్రమమెవ్వరి నాశ్చర్యపఱుపదు. జలములుగూడ భగభగమండుచున్నవి.

ఉ. ఔరులు పట్టుచుట్టుకొనియుండెడి భయంబున నిష్పాంగతుల్

కుడిచెడి సీతుగ్రస్క్రొనిసోల మొసళ్ళక మూల నడ్డెనల్
గడకొనె వారిజంతువుల గ్రాగిన మేనులపూతిగంధముల్
కడలిరఘుప్రవీరశరకాంపె నటంచట గ్రమ్మ్రవేదిమిన్.

హను—అశ్చర్యముతో (ముందుఁ జూచి నమస్కరించి)

గీ. సాగరుం డంజలి బొమ్ముడిచి పలుమింక, బాణ ముపసంహరింపు దానమున నింక
సన్నగిల్లె నుప్పొంగ నచ్చుపున్న, వాఁడు వారిధి దేవ సభార్యకముగ.

(అందఱును సంతోషముతోఁ జూచుచున్నారు)

రాము—అట్లైన నదిగో యాగ్నేయాస్త్రముపసంహరింపుచున్నాను

పిదప ఓషధులు శరీరమునిండఁ జుట్టుకొని బద్ధప్రణపట్టుండగు సముద్రుఁడును భార్యలును ప్రవేశించుచున్నారు.

గంగా—సఖి! యమునా! త్వరగానడుమటకునైన శక్తిలేకయున్నాఁడు చూడు మా మనసాథుఁడు.

గీ. ఆదికిటిభూమిఁ జుట్టిన యపుడు మంద, రాద్రిచిరముగఁ దఱచిన యపుడు కూడ
నుంతనొవ్వని యవయవా ల్పూవెరామ, బాణములనొచ్చి దగ్ధభావంబుఁ జెంద.

(అని యందఱును యథోచితముగాఁ బరిక్రమించుచున్నారు)

సము—(దుఃఖముతో) సఖి! హైమవతీ! ప్రియులారా కాళిందీ! అపరాధినగు నేను రామచంద్రుని మొగమెట్లు చూతును.

గంగా—ఆరామచంద్రుఁడే యపరాధిగాని మీరు కారు సగరభగీరథయశోరాశులగు త మ కీర్తి యపకార మాచరించినాఁడు.

యము—అపరాధమింకనేది తత్క్షణమే బయలు వెడలి వచ్చితిరిగదా.

సము—అట్లైన బాలనారాయణమూర్తియగు రామదేవుననుసరింతము రండు.

(అని యందఱును బరిక్రమించుచున్నారు)

యము—దశరథ నందన భగీరథకులపావన సగరభగీరథులవలె గౌరవించదగిన రత్నాకరుఁడు మీయెదుటికి వచ్చి యున్నాఁడు

సము—(పూజాపురస్కారములతో సమీపించి)

చ. రమయుంజంద్రుఁడు హాలయున్ సుధయు స్వర్మాతంగముం బారిజా
తము చింతామణి మున్నుగాగల పదార్థవ్రాతముల్ మున్న నే
తమయాధీనముచేసితిం జలమమాత్రంబింక నాకున్నవి
త్తము నీపంచిన పంపుసేయుటకునై దాసుండశాసింపుమా.

రాము—(గౌరవముతో) భగవంతుఁడా రత్నాకర నీకు నమస్కారము సాగరుఁడ
వగునిన్ను నేశాసింపఁదగిన వాఁడను గాను అవినయమో వినయమో యీయొక్క త
ప్పుక్షమింపుము.

విభీ— భాగిరథీ వల్లభునకుఁ దమయందు సర్వదా స్వభావసిద్ధమగు పక్షపాతమే.

చ. అమృతముపుట్టినిల్లు దివిజాంగనకుం గడువల్లభుండు వై
ద్యమణికి వంశకర్త హిమధాముచకుం జనకుండటంచు సం
ద్రమునకుఁ గల్గుకీర్తి విదితంబు జగత్త్రితయంబునందు నం
దముగ నుతించుచుంటి విపులుండవు నీకేమిరాఘవా.

(రాముఁడును సముద్రుఁడును సిగ్గుపడుచున్నారు)

విభీ—దేవా! సముద్రుని యోగ్యతకిదియొక వన్నె నాపరిపాటియా! నేనతని చరిత్రమును వ
ర్ణింతును వినుము,

చ. మగలకు నాంగ్రహకుం బ్రణయమానము బాపు సుధాతసంబు సే
వ్వఁగఁ గిలికించితంబు విటబోధ్యకు నేరుపు హాల సర్వదా
తగు నెల ప్రాయమున్ద్రిదివధాములకిచ్చెడు తీపిబున్నక
ల్మిగల త్రిలోకమాతయును లీలలు గావె పయోధికారయన్.

సుగ్రీ—భగవంతుండగు యాదఃపతి మహిమమట్టిదే.

గీ. స్త్రీరత్నమను మేల్బంతి శ్రీహరికిడ, మారి యీమెకుఁ దమ్ముండు మాటుఁగొనియె
ఇంద్రుఁడనఁ జంకెనై నాఁడు ఁడీపయోధి, లోని జంబాలమున నెక్కలు తెగకుండ.

గీ. పుడమిధరియించె శేషుఁడు పడగలందు, నితనిఁదాల్చెను దాఁబేలు పృష్ఠమందు
దానిధరియించె నితఁడు దుదరమునందు, పెద్దల మహిమ కింతని హద్దుగలదె.

సము—స్నేహముతోఁ గూడిన యసూయతో.

గీ. అగ్నిశిఖలను జిమ్ము నీయంబకముల, నాఁటిగా నన్నుఁ దాడించునప్పుడకట
మరచిపోతివె పడకింటి మాట దేవ, కమలకును నీకుఁ బ్రలయాంతకాలమందు.

రాము—దేవా! రత్నాకర నాయపరాధంబులెత్తి నన్ను లజ్జింపఁ జేయకుము.

సము—(గంగాయమునల రామునకుం జూపి)

గీ. తమ్మిచూల్చేతికుండినుపయముఁ జెంది, శివశిరోభూష యైనదీ చిగురుబోఁడి
ఆ కలికి మీకుఁ గూటస్థుఁడైన యుత్త్వ, లారి కూతురు మాయింటియాఁడుబిడ్డ.

రాము—దేవి! హరశిరోవతంసమా! మందాకినీ తల్లీ మార్తాండ నందనీ! యమునా
దాశరథి మీకు నమస్కరించుచున్నాఁడు.

సంగాయమునలు—దీపికాలాలంకరణమా రామచంద్ర నిరర్గళవిక్రమసంపన్నుఁడ వు కమ్ము.

సము—దేవా! నాకానతియిచ్చి నానతిశేలవిమ్ము.

రామ—నన్నే నియోగింపుము ప్రకృతకార్యమునకుఁ గొంచెము దేవర సాహాయ్యము కోరుచున్నాను

సము—విశేషములు వినఁదలచియున్నాను.

సంగా—ఏల పది మాటలు.

క. వేవే నారంభింపుము, దేవా పోతంబురీతి పృథముగ నెంతే
నీవార్ధిఁ దాట శైల, గ్రావంబులచేత నానకట్టంగట్టన్.

(అంపఋను విస్మయబడుదురు)

సము—గంగాదేవి చెప్పినట్లే చేయుఁడు చక్రవాళాద్రికి మధ్యంబందు నివసించియుం డు బడబాగ్నికుత్తరముగా ననంతభోగిభోగశాయియగు భగవంతునికి దక్షిణము గా నున్న యింద్రనీల శకలశ్యామలంబగు సలిలస్కంధము సేతుబంధనమునకుం దగినచోటు.

రాము—(నవ్వి) దేవా! ఱాళ్ళు నీళ్ళలోఁ దేలునా.

సము—విశ్వకర్మ సూనుండును శత్రువనదావానలుండునగు మనలునకు ఱాళ్ళుఁగూ డఁ చేతఁదాకిన నీళ్ళలోఁదేలునని మహామునులు వరమిచ్చిరి కదా.

(అంపఋను మిగుల నాశ్చర్యపడుచుండ తెరలోఁబెద్దకలకలము)

హను—(ఆలించి) ఇది సముద్రుని మాటవిని సంతోషములో నెడలెఱుంగకఱచు కపి కులముల కలకలము.

సము—రామభద్ర హనుమంతుఁ డీమలయాచలతటీవిటంకముపైనెక్కి సేతుబంధన మునకుం దగిన ప్రదేశమును జూచును గాత.

రాము—ధన్వంతరి జనకుండానతిచ్చినట్లే యొనర్చెద (అతివినయముతో) భగవంతుఁ డా! రత్నాకర! రాముని దుర్వినయమునంజేసి వ్రణములు గల శరీరము గలవాఁడ వైతివి గావున నిజపాతాళనిలయంబునకుం దయచేయుము. చాల ననుగ్రహి తుఁ డనైతి.

సము—సప్తమ నారాయణావతారమగు రామమూర్తీ! చిత్తము (అని నిష్క్ర మించును) (తెరలో)

గీ. రాముసతుఁ గీర్తిహేతువు రావణాసక్తు, ధూమకేతువు సేతువు తోయరాశి
వెలయుచున్నది పయిఁ జేసి వెసలుఁడెయ్య, నాగనాయకకూర్మమీనంబులార.

గీ. సేతువును గట్టికోటు త్యజించి బెంగను, నయముతోఁ బోవుఁడో జలచరములార
లేకయున్నను సేతుకాలికముట్లైన, యిడుమలే నాటికిని బోవుచుండు నిజంబు.

సుగ్రీ—ఆంజనేయా! సేనాపతులందఱికిని పర్వతానయనమ్మునకై యానతిమ్ము.

హను—దేవా! చిత్తము (అని నాల్గుదెసలు పరికించి)

శా. కేళీలాలసులైన వానరులు సుగ్రీవాజ్ఞ నాలింపుఁడీ
మాళీన్యస్త కరద్వయీగుఁలగుచుం బాహాబలప్రౌఢిచేం
తోయంబులరాశిఁ గట్టుటకునై తోడ్తెండు భూభృద్వ్రజం
బాలస్యం బిటుసేయఁ గానలదు పొందంజాల దిగంతాళికిన్.

సుగ్రీ—తెందుకె ప్రలాపవీరాగ్రగితతి యంట పుచ్ఛకోనుమయ్య యోవాలిపుత్ర నీవు

గీ. నలుఁడనే చేతి నేర్పును బలముఁ జూపి, సేతుబంధన కృత్యంబు సేయుమయ్య.

(అందఱును విందురు)

హను—(నవ్వి) సముద్రుఁడు పాప మాపద్వీపీనుఁడై యుండియు నిజదౌవారికులగు
శోణసముద్వారా జలచరమహాసత్వంబు లన్నింటికి నుపదేశించుచున్నాఁడు.

సుగ్రీ—మిత్రమా! ఆంజనేయ! యిరువురు వానరనందులను బిలచికొనిరమ్ము. వారు
సేతుబంధనవిధియంతయు రామునకు నివేదించుచుందురు.

హను—చిత్తము (అని వెళ్ళి యాయిరువురతోఁ బ్రవేశించి) ఓకపిత్థదధిముఖులారా! రా
మచంద్రునితో నిజవృత్తాంతములన్నియు నివేదించుచుండుడు.

నందులు—చిత్తము (అని రాముని సమీపించుచున్నారు)

కపిత్థ—దేవా! యిటుచూడుము తీరమునందలి పర్వతములన్నియుం బెకలించి త
లమీఁద నిడికొని వచ్చువానరులలో నిసుమువల్లినను గ్రిందరాలదు వారికింగల సే
తుబంధన విధిత్సయందలి యభిలాషయు వర్ణింపఁదరముగాదు.

రామ—ఏమీ! శాఖామృగముల పరాక్రమాతిశయము ఏమీ! సముద్రునివాత్సల్య
ము. పర్వతంబులు మునుంగకుండఁ దేలుచున్నవి. యీగొప్పకార్యమునకుఁ తో
డుపడినాఁడు.

దధి—దేవా! తావకపరాక్రమాతిశయమునకుం గుసుమంబును సీతావిరహవిచ్ఛేదశు
భకార్యంబునకు స్వస్త్యయనంబును రత్నాకరంబునకు మొదటికళంకంబును నగు
సేతుకంపమునకు నలుఁడు మేటిక మొలపించినాఁడు.

కపి—దావాగ్ని దగ్ధ మృగేంద్రంబులు పెల్లుడిల్ల పంచవక్త్రఘాతప్రవంబులు ప్రవింపఁ
గపిబలములతో క్షణమాత్రము స్నేహముం జేసిన ధరాధరంబులు పతనసముజ్జాతం
బులగు బుడగలు తమ్మనుకరింప నలకర స్పర్శంబుచే మునుంగక సముద్రమందోడ
ల పగిది నట్టిటు తేలియాడుచున్నవి.

దధి—మిత్రమా! నీవు చెప్పినదంతయు సత్యమే.

ఉ. అంబుధిహద్దుదాఁట బడబాగ్నికి వెందిడి భోగిలోకమున్
దుంబడి యాదిపోత్రి ముఖ్యపాదము కర్ణమునంటఁ దేలుచుం
డెం బృథ్వీపీథరంబులు నడిఁ నీలు హస్తము తాకినంతమా
త్రంబున వానరప్రవర తంపభుజాయుగ పాలితంబులై.

(ఆలోకించి)

గీ. కపిబలము ప్రవ్వఁ జెదిన గట్టుమింట, నరయ నివి చాలవా కట్టకను మఁదోచు
వార్థిలోఁ జూడవే యవభాగమైనఁ, బూడ్చలేకున్న నహహ యపవాదము నిజము

కపి—మిత్రమా! రామచంద్రునకుఁ జక్కఁగఁ దెలుపుచుంటివి.

హను క. మునుమందరగిరిమథనం, బున నమృతముఁ గ్రోలి మృత్యువుం గెల్చినవా
ర్మనుజులు ప్రతిగిరిపాతం, బునకుం దన్మననబుద్ధి పొందిరి వేళ్ళన్.

లక్ష్మ—(ఆశ్చర్యముతో) ఆర్యా! కథలఁగాఁ జెప్పఁబడిన జలజంతువులనన్నింటి
ని బ్రత్యక్షముగాఁ జూచుచుంటిమి.

గీ. కమఠపృష్ఠావపాతంబుఁగాంచి మరలఁ, బైకిఁ దేలుచునున్నట్టి పర్వతంబు
మ్రింగె నొక తిమి దానిఁ దిమింగిలంబు, మ్రింగె నిఁక వేఱియున్నదే మేటివింత

రాము—వత్సా! లక్ష్మణ మఱియుం దక్కనవింతయే చూచితివి.

గీ. మ్రింగుఁ దిమియను దానిఁ దిమింగిలంబు, దాని మ్రింగు నిఁకొక్కటి దాని మ్రింగు
నింక నొక్కటి నద్దాని నింక నొకటి, మ్రింగు దాని మఱొక్కటి మ్రింగుఁగాదె.

(ఇదియేకాదు)

ఆ. వె. నలుఁడు సేతుబంధనమునకై కూర్చిన, కొండలెల్ల శఫరమండలంబు
తాను చేతఁ గొన్ని తాఁ బేటిపిల్లల, తాను చేతఁ గొన్ని తరలుచుండె.

దధి గీ. గట్లు తేలుట జలరాశి కట్టఁబడుట, కూర్మమీన కులస్థులు కూలుచుంట
సానుమంతంబులెల్ల లోష్టంబు లగుట సేతువిది రావణక్షయ హేతువరయ.

సుగ్రీ—మన సేతుబంధనమునకొక యంతరాయము కూడ కలుగుచున్నది గదా.

ఉ. కొండల నుండియే వెడలి కొట్టుకొందిగ సేస్లు తోయధిక

నింపంగఁ జేయుమందు నవనీధరతండము లెన్ని తెచ్చినం
బంతుగ కాని యెచ్చటఁ గనంబడ వన్నియు నింత మేరలో
నుండవ వీఁకఁ గట్టఁబడునో జలరాశికిఁ గట్ట యక్కటా.

విభీ——మిత్రమా! యిది యొక మహాద్భుతము చూడుము.

గీ. పర్వతము నీటిలోఁ బడవైచి పోయ
బడి నీరంబు మరలి తావచ్చునంత
లోన నాకోతి యదిభూమి లోనఁ గల్గు
కొం డనుచు నెంచి పెకలించు చుండె నహహ.

(మఱియును)

గీ. ఎచట బడబానలంబుండె నెచట వెన్నుఁ
డుండె నెచ్చట దైత్యులుండిరి యెచట
బర్వతములుండె నచ్చటఁ బైటఁబడుచు
నుండె నొక్కొక్కగిరి పైచుచున్న యపుడు.

సుగ్రీ——వేలుపు లెన్నరింటఁ బ్రాభవించిన యేన్గులు శీతరశ్మియు

ఉ. ద్రాలును లచ్చి బంధుగులు దంబగు కౌస్తుభమింట నున్నప
త్నాలును చూచువారికిఁ గనంబడు నిక్కముగాఁగనేఁ డువా
తూల భవుండు మేరుగిరి తోయధిలోఁ బడవైచు నంతటన్.

రాము——వలదు మేరుగిరి పెకలింపవలదు ముప్పదిమూఁడుకోట్ల దేవతలకు నదియేక
దానివాసము.

కపిత్థ——దేవా—— యివి సకలబృందారక బృందనివాసంబులును గుంకుమపంకవిలే
పిత తరుణీగండసమచ్ఛాయంబులునగు బంగారుకొండతునకలు ఇవి యర్ధనారీశ్వర
విహచరణవిన్యాసప్రతిబింబచుంబితశిలాతలరమ్యంబులును హిమనిరంతపాతపాండు
రంబులునగు మంచుఁగొండతునకలు ఇవి కౌస్తుభమృగాంకమదిరా సుధారసశ్రీసు
రద్రుమ సముత్పత్తిసాక్షీభూతంబులగు కవ్వపుఁగొండ తునకలు ఇవికుబేరమైత్రీ
కృతనివాసకృత్తివాసపావనచరణవిన్యాసపావనంబులును జరఠమృగాంకఖండధ
వళంబులునగు వెండికొండతునకలు ఇవి కాంచనకమలపత్రశోభిత మానసం
బులును గంధహరిణనాభీసుగంధులునునగు గంధమాదనగిరి ఖండంబులు ఇవి లవ
లీలతామండితంబులును తూళితకేరళీకపోలరుచిరంబులునగు కాటుకకొండతునకలు
ఇవి మార్తాండ మండలమార్గనిరోధులును సిద్ధశిఖరశిఖండిమండనంబులునగు వింధ్య.

[illegible] ఇవి నానావిధ సముత్పత్తి హేతుభూతంబులను లోపాము [illegible] ప్రవాహపరిపూరితంబులు నగు [illegible] ఇ ట్లనేకపర్వతంబులనుండి ప్లవంగపుంగవులచేఁ బెకలించి తేఁబడిన ఖండంబులచేత నలుండు సేతువును నిర్మించుచున్నాఁడు.

[illegible]—(తొందరగాఁ జూచి)

గీ. సేతునంబుధిఁ బాషాణశిస్త్రమున్యో, నప్పుడేకపుతెల్లఁ గిలకిలమనుచులంక
సాగను గంతులునై మచుఁజూచుచుంద్రి, మేడలెక్కి రిబాలగిండి మెలఁలలనట,

(తెరలోఁ బెద్దకలకలము. అందఱు వినుచుందురు)

రామ—ఏమిది? ప్రళయకాలకాలకంఠకంఠహుంకారసమాకార మగుకలకలము!

కపి—(ముందు చూచి) దేవా! సేతుబంధమున కంతరాయము నాచరింపఁగ రావణుచేఁ బనిపిన రక్కసులకును సుగ్రీవుఁడు ప్రేరేపించిన వానరులకును జరుగు పెద్దపోరునందలి కోలాహలము.

లక్ష్మ—బాగుబాగు లంకేశ్వరా! నీసాహసమునకును సౌజన్యమునకును దగినపని యారంభించితివి.

సుగ్రీ—విభీ—దేవా! రామచంద్ర! కొంచె మగ్రభాగమునకు దయచేసి కూర్చుండవలయును. వానరులకు రాక్షసులకును బెద్దయుద్ధము జరగుచున్నది.

రామ—మంచిది. (అనియట్లు చేయుచున్నాఁడు)

కపి—రాక్షసబలంబు బిట్టేఁచి కోతులంబట్టి మ్రింగుచుండ శిరంబులమీఁది పర్వతంబులు పాఱవైచి మనవాండ్రు పలాయమానులైనను వానిచేత నేశిష్టం బగుసేతువు ముగిసినది. లంకాపురిలో యుద్ధపటహమును మ్రోయించుచున్నారు. రాక్షసులు నవ్వుచున్నారు. కొండలు మోచి దిమ్మపట్టినతలలమీఁద రక్కసులు గ్రుద్దినగ్రుద్దులచేఁ గపులు మఱింత దిమ్ముపట్టి పరుగెత్తుచున్నారు. కావున నో దేవా గ్రక్కునఁ బ్రతికర్తవ్య మాలోచింపుము.

లక్ష్మ—భద్రముఖ! భయపడకుము. రావణుఁడుగాని యింద్రజిత్తుగాని రానిదే మన మాయుధముఁ బట్ట నవసరము లేదు.

[illegible]—(నవ్వుచు నొకవంకకుఁ జూచి)

గీ. ప్రాణమొసఁగిన కపులయు రాక్షసులయుఁ
దలలు మొండెమ్ము లొకటిగాఁ గలసికొనియుఁ
[illegible] తాతి

నూతనం బంచు జనులు వినోదపడఁగ.

(మఱియొక వంకఁ జూచి)

గీ. తెగిపడిన యేన్గుతలతోన పగతుమూర్ధ, మైనరాత్రించరకబంధ మదుక కొఱకుఁ
గలసికొన వింత మాయరక్కసులమేను, లన్న విభ్రాంతి పడిరి చోద్యముగ జనులు.

(ఇంక నొక్కప్రక్కకుఁ జూచి)

గీ. క్రోఁతులును గొంటెముచ్చులు కూలి పడిన
తలలు మొండెంబు లొకట వ్యత్యయము గాఁగఁ
గలసికొన వింతమాయరక్కసులమేను
లన్న విభ్రాంతి పడిరి చోద్యముగ జనులు.

(ఇంక నొక్కప్రక్కకుఁ జూచి)

క. పలువురు నవ్వఁగ నృత్యం, బులు వికటముగాఁగఁ జేయు పోలిక నచ్చెన్
తల మాత్రము తెగి నిల్వఁగ, నిలువంబడి యున్న యామినీచరులకహో!

కపి—దేవా? యిటు విలోకింపుము అంతరిక్షమును దట్టముగు కుంకుమపూఁతగల
గాఁ జేయుచుఁ బుడమినుండి వెడలిన పరాగమస్తమం బగు రక్తసముద్రము వలెఁ
గన్పట్టుచున్నది.

గీ. సైన్యచరణాహతావనీజాత మైన, యీపరాగంబు లీల మిన్ను నఘటింపఁ
గెంపుతాళంబుతోఁ బోలు కాంతివచ్చె, నఖిలలోకప్రకాశకుఁ డైనరవికి.

మఱియును—

చ. త్రిదశపథంబు దాఁక దివి రేఁగిన ధూళికి వేల్పుఁ బెద్దయున్
జదువుట మాని యచ్చెరువునం గనుగొం చిరు గేలఁ గన్నులె
న్నిగియును మాయ లేక తననీరజమందలి రేణు లొల్చియు
ష్పసముగఁ గన్గొనఁ దగినవే కనులంచు మదిం దలంచెనన్.

కపి—(నవ్వి) పుంఖానుపుంఖముగా వచ్చు బాణముల వేగముచేతను వికటంబులై యి
ట్టటుఁ గదలు ధ్వజపటపటలంబులచేతను జూడవచ్చిన దేవతాసుందరులచే విడు
వంబడు పుష్పమాలికలచేతను గొంచెము తక్కువగాఁ జేయఁబడిన యీపరాగము
నిష్ఠురప్రహారకృత కబంధకంధరారంధ్రనిస్సర దసృగ్ధారలచేతను గరికరవికీర్యమాణ
జలాసారపరంపరలచేతను నిర్మూలముగ నుపశమింపఁ జేయఁబడినది.

పక్షి—ప్రశాంతపరాగం బగు రణాంగణంబున మరల యశోధనం బగు నాయోధనము
మొదలిడెను. (ఆలోచించి) యుద్ధమునఁ జచ్చుటయు వీరులగువారికి లాభక

[illegible] తే. [illegible] ఘమికతో [illegible] నయముఁ దెలుపుడు.

క. [illegible] పుష్పములు [illegible] మింట [illegible] తోడ విమా

నములపయి [illegible], [illegible] జేతు రొగిన్.

సుగ్రీ—నన్నిదిగో [illegible] విన్నవించినట్లే యున్నది. దేవా! సమర మాశ్చర్య [illegible] మైయున్నది!

క. [illegible] పుష్పములు గురియఁగ, [illegible] తూర్యము లపుడు నభిపై

[illegible] మంతురు, [illegible] దివ్యపు [illegible] ముల [illegible].

వి. భీ—ఈ దెసను గూడఁ జూడఁదగినది చూడుఁడు.

సీ. మడిసినవీరు [illegible] విమాన చరత్వముఁ జెంది [illegible] గాఁ

బడు [illegible] యునిష్టుని వేడ్క గాఁగ వేలుపుం

[illegible] గూడి భుజపాశములం గుసుమాంకుశంబుల

న్విడక [illegible] యుండిరి నవీనముగా సమరంబు గూర్చుచున్.

కపి—పెట్టంబుగ నేలంబడియున్న కరికరంకంబులును భయంకరంబుగ నఱచుచు నెత్తురు ద్రావు సృగాలంబులును రక్తమాంసమేదోభక్షణంబునకై యొండొరులతోఁ బోరాడు డాకినీగణంబులును నసృక్పానంబుచే మత్తిలి ఘోరంబుగఁ గిలకిలారావంబు గావించు పిశాచాంగనలును గల యీసమరాంగణంబునఁ బ్రబలవానరబల సమాక్రాంతంబు లగురాక్షససేనలు లంకాభిముఖముగాఁ బాఱిపోవుచున్నవి.

హను—(నవ్వి) దేవా! మనము గెల్చితిమి; ఎదిరినరాక్షససైన్యము విముఖమైపోవుటయే యందులకు గుఱుతు.

రామ—యుద్ధమగుచున్నపుడు మరణాపమరణంబులు మొత్తమమీఁద జరగుచుండు నంతమాత్రమున జయాపజయములు నిర్ణయించుట కనువుపడవు.

హను—దేవా! అట్లుకాదు. ఎదిరియు విముఖమైన బలము మరల వేయేండ్లకైనను మార్తురనెదుర్కొనుట యబద్ధము.

రామ—భద్రముఖా! ఆంజనేయ? ఈయెలగోలుమూఁక వెన్నిచ్చినసేమి విచ్చిన నేమి చచ్చిన నేమి! వెండికొండ తనచేతులచే నిట్టటుఁ గదల్చిన దశకంఠుఁడు గాని దేవేంద్రుని గూడ జయించిన మేఘనాదుఁడుగాని యనికి వచ్చి పాఱిపోవలయు లేక చావలయు. (అని ముందుఁ జూచి) దైత్యబల మప్పుడే లంకాద్వారముఁ దూఱినది. (పైకిఁ జూచి సంతోషముతో)

గు. అతఁ డెవ్వండొకో దేవయానమున

హను— దైత్యస్వామి

లక్ష్మ— పౌలస్త్యుఁడా

అతివేగంబునఁ గన్తిదాల్పు మరి నత్యాసన్ను నిన్ జైతుమే

రాను—క్షితిజా జూడుఁడు తత్ప్రియోక్తిరత నిస్సీ! తెందు నావిల్లు

సుగ్రీ— నీ

సతికిం దాఁకునొ యేమొ చూడ పలుఁగు ల్మాంతింపుమా రాఘవా!

(తెరలో)

గీ. ఓరి రాఘువ సీతనాయొస్ననున్న, దేది వాలిని గెల్చిన నీదు బలము

అనఁటికంబంబుఁ జీల్చినయట్లు చంద్ర, హాసమిసీతతలఁ ద్రుంచి యవని వైచు.

రాము—(వికటముగా నవ్వి) ఓరీరావణా! జనులందఱిరికిని హాసముఁబుట్టించు నీచం ద్రహాస మొకమూల దాఁచికొనుము. శక్తిగలిగినను జంద్రబింబము నెవ్వఁడు తా తిపలకపై నూఱునురా?

లక్ష్మ—(దుఃఖముతో)

గీ. ఆర్యుఁ డమ్మ్ముఁ బ్రయోగించునంతలోన, హనుమ నిజశక్తిచూపించునంతలోన

సీతతల చంద్రహాసము చేతఁ ద్రుంచి, కన్నొఱఁగె నప్పుడే దశకంఠుఁడకట!

రాము—(తొందరతో) సీతతలఁగ్రుంగి రావణుఁడు క్రిందఁ బడవైచి పోయెనా? క్రిందఁ బడనీవము. స్తనతటపరిపీడనపరిచితస్పర్శంబును బ్రసారితకరయుగళి జని తంబు నగు నంజలిపుటంబునం బట్టుకొనియెద. (అట్లుచేసి) హా! వైదేహి! నీ తలమాత్రము మిగిలియుండెనా (సకరుణముగ నాలోచించి)

గీ. పదుచుత్రాఁచువంటి జడయును మారును, య్యాలలవంటిచెవు లనంగ బాణ

ములనుబోలు కనులు పున్నమచందురు, నట్లున్న మొగము నవియె తలఁప.

హా ప్రియురాల! విదేహరాజనందని!

మ. నెలకింకం జిగివచ్చు లేళ్ళకనులుం దీర్ఘంబులౌ నింకఁ గో

కిలకుం బల్కులతీపి గల్గునిఁక రక్తిభూతము ల్పల్లవం

బులిఁకం దుర్గనుమైన రావణుగృహంబుం జొచ్చితో యొట్టియి

మ్మలలో నుంటివో మాల దుర్విధిమొగంబుం జొచ్చితో జానకీ.

(సవిశేషకరుణముగ)

గీ. నాయెదుట సీతతలద్రుంచినాఁడు పజ్జి

మునుమున్ను కన్గొనుచుండఁ సన్నగిల్లెఁడు
నిష్ఫలములయ్యె మారుతి నీదు రాక
దాఁటుటయు నాఁగు సేతుబంధమ్ము నకట!

(అందఱును దుఃఖమభినయించుచున్నారు)

లక్ష్మ—(కోపముతో) ఓరి సమరభంగ! కుటిల దశకంఠ!

గీ. సీతమృతి నింధనంబుగఁ జేసి నీవు, రవులుకొల్పిన మాశోకపవనకీల
లంకఁ జల్లార్చురా రాము నిషుగణంబు, నీకె శ్రమము లేమ్చుక న్నిటిచేత.

రాము—(అనర్థనుం పగినట్లు కూర్చుండి) మిత్రమా సుగ్రీవ! వయస్య విభీషణా! రా
వణుని జంపుటకై వక్ష్యలక్ష్మణునిచేఁ బ్రతిజ్ఞ చేయింపఁ బడితిమి వింటిరా!

లక్ష్మ—ఏమిది యాశ్చర్యము! ఎగిపోయియుం సీతతల మాటలాడుచున్నది! సమీప
ముకంగుండి వింపము రండు. (అందఱు నాశ్చర్యముతో దగ్గఱకుఁ బోయి
విందురు)

తల—గీ. సూత్రధార చలద్దారుగాత్రయైన, యంత్రజానకికంఠంబునందు నొక్క
శారికనమర్చి పన్నిరి జానకీస్వ, రూపమును రావణుని కాలయాపన కయి.

క. నేనాశారిక మాయా, జానకి తలనుండి వెడలి చనుదెంచితి నీ
తో నావృత్తాంతము నిజ, మైనది చెప్పితిని రాఘవాన్వయ తిలకా.

క. జానకి మృతిగనె నని యీ, వానరులును నీవునుం బవరపుం జేఁత
ల్మానఁ గలరంచు రావణుఁ, డీనాటికిఁ బన్నె నిక్కమిది దాశరథీ.

(విని యందఱును సంతోషమభినయింతురు)

రాము—శారికా ప్రియకారిణి వగునీకుశుభము. నీయిచ్చవచ్చినచోటికిఁ బొమ్ము. (అ
నినవ్వి) శౌర్యమునంప కాక మాయాచాతుర్యమునందును రావణుఁడు ప్రవీణుఁడే.

లక్ష్మ—ఆర్యా! కపియూధపతు లందఱు నేఁటిరాత్రి సువేలాచల సానువులయం
దుండి సూర్యోదయమైనతోడనే లంకాదుర్గముం దాఁకుదురుగాక.

రాము—స్వభావకోపి యగు రావణుఁడీరాత్రి మనల నెదుర్కొన రాకుండినఁగదా!

(నేపథ్యమునఁ బెద్దకలకలము. అందఱును విందురు)

లక్ష్మ—భైరవాకారుండగుశంకరుని ఫేట్కారమువలెఁగరాళంబగునీకలకల మెచ్చటిదిః

విభీ—(ముందుఁ జూచి)

గీ. కరిముఖును బ్రస్థసింహముఖంబునందు

హయముఖము ప్రహస్తకాసరాస్యంబునందుఁ
జేసుపఁగలవీరుఁడు దశభుజుండు సింహ
నాదుఁడనుదైత్యుఁ జేలెంచినాఁడు వీఁడు.

రామ—సింహనాదుఁ డెవఁడు? ఎప్పుడును వినలేదు!

విభీ—దేవా మందోదరి చిన్నకొడుకు. మేఘనాదునకుఁ దమ్ముఁడు.

రామ—వీఁడు దశభుజుఁడు కావున రావణునిలో సగమంశ మున్నదనుము

విభీ—ఆకారముచేతనే సగమంశము పరాక్రమమునందు రావణునకుమించినవాఁడే.

ఉ. ఏపునఁ జంద్రశేఖరగిరీంద్రము కేలఁ గదల్చినాఁడు లం
కాపతి మేను జల్లెడగఁ గాసిలఁ జేసిన నందిముఖ్యులన్
దూపుల బిట్టడంచి రణధూర్వహతం దనతండ్రి కెవ్వఁడ
య్యాపదఁ బాపె వాని నసయంబు స్మరించెద సింహనాదునిన్.

(యథానిర్దిష్టముగ సింహనాదుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

సింహ—(ముందుఁ జూచి) వానరసేనాధిపతులందఱును దాపసులవలె నెదుర్కొ
ను చున్నారు.

రామ—ఆ కటికిచీఁకటివలె నున్నవాఁడేనా సింహనాదుఁడు?

విభీ—ఔను. వాఁడే సింహనాదుఁడు.

కపి—దేవా విస్ఫురిత భీమభుజదండంబులును విస్తీర్యమాణతారతరగళగర్జితంబులును, ఛాయానిర్జితపరిపక్వపనసఫలంబులును పిశంగీకృతగగనాంగణంబులును నీలప్రభా నీలితదశదిగంతంబులును గిలకిలారవభరిత దరీముఖంబులును నగుమన వానరబలంబులు హనుమత్ప్రేరేప సింహనాదున కభిముఖముగా నడచుచున్నవి.

దధి—సింహనాదుని య్యైదుమొగంబు లొక్కసారి సంక్షోభమును బొందినవి.

కపి—రెండుచేతు లప్పళించి పెద్దహుంకారమొనరించి సింహనాదుఁడు దేవతాసుంద రులు చల్లుపుష్పములు క్రిందఁ బడకుండఁ బుడమినుండి పరాగంబు పైకెగరకుండ రవికిరణంబులైనఁ జొరకుండ బాణవర్షము కురిపించుచున్నాఁడు.

సింహ—(ముందుఁ జూచి) ఓప్లవంగపశువులార!

గీ. నాకుఁ గలయుద్ధశక్తిసన్నాహములకు
మీరలెదిరించినంత నేమియగు నార
రాముఁ డొకవీరుఁడఁట తత్పరాక్రమంబు
చూడఁగావలె నాతఁ డెచ్చోటఁ జెప్పుఁడ!

(సోదరుల చుంబించి) ఈకాలమున కపికోటులకు జయించిన నేమిసేయుదువు! (చేయిపైకెత్తి)

గీ. కానియెడల నొక్కపెట్టున ధనుస్సు, లేను ధరియించి గెలువుండో యేనుచేతు
గాని సుగ్రీవహనుమంతులను, రాముంగెదుర బక్కవారలను నలదు.

(సోదరుల ముందుగాంచి పెద్దగనవ్వి) వానరయూథంబులంతయు తోంకలెగనెత్తి
నడుచుచున్నారు. (బిగ్గరగా)

గీ. కపిపతి కట్టివోవ్వని కట్టెకలుగు, ప్లవగసైన్యము వీరవిహారములకుం
బొందు సుగ్రీవసైన్యమునకు, తనయుబ్బులర్గ్వి పసలత్తారుటాడ.

రాము—తమ్ముడా లక్ష్మణా! వీని మాటలు బహు విపరీతములుగా నున్నవి!

లక్ష్మ—(కోపముతో నెదుటికి వచ్చి) ఓరీ పిశాచాకారా! దురాచారా! నరమాంసభ
క్షకా! రాక్షసాధమా. చాలు ప్రల్లదములు పలుకుచున్నా వేమిరా? ఎన్నండు
ను పరులయందు పెట్టుకొనంగ నట్టున్నావు!

సింహ—(వినక వానరులం జూచుచు) ‘ఓ ప్లవంగపశువులారా! గీ. నాకుంగలయుష్ణ
శక్తి’ (యను పద్యము చదువును)

రామ—సెబాసు సింహనాద! వీరవరిష్ఠుం డగు దశకంఠుని సిగ్గుపఱచుచుంటివి.

సింహ—(అభిముఖముగా నిలిచి)

గీ. రామ ముందస్మదీయశరప్రయోగ, విధికిం బాలైతివేని జీవింప వీవు
కాన ముందుగ నీయాశుగంబు పఱపు, మోరి నీదబ్బ రుచిచూడం గోరియుంటి.

రామ—(స్థైర్యముగా నిలువంబడి చిఱునవ్వు నవ్వి) ఓరీ సింహనాద!

క. నీతను విది చూపఱకుం, గౌతుకముగం బుడమినుంచకయె నీమంత్రు
ల్నీతండ్రియు నీయన్నయు, నీతమ్ములు నిన్ను ముందనికిం బంపిరి సీ!

సింహ—ఓరి రామ! చాలగర్వింపకుము. ఇంతగర్వమునకుం గారణములేదు. నీచ
రిత్రలు విన్నమాకును సిగ్గగుచున్నయది.

గీ. పడంతి తాటక విప్రుండు భార్గవుండు, మృగము మారీచుండును నమ్రగము వాలి
ఓరి నీవు జయించిన వీరుం డెవ్వం, డైనను మదించి తేని విల్బాను మెదిరి

లక్ష్మ—(నవ్వి)

గీ. ఆండుదే యౌను దాటక గానివాని, జంపుటకుం గారణము మౌని పంపుసుమ్ము
మృగమనెడుమాట నిజమె మారీచుండైన, రాజయినవానికెల్ల ధర్మంబు వేంట.

బ్రాహ్మణుం డెగు పరశురాముని జయించుటకుం గారణము మావైతాళికుండె ‘అనిజంభ
నిశుంభిరయింద్రుని ..’ అని చెప్పుచున్నాండు. ఇంక వాలినిజంపుటకు సమాధాన

కొంక్కటి చెప్పవలసియున్నది.


రామ—లక్ష్మణా నీవూరకుండుము. దానికుత్తరము నేను జెప్పెదను.

గీ. క్రోంచి యని వాలి ననకుము కొంపములుఁగు
సమలినం బగు నీతండ్రియశము గూడ
నాల్గువారాసులను ముంచి నాన్చెఁ గాదె
లంకలో నొక్కపట్టి నీజనకు నతఁడు.

సింహ—(క్రోధముతో) ఓరోరీ క్షత్రియ! మాతండ్రి నాక్షేపించుచున్నావు. ఇదిగో వాఁడియమ్ముల నీరూపుమాపుచున్నాను.

రామ—(విల్లెత్తి) ఓరీ రాక్షసపోత! నేనుమాత్రమూరకుందునా. లంకాపురీపరిసరగోపురములయందుండి చూచుచున్న పౌరజను లందఱు మనశరవిక్షేపములకు బెదరుదురు. కావున నావలికిఁబోయి యుద్ధము చేయుదమురా.

(అని యందఱును నిష్క్రమింతురు)



ఇది... శ్రీతిరుపతి వేంకటేశ్వర విరచితంబగు నాంధ్రబాలరామాయణనాటకమున సప్తమాంకము.



శ్రీ రస్తు.

బాలరామాయణము.

అష్టమాంకము.

(పిదప సుముఖదుర్ముఖులను నిరువురు రాక్షసులు ప్రవేశింతురు)

సుము—సఖా! దుర్ముఖ! మన రావణ మహారాజునకు గొప్పసహాయలోపము తటస్థించినది. కుమారసింహనాదుఁడు గతించెగదా! అయినను శోకార్ణవంబుల పాలుగాక తులాద్యూత మనునది యొకటి పన్ని యందును బరాభవముఁ జెంది పందెముగా నిర్ణయించుకొనిన సీతాసమర్పణంబును లంకాధిపత్య పరిత్యాగంబును జేయఁడాయె.

దుర్ము—ఆర్య! సుముఖా! స్వామిని యగు త్రిజట మనల నిరువురిని, అంగదునకును నరాంతకునకును జరుగు యుద్ధములోని విశేషములరసి నాతోఁ జెప్పిన నేను సీతాదేవితో విన్నవింతును, అని నియోగించుట యే యెఱుంగుదును గాని వారి పోరాటకుం దగిన కారణ మెఱుంగను నీకుం దెలిసినఁ జెప్పుము.

సుము—మనరాజు శుకసారణులను రాము నొద్దకుఁ బంపఁగా వారేఁగి "రామునితో మనము వానరబలమును రాక్షసబలమును వ్యర్థముగాఁ జంపుకొనుట భావ్యముగాదు తులాద్యూతము వలన జయాపజయములు నిర్ణయించుకొందము పందెమేమనఁగా.

గీ. అందు నీవాఁడు గెల్చిన నవనిజాత! నీకళత్రంబు లంకయు నీయధీన
మగుట, నావాఁడు గెల్చిన నవనిజాత! నాకళత్రం బయోధ్యయు నాదియగుట."

అని రావణుని మాటలుగా విన్నవించిరి.

దుర్ము—తరువాత తరువాత.

సుము—తరువాత రామభద్రుండును బ్రహ్మకు ముమ్మనుమండగు రావణుఁడు చెప్పిన ట్లే జరుగవచ్చును అని ప్రత్యుత్తరమిచ్చెను.

దుర్ము—తరువాత తరువాత.

సుము—తరువాత సౌమిత్రి సుగ్రీవ విభీషణ జాంబవదాంజనేయ ప్రభృతులందఱును వలదని నివారించినను రాముఁడు తనవైపున నంగదు నంకకారునిఁగా నియమించెను రావణుఁడును తనవైపున నరాంతకు నంకకారునిఁగా నియమించుకొనియె.

దుర్ము—తనభుజపరాక్రమ మెఱుంగక యే మనరాజు లంకాధిపత్య మంతయు నరాంతకుని వీపు మీఁద నుంచినాఁడేమి.

సుము—తెలివితక్కువపనులు చేయుటయందు మనరాజుగా రగ్రగణ్యులుగదా! యింతేకాదు,

గీ. సింహనాదంబు లెప్పుడు మానెనో స్వశక్తి
యెప్పుడు నశ్శయి పోయెనో యప్పుడె రాము
బంగ్రునకు సీత నిచ్చుట సముచితంబు
రాజమోహంబు మిమి కాలరాత్రి మనకు

దుర్మ—యువరాజు మేఘనాదుఁ డేమయ్యెనో.

సుమ—ఏమయ్యెనా!

చ. నడి నిసి వేళ రాఘవుల నాగశరంబులఁ గట్టినాఁడు క
ప్పడకనిసేయు నేర్పరి నభంబున నుండియె నిత్యశైత్రిపై
వెసలుఁ దంబువా డోరయల వేడక యగ్నినె కొల్చువాఁడు బి
ట్టెసఁగి యడంగె రాఘవ భయంబున నొక్కఁడె మేఘనాదుఁడున్.

మ. జలనిధి చుట్టు నుండఁ జొరశక్యము గానిది లంక దేవతా
బలముల యూడిగంపుఁ బనులంగొను రావణుఁ డేలు వాఁడు గ్రో
నపుల బలంబులంబుకో వెసలి తోయధి కట్టముఁ గట్టి వాని ద్రో
హ్రమున గెల్చు మర్త్యుఁడట రాఘవుఁ డెక్కడ సిగ్గు సిగ్గగున్

దుర్మ—నిజము నీమ పక్షాద్రియములకుఁ గోచరము గాని సంగతి యాద్యులకుఁ బాడ గట్టెంది.

సుమ—చాలుఁ జాలు రాజవిద్వేషము లగు మాటలు చెప్పకొనరాదు. మనపని మనము నెరవేర్చుకొందము.

దుర్మ—త్రిజటమ్మగారు మనకొరకై యెదురుచూచుచున్నది. అచటికే పోదము రా.
(అని నిష్క్రమింతురు)

(పిదపఁ ద్రిజట ప్రవేశించును)

త్రిజ—(ఔత్సుక్యముతో ముందుఁ జూచి) ఓహో! సుముఖదుర్ముఖులా! త్వరగా రండు యుద్ధవృత్తాంతము చెప్పుడు.

సుమ—స్వామిని. త్రిజటా! లంకకుఁ దూరుపు వైపును సువేలాద్రికిఁ బడమటి వైపును నగు రత్నాత్మ వాటంబునఁ జూపరంపలును సమంబుగాఁ జూచుటకై క్రమక్రమోన్నతంబులగు మంచంబు లలంకరింపఁ బడినవి. అందుఁ దూర్పువైపున సపరివారుండగు దశాననుండును బడమటి వైపున సపరివారుండగు రాముండును గూర్చుండిరి. యుద్ధముచేయకుండ వానరబలంబునకై నీలుండును రాక్షసబలంబునకై ప్రహస్తుండును నియోగింపఁ బడిరి. అంతట నిట్టి దేవతాంగనలు విమానంబులను

డి [illegible] చేతఁబూని [illegible]
ప్రవేశించిరి. తరువాత.

గీ. [illegible] ప్రకోప, [illegible]
యంగ [illegible] రాంతకుల [illegible], [illegible]

త్రిజ.—తరువాత. తరువాత.

సుము.—తరువాత [illegible] సేయుచు సేనలు మూ
యకుండ [illegible] గెలువఁ [illegible] బ్రత్యాలీఢపాదంబులతో నా
యంక [illegible] గాంబుగి [illegible] దిరుగఁ
జొచ్చిరి.

త్రిజ—తరువాత. తరువాత.

దుర్ము—తరువాత. వారిరువు రంపముగా మసలి తిరుగుచు సుపరిశాపసంబులు లాఘ
సంబుగాఁ దప్పించుకొనుచు నొండొరులం బిలుచుకొనుచు వీరాలాపంబులాడుకొ
నుచు, దృష్టులుసంచించుకొనుచు. శస్త్రక్షతములగు శరీరంబులు రక్షించుకొనుచు.
నొకచోటఁ గొట్టు నటులుంకించి మఱియొక చోటఁ గొట్టుకొనుచుఁ బెద్దలవేరులు
గ్గడించుకొనుచు. బిట్టు చిత్రముగాఁ బోరిరి.

త్రిజ—తరువాత. తరువాత.

సుము—తరువాత.

గీ. వాలినందనుండు ప్రహరించినపుడెల్లఁ, గీశ సేనసేసెఁ గిలకిలంబు
రావణాత్మజుండు ప్రహరించినపుడెల్ల, సోకుమూక చేయఁ జొచ్చె గోల.

త్రిజ—తరువాత తరువాత

సుము—తరువాత నాయంగదనరాంతకు లిరువురును.

గీ. సొగసుగ నడ నడచుటసొగ, సుగ వసుమతి నాక్రమించి చూచుటయును మూ
న్నగు గతులన్నియుఁ గడు వే, డ్కగ సూచికలయ్యె నంక కాసుల కెల్లన్.

త్రిజ—తరువాత తరువాత

దుర్ము—ఇట్లు నిష్ఠురంబుగఁ బోరుచుండ నరాంతకుండు తనకాల నంగదుని కాలికి
సంకిలివైచి కేలంబట్టుకొనియున్న సమయంబున రోమాంచనిబిడ రత్నాంగరుండగు
నంగదుం డతని మెడపట్టునఁ గ్రుత్తికోఁ బొడువఁ బ్రలయకాలవాయువుచేఁ గూలిన
పారిజాతద్రుమమువలె వాడు రజనీచరాంగనల కన్నీటితోఁ గూడ నేలంబడిరి.
వానరవీరులందరు క్ష్వేడారావంబు లాచరించిరి. దశాననుని పదిమొగంబులును

ముకుళించిన తన్మిమ్మపూవుల చందంబు వహించె రక్కసులుచూచుచుండఁ గరతాళ ధ్వనులతో నచ్చరలందఱు నవ్వసాగిరి.

త్రిజ—హాపాప్స. నరాంతక. యెచట నుంటివి. మీరు మాటాడవేమి దుర్ముఖా! నరాంతకుఁడు కూలినపుడు దేవతల ముఖచ్ఛాయ లెట్లున్నవిరా.

దుర్ము—శత్రుపక్షమునఁ బరాజయము తటస్థించి నవ్వు దున్నట్లున్నవి. స్వామిని త్రిజటా! ఆక్షత్రియకుమారుని యందు దేవతలకుంగల పక్షపాతమింతింత గాదు. అవును! ధర్మవిజయము గలవారియం దెవ్వరికి పక్షపాత ముండదు.

మ. దనుజాచార్యుని యొంటికన్ను బునసంతానంబు కందోయి భ
గ్గని నేత్రత్రయ మజ్జునూతి యిరునాల్గుం గన్నులుం గేకివా
హను పండ్రెండు విలోచనంబులును జంభారాతి వేగన్నులుం
గనె నుల్లాస ముతోడ నంగదు భుజాగర్వంబు నింతింతలై

త్రిజ—తరువాత నార్య్య దశకంఠుఁ డే మనియెను

సుము—ప్రహస్తునితో నిట్లనియె

గీ. అనినరాంతకుఁ డణఁగి పోయెను గదా యా, టంచు సమరంబు మాన్పకుమయ్యతాత
వానరులకును గీర్వాణవైరులకును జరుగు సామాన్యయుద్ధంబు జరగనిమ్ము

త్రిజ—అట్లైన మనరాజుగారు లజ్జాదేవి, నావలకు సాగనంపినారు.

సుము—తరువాత. విభీషణుఁడు చప్పట్లు గొట్ట రాముఁడు నవ్వఁ గుంభకర్ణుని లేప్పుటకును. నికుంభిలానిగ్రహుండగు నింద్రజిత్తును బిలచుటకును. శుకసారణులను బంపి మకరాజుగా రంతిపురిలోనికిం బోయిరి.

త్రిజ— అట్లైన మీరు తరువాత వృత్తాంతముఁ దెలిసికొనుండు నేనిది సీతతో విన్నవించెద.

(అని అందఱును నిష్క్రమింతురు) ఇది మిశ్రవిష్కంభము.

(పిదప నిరుప్రక్కల నిరువురిరువురు పరిచారకులతోడను వేత్రవతితోడను సుప్తోత్థితుండగు రావణుండు ప్రవేశించును)

వేత్ర—(తనలో) ఏమీ! దశకంఠ దేవునకుం దటస్థించిన యవస్థ యీకేళీ విమానము నందే రత్నాట్టాలకంబునఁ బొద్దుగ్రుంకినది మొదలు వేఁగువరకుఁ గన్నుమూయకుండ రజనీరణం బాలోకించి కించిత్కాలము విశ్రమించి మరల దివాయుద్ధముఁ జూచుటకై చనుదెంచె. ఇప్పుడును కొంచెము నిద్రచే బ్రమఁగన్నువడుచు నేదియో మనంబున నాలోచించుచున్నాఁడు.

రావ—భద్రమురాలా! వేత్రవతీ, ఎవనికి దేనియం దభిరుచి మెండగునో వాఁడు సర్వదా దానికే లోఁగియుండును నన్నుఁ జూడుము రాత్రియుద్ధముఁ జూచుటచే మిగుల డస్సియు మరల దివాయుద్ధముం గాంచుటకై చనుదెంచితి (అని యాకసము వంకఁ జూచి) దేవతలందఱు వేగముగఁ బరుగెత్తుకొని వచ్చుచున్నారు. వెరులేని రాక్షసులఁ గొందఱిఁ జంపిన తాపసక్షత్రియు నభినందించుటకై కాఁబోలును,

ఉ. ఏల ముదంబు మీకు బలహీనులు దైత్యులు కొంద ఱీల్గినన్
వేలుపులార రావణుని విక్రమ మింతటిలోనఁ బోయెనే
కూలబెసంబుమానుఁడిఁకగో! ఘనుఁ డెంచెద రింద్రజిత్తు ని
త్రాలసవృత్తి లోకముల నాకలికిం గొను కుంభకర్ణుఁడున్.

వేత్ర—దేవా! రాజులవసరసంతోషిణీయులు కావున నుచ్చానవసంచారములతో వేల్పులు దేవరసేవకై చనుదెంచుచున్నారు.

(తెరలో)

ఓలంకాపురీప్రాకార పాలకులారా! వలీముఖసైన్యమువచ్చి మీపురమంతయుఁ బాడుచేయుచున్నది. కాచుకొనుండు తోరణములు తెంపుచున్నారు. జాగ్రత్త. రాక్షసకబంధములతోఁ బూడ్చిన యగడ్తను మరలఁ ద్రవ్వికొనుఁడు బంగరు పలకలూడఁ గొట్టిన గుమ్మము లన్నియు బాగుచేసికొనుఁడు కంటకిద్వారమును మరల నేర్పఱచుకొనుఁడు పడిపోయిన ప్రాకారపుందారులు పూన్చుకొనుఁడు విఱిచిన యట్టుకలును బాడుచేసిన వరాండికలును ముక్కలైన యంత్రంబులును నికుంచితంబులగు కాంచనికలును మరల నలంకరించుకొనుఁడు.

రావ—(విని నవ్వి) అరరే ఇదియంతయు సత్యమా! అసత్యమా! అసత్యమే. మన దుర్గము మనుష్యులకు సుగమమగునా! అయిననేమి.

గీ. అఖిలదేవభయంకరమైన మామ, కీనదోర్మండలం బుండఁ గాని లంక
కేల ప్రాకారలోపంబు హీనదశయు, గలుగు గలిగిన నదియ ప్రాకారమరయ,

(రాక్షసులనుద్దేశించి సాక్షేపముగా) ఓరీకరంకక. ఓరీకంకాళిక. కుంభకర్ణునిలేపుఁడు. మేఘనాదుని పిలువుఁడు.

(కరంకకకంకాళికులెదుటికి వత్తురు)

కరం—(జనాంతికముగా) ఓరీ కంకాళిక రాజు కుంభకర్ణునిఁ బ్రబోధింపు మనుచున్నాఁడుకాని యింకను తనయాత్మను బ్రబోధించుకొనలేదు. మనమెంత కష్టపడి లేపినను మరల రామునివలనఁ గుంభకర్ణుఁడు పెద్దనిద్దురపోకమానఁడు.

కంకా—కుంభకర్ణుఁడే కాదు విభీషణుఁడు తక్కఁ దక్కినవారందఱకిని నిదియే గతి.

కరం—అవును. (అనితనలో రావణునుద్దేశించి)

మ. అతిగర్వంబున మించు నీ భుజము లేలా! కాల్పనా! పార్వతీ
పతికై కోసి శిరంబు లిచ్చిన భవద్వక్త్రంబులుం గత్తియుం
గతిలేదా నిరుకించువానికయి యాకాంక్షింతు వీ సక్కఁగా
యతఁడా సాయము నీకు విస్మృతికర వ్యాసంగుఁడో రావణా.

రావ—ఓసుముఖ దుర్ముఖులారా! మీరు మేఘనాదునకును కనిష్ఠ తాపసక్షత్రియు నకుం జరగు పోరునందలి విశేషంబు లెప్పటి కప్పుడు తెలుపు చుండవలయు.

దేవా చిత్తము (అని వారిరువురెదుటికి వత్తురు)

సుము—(జనాంతికముగా) ఓయీ! దుర్ముఖా! ఆలక్ష్మణుని పరాక్రమంబును గొప్పదియె. ఏమన నికుంభిలానిగ్రహుండగు మేఘనాదునకుఁ గూడ నిట్లు కబురు పంపించినాఁడఁట.

ఉ. అమ్ములు తేరు విల్లు కవచ మిచ్చెను నాకు నికుంభిలాప్రయో
గమ్మునఁ గాన జయ్యుఁడను గానని యెంచకు మింద్రజిత్తసీ
తమ్మను బాసి వ్యాకులితమైన మదిం దగు రామచంద్రు కో
పమ్మను బాపి యేన నినుఁ బంతముదీరఁగ రూపుమాపెదన్.

దుర్ము—అగును విరాధ ధ్వంసికిఁ గడ తోఁబుట్టు తమ్ముఁడు గదా. చంద్రునితోఁ బుట్టిన యమృతమునకుఁ జంద్రునికంటెఁ దక్కువ గుణములుండవు.

సుము—వీరగోష్ఠీప్రసంగములయం దిట్లు చెప్పుకొనుచున్నారు.

మ. తలుపుల్ మూసిరి భీతి భోగవతిఁ బాతాళంబునం దేవకాం
తల యోష్ఠంబుల లేతనవ్వులకు సన్యాసంబు ప్రాప్తించెనే
యలఘుం డెక్కటిఁ బోరు వేళ నతఁడా హా! మేఘనాదుండు శ
త్రులఁ దున్మాడ నికుంభిలాగుహఁ దపోరూఢిం బ్రవర్తించునే.

కరం—పురోభాగమునకుం జూపు నిగుడించి.

క. కంకణంబులచప్పుడు గాకయుండఁ, దొత్తులై వేల్పుటాండ్రు కాళ్లొత్తుచుండ
కుంభకర్ణుఁడు వడిబుస కొట్టుకొనుచు, నిదురపోవుచున్నాఁడు నిట్టవోడిచి.

కంకా—బాగుగ వర్ణించితివి. కుమార కుంభకర్ణుఁ డిప్పుడు నిద్రానందమనుభవించుచున్నాఁడు.

రావ—నిక్కముగ తమ్ముఁడు భగవంతుండగు పద్మయోనికంటె మిన్నగాఁ దపముఁ

జేయుభంగ నిర్రానంపకులోను

సుము—(రావణుని చెవిలోఁ జెవియొగ్గి)

క. రణభూమి విడచి నైరా, వణమన్నత్తపై రక్తి— స్వాంస్వయుద్ధమ్ము సేయుఁ
గ్గుణమును బ్రేరాయించి భవ, త్ర్పాణ కొనుచు నిద్దుర లేవఁడు కొంచెమైన.

గీ. ప్రలయరుద్రుని ఘోటాంకార పటిమబోలు, మేఘనాదంబు ... జెవటివానియొద్ద
నాఁడుమనలంకఁ గాల్చిప్రోడ బాహు, బలయుతుండగు హనుమ.

సు—ఓహో! దేవ నీవు మార్తాంచపులస్త్యకులములు రెండును సందేహండ్రు
నూనుచున్నావు.

గీ. కపిమెంగముల్లైదు శ్రీరామ కుంభకర్ణ, లాచరించెడు యుద్ధంబు చూడఁగాత
మేఘనాదునితోడ సౌమిత్రి సేయు, కలను గనుఁగాత నెవము మెంగంబులైదు.

కంక—ఆజ్ఞేని మనము కుంభకర్ణుని లేపుదముర్రా.

కరు—లేపుటకుపరగిన యుపాయ మేదియో నాకుందోచదు.

కంక—పదునెన్మిదికోటులముల పాములును రావణునిసేనకై వచ్చియున్నవి కదా! వాని
లో పెద్దపెద్ద పాములకు నియోగింపుము.

కరు—మంచియుపాయము దొరకినది పాములు లేమ మేనుల నతనిమెనితో పెనిమైచి
కొని లేపఁగలవు (ఆసికొంచెము బిగ్గరగా)

గీ. తక్షకుఁడు లోన్మ సర్పశతంబుతోడఁ, జెవులు కర్కోటకుండు నాసికను వాసు
కియును గాళియసర్పంబు గ్రీవనిట్లు, చుట్టుకొనుఁడయ్యకైకసీసూనునోపలు.

రావ—యీపాములు చుట్టికొనిన మాత్రమ్మునకుఁ దామరతూండ్లు చుట్టినచందముగా
నుండును. ఇంతమాత్రమున లేచునా.

కంక—సఖా. కరంకక మనమనోరథములన్నియు వ్యర్థమనోరథములే మహాఫణీంద్ర
ము లతనిం గించిత్తైనం గదల్పలేకపోయినవి.

(పడమటివైపున జెరలో)

గీ. మయుఁడుతాత వచించిన మాయలెల్ల, మాయమైపోయెనకట యీమర్త్యులయెడ
తంఢ్రి నేర్పినదారుణాస్త్రంబు లింక, లలిఁ బ్రయోగించునట్టి కాలంబు వచ్చె.

రావ—వత్సా! మేఘనాద యేల విచారపడెదవు. మాయలన్నియుఁ జేతగాని వానికిఁ
గాని నీవంటి సద్గుణ వీరునకుఁ గావు.

దుర్మ—కిలకిలమను కోతినెక్కి— కేల విల్బూని మేఘనాదుని యెదురఁగనిస్తు తాపసుఁ
డెవరోపా ప్రశ్నములు పలుకుచున్నాఁడు.

యున్నాఁడు దగ్గరనుండు పర్వతంబులు

కంకా — కుంభకర్ణుఁడేకాదు విభీషణుఁడు

కరం—అవును. (అనితెరలో రావణుఁడు చూచి) హా! ఆపర్వతంబులు కఠోరంబగు తమ్ముని దే

మ. అతిగర్వంబున మించు నీ భుజములీయావంతయుఁ బనిచేయలేవు.

పతిక్రోశించుచుఁ ద్రాడునకు గుచ్చిన ముత్యములవలె నల్లల్లాడినవి గాని

గతిలేక కాకపోయినవి.

(మరల పడమటి వైపునఁ దెరలో)

మ. వదలుము మాయ కౌతుకము బాయక పోరుము నిన్ను వేలుపు

న్మదితలు పెండ్లియాడుదురు మున్నల మీఖరుఁడన్న సేనలో

నెదిరి తదీయరక్తమును నింపుగఁ ద్రావిన నాయలుంగు లీ

యపనున నీదురక్తమును నాగళముంగ బలించుఁ గావుతన్.

రావ—ఔరా! యీలక్ష్మణుఁడు కుమారుమేఘనాదునకుం దగనికూతలు కూయుచు

న్నాఁడు. కానిమ్ము వీనిం గుమారుఁడే శిక్షించుగాత.

(మరలఁ దెరలో) ఓరీ కనిష్ఠకుక్షత్రియతాపస.

గీ. బుద్ధిమంతుఁ డవనుచు నీపొంతదార, నసిఁపోయిన దాని నింకొకఁడువచ్చి

యెత్తికొనిపోవ చవటవై యొత్తిగిలిన, చెనటివని సేయుపాంబె లజ్జింపవేల.

సుము—నేపథ్యమువంకకుం జూచి (యింకనుత్తరముఁ జెప్పుచున్నాఁడేమో.

(తెరలో)

ఓరీ బ్రహ్మరాక్షసుఁడా! నీవు వీరజనమర్యాదలు తెలియవు అసాధ్యకార్యముల పట్ల

శస్త్రధారణ విడంబనయగును గాని యిట్టిపట్ల నలంకారమేయగును.

రావ—ఏమీ! మనుష్యుల పొగరు కుమారమేఘనాదునితోఁ గూడ వీరవ్రతమందు

యుక్తిప్రత్యుక్తులు చెప్పుచున్నారు.

కంకా(మఱియొకవంకకుం జూచి) మిత్రమా! కరంకక! గురుగళద్దాన వారిప్రక్షాళిత

గండమండలంబులును గళమహాకుహర నిరర్గళగులగులారావంబులునగు దిక్కరుల

ను కుంభకర్ణుని లేపుటకై నియోగింపుము.

కరం—మంచిది ఓదిక్కరీంద్రములారా.

గీ. కొండచరియలలో వప్రతాండవంబు, సలుపునాటిభవద్దంతబలము నేఁడు

ద్విగుణముగఁ జేసి లెపుఁడీ దేవవైరిఁ గుంభకర్ణునిఁ బగరమార్కొనుట కొఱకు.

రావ—ఇది యుక్తమే, దిక్కరులనఁగా జంగమదుర్గములుగదా.

కరం- దేవా! [illegible].

గీ. [illegible] నాలుగుదిక్కులుబంగారు, [illegible] కక్కి [illegible] సేయుఁ
[illegible] కటకటా గుబ్బునట్లు, [illegible] లేనఁడు కొంచెమైన.

కరం—(స్వగ)—— [illegible] మానవానియొడలఁ జెవటివానియొక్క [illegible].

ఇంద్రజిత్తు—(ఆకాశమునందుండి తెరలో) ఓరీ! సుగ్రీవ! లక్ష్మణ!

ఉ. రావణి [illegible] బోరులు [illegible] సుంత [illegible] సే
[illegible] నీ పలనియట్లగు [illegible] చూపరాదురా
[illegible] కొగిం ధనుర్భాగము వచ్చుఁగాని [illegible]
[illegible] నడచి [illegible] చెప్పవా [illegible].

[illegible] (తెరలో) [illegible]! [illegible]!

గీ. [illegible] కొని పురాంతకునిఁ [illegible]
[illegible] లంకాధిపత్యంబుఁ బడసెఁ దండ్రి
యనుచు నీకేమి పరువురా యసుణమాలు
గాక రవికాంతి స్ఫటికము ల్కాఁగుటెట్లు?

ఇంద్ర—(తెరలో) ఓరీ విగోచనకులపాంసనా! కేసరీతనయ! లక్ష్మణ! లంకాయు
వరాజును రణప్రియుఁడు నగునింద్రజిత్తు నెఱుఁగకున్నావు. ఇదిగో నెఱుఁగఁ
జేసెదను.

లక్ష్మ-—(తెరలో) ఓరీ పులస్త్యకులకళంక. ఇద్దఱుతండ్రులకొడుక. రామచం
ద్రసేవకుఁడగు సౌమిత్రి నెఱుఁగకున్నావిదిగో నెఱుఁగఁ జేసెదను.

సుము—దేవ లంకాధిపతి! ఇంద్రజిత్తును సౌమిత్రియు నిట్లొకరినొక రాక్షేపిం
చుకొనుచుండఁగనే—

గీ. కాఁడలేని నల్లగల్వలాకాశవా, పికని నెఱుఁగఁ జేయు వేడ్కకాంద్రుం
కేయుచున్న సేన క్రీఁగంటిచూపులు, వేలకొలఁదినిండె విశిఖరాశి.

కంకా—కరంక! కుంభకర్ణప్రబోధమునకై మమ్ముం గొందఱి నంపుము.

కరం—మీరేమి చేయఁ గలరు. ఈశ్వరారాధనంబు దక్క మనకువేఱు దిక్కులేదు.

(అనిపరమేశ్వరు నుద్దేశించి)

గీ. నందిమద్దెల వాయింప నాగముఖుఁడు, చదువఁ జండిక యట్టహాసంబుచేయ
డమరుకపుర్రమోఁతతో నీవు డాయవచ్చి, రావణానుజాలేపుమో దేవదేవ.

కంకా — (తనలో) ఆఁ! కుంభకర్ణుఁడు లేచిన బెండ్లు నీళ్ళలోఁ దేలి సొరకాయలు మునిఁగిపోవును.

దూత — (కుడిప్రక్కన) దేవా! లంకాపరమేశ్వర! మేఘనాద లక్ష్మణుల ననుసరించి వచ్చు రాక్షసవానరవీరులకుఁ బెద్దయుద్ధము జరుగుచున్నది.

మఱొక — దేవా! అతిభీషణముగా జరుగుచున్నది చూడుము.

గీ. చాపములు చక్రములును శేజాలు వ్రాని, యస్త్రవీరులు చిత్రంబు లుగ్గడింపఁ
బోరు మెయిమీఁద బడుచుకత్తిపోటులతోడఁ, బడుచు నస్త్రిలప్రాంతమున కరులు గూడ.

కంకా — (ఎడమప్రక్కన దుఃఖముతో) దైవమా! యీకుంభకర్ణుఁ డెట్లు లేచునోగదా.

కరం — (ఆలోచించి) ఆఁ! తగినయుపాయము దొరికినది.

చ. బలిసిన గబ్బిగుబ్బ లెదపై బిగియార గదించి వేగమో
వెలఁదుకలారా యీఘనవీరుని లేపుడు కుంభకర్ణున
గ్గిల మగుప్పెడిచుంబల నొకళ్ళ ముగ్గురు నంటిపెంటిగో
టులఁ బుసపాయిలంబులఁ బటుస్వనము మాపి లేపుఁడు నే.

రావ — మాతమ్ముఁడు నిద్ర లేచినట్లున్నాఁడే?

కిం — లేచుటయే కాదు. రాముని సమీపమునకుఁ గూడఁ బోవుచున్నాఁడు.

కంకా — ప్రజలమువలన వృత్తాంతమంతయుఁ దెలిసికొని రాముని మీఁదికి యుద్ధమునకుఁ బోవుచుఁ గుంభకర్ణుఁడను మన్న మాటలు వింటిరా—

గీ. వారిధికిఁ గట్టుకట్టినవాఁడు రాముఁ, డంత నేర్పరి నిజక నేయవస్త్ర కనుచు
నన్న యేదో యనర్థ మిట్టైనఁ దెకట, నన్నకాలమునందు మాయన్న తెప్ప.

(ఆలోచించి తనలో) స్వభావభీషణుం డగురాక్షసేంద్రుఁ డీమాట విననేలేదు. విభీషణుని వృత్తాంత మీకుంభకర్ణున కేమైనఁ దెలిసియుండునా లేదా! (అని తెరవంకనుఁ జూచి) మఱలనేవియో కుంభకర్ణుని మాటలు వినఁబడుచున్నవి. (చెవియొగ్గి విని) దేవా దశాననమహారాజ వినుము.

గీ. వలదు చాపంబు తూపులు వలదు వలదు
చక్రములు ముద్గరములు పట్టసములు వలదు
ఆఁకలియుఁ దీఱ నశియింతు నరులు గూడఁ
గోఁతిమూఁకను గ్రమింగెద గుటుకుమనుచు.

అని యనుచున్నాఁడు.

రావ — సెబాసు తమ్మీ! నిజముగా నాకుఁ దమ్ముఁడవే యగుదువు.

[illegible] — దేవా! [illegible] మేఘనాదుని రథము [illegible].

సుము (రాగము [illegible])

గీ. [illegible]

[illegible]

దుస్స్ర — [illegible] హనుమంతుఁడును [illegible] రథముతో నాకసంబు [illegible].

సుము — [illegible].

క. [illegible] జేసి [illegible]

[illegible] సైన్యానికులనెల్లఁ [illegible]

[illegible]

[illegible] సౌమిత్రి హనుమపై నెక్కి [illegible].

[illegible] — (ఎవమువైపు)

ఉ. అవని భరింపలేక కమఠాధిపుఁ డుం గిటిరాజు దిగ్గజ
ప్రవరులు శేషుఁడుం దిగులుపాటు వహింప ననూరుఁ డబ్జబాం
ధవునిరథంబు భీతిఁ ద్వరితంబుగఁ దోలఁగఁ గుంభకర్ణుఁ డీ
భువియును నాకసంబుఁ దనపూర్వశరీరము నిండవచ్చెమున్.

(తెరలో) ఎవఁడురా యక్కడ! దశాననమహారాజుతో—

గీ. శివునివిలు ముక్కలుగఁ జేసి సీతఁ బెండ్లి, యాడి వాలినిగ్రుంచి రత్నాకరంబు
గట్టి సోఁకులఁ జంపించు ఖలునిఁ జంపి, వందనము లాచరింతు నీపాదములకు.

అని మీతమ్ముఁడు కుంభకర్ణుఁడు శపథము చేసె నని విన్నవింపుమురా.

రావ—సెబాసు తమ్ముఁడా! సెబాసు కుంభకర్ణ! నీవట్టివాఁడవే. లేనియెడల యుద్ధ
ములలో రావణుఁడు నిన్నెట్లు మెచ్చును.

సుము—(కుడివైపు) దేవా చూడు మీకనిష్ఠక్షత్రియతాపసుని యుద్యోగము!

గీ. పాకశాసను నిల్లాలి పైఁటకొంగు
ధ్వజపటముచేసికొన్న నీతనయు నగ్ని
కేతనము మీఁదఁ గూడ నిశాతబాణ
చయము పడుచుండె నౌర లక్ష్మణుని పొగరు.

(తెరవంకఁ జూచి) సెబాసు మేఘనాద! పశుకంతుఁడొద్ద ధనుర్వేదము చదివినవాఁ
డవౌదువు. దేవా పులస్త్యనందన!

గీ. లంక మాడించె జనకజనయు దేని
నాయుదేవుండు మూర్ఛనొందెఁ బ్రమద మొదవ
వార్ధి దాఁటినయట్టి యావానరేంద్రు
నెత్తిపై నాఁటె నొకయమ్ము నీసుతుండు.

రావ—అట్లైన లంకాద్రోహము చేసినందులకును నక్షకుమారుని జంపినందులకుం దగిన శిక్ష గావించెను.

సుమ—ఆహాహా! ఈమేఘనాదలక్ష్మణు లిరువురిచేత—

గీ. కటికిచీఁకటి దిక్కులఁ గ్రమ్మఁజేయు
బాణములు నొండొకొళ్ళపైఁ బఱపఁబడిగాు
నమ్ము లగుచుండె సురతోత్సవమునఁ జెవిటి
యాలుమగ లాడుకొనురహస్యములపగిది.

కంకా—(ఎడమవైపున) గణేశ్వరగళగర్జితంబును శంకరడమరుకకోలాహలంబును నాదిసూకరారవంబును నరకేసరినినాదంబును గూడ నతిక్రమించు నీరొప యేమయి యుండునో?

కరం—(చెవులు మూసికొని) దేవా నిజము కంకాళుఁ డన్నట్లే యున్నది.

గీ. దిక్కరులు భీతివడ సర్వదిశలుగూడ, శూలిజడ లూడ హరియు సుషుప్తి వీడ
నంది పారలాడ రోదసులంగు నిండి, యాక్రమించెడు నిది ధనురారవంబు.

రావ—వత్స కుంభకర్ణుఁడు సమీపింప జ్యేష్ఠతాపసుఁడు విల్లెత్తాయించె నని యూహించెద.

సుమ—(కుడివైపున) దేవా గగనాంగణచారు లగుమందోదరీసుమిత్రాకుమారుల చరిత్ర మిగులం జిత్రముగా నున్నది. ఇరువురి బాణములు సందులేక యాకసమున నిండియున్నతఱిస—

గీ. డాఁగి చూచిరి సిద్ధులు డంగు లేక, సంచరించిరి యమృతభోజనులు సురలు
పతుల మెయిఁ బ్రక్క నొదిగిరి పడఁతులభ్య, సించిరిగణములు శరవిక్షేపవిద్య

కంకా—(ఎడమవైపున) కుంభకర్ణుఁడు పరిజనము దీసికొనివచ్చిన యుద్ధసాధనముల నగ్రహింపకయే యేల బయలు దేఱినాఁడో?

కరం—అతఁడనినమాట నీవు వినలేదా యేమి?

"గీ. వలదు చాపంబు" (అను పూర్వోక్తపద్యమునుం జదువుచున్నాఁడు)

రావ—సత్యము. కుంభకర్ణ! నాకునీ వేతమ్ముఁడవు,

కంకా — ఇది యేమిటి? కాటుక కొండవంటి పొగ తోడను, మేరుశిఖరములవంటి మంటలతోడను సంధ్యాకాలపు మేఘములవంటి స్ఫులింగములతోడను లక్షలకొలఁది బాణములు మండుచు వచ్చుచున్నవి?

రావ — గీ. తొల్లి యొకనాఁ డింద్రుని తోఁక నుండి
పీఁకు మనవీఁడు గాల్చినవాఁడు గాన
నేఁడు శరణంబుఁ బ్రార్థించి నేఁడు ముసరు
నిష్కృతిగా వింత మకొనవచ్చె నిదియు హిమ్ము.

సుము — దేవా! సౌమిత్రిని వధింపుటకై కుమార మేఘనాదుఁడు ప్రయోగించిన యాగ్నేయాస్త్రమని యూహసేయఁ దూహింపుచున్నాఁడను. (అని వ్రేలితోఁ జూపుచు) ఈ పెనుమంటలవలన.

గీ. ధాత్రి తోనగ్గిమును నీటఁ దపింపుచుఁ దెఁ
గాంకలతోడ తశ మిన్నుఁ దరలిపోయె
గంగ యమునయు నొకరి నొకళ్ళు కౌఁగి
లించుకొని రేగె వెనకయ్యమంచు కొఱకు.

గీ. పేరుగాని క్షీరములు పాలవెళ్లిలోన
రాళ్మిగిలె మంచుచెడి శైలరాజమునకు
రవియుఁ దపియించు మండె గర్భములు పగిలి
కార్మొగుళ్లును వడి వేడికండ్లు గురిసె.

కంకా — (ఎడమవైపున) ఇట్లు శ్రీరాముఁడు విల్లు మ్రోయించినపిదప వానరు లంద ఱును దమాల తాల హింతాల సాలప్రముఖము లగు చెట్లు యుద్ధసాధనంబులుగఁ గైకొని వెడలిరి.

రావ — వీరలలెక్కయేమి? మనవానిముంపఱ దోమ లగుదురా చీమ లగుదురా.

దుర్ము — (కుడివైపున) ఇది యేమిటి? పదిదిక్కులుముంచు సముద్రము వలె నన్నివై పులఁ గాలువలు ప్రవహించు కొండవలెఁ బెనువెల్లి యొకటి వచ్చుచున్నది.

సుము — అగును.

గీ. త్రిదినసరసులు శాంతాగ్నిదీప్తిఁ జెంద, నగ్ని శౌచాంశుకముకంటె నధికమైన
కాంతితో నున్నచోట మేఘముల కింత, తిండియగు వారిపూరము దెసలునిండె.

రావ — ఇది మేఘములు లేనివర్షమా యేమి? (విమర్శించి) ఆఁ తెలిసినది.

గీ. కేళకుళి యాదు మనయింటికెళ్లను నున్న, వాని నేనిట్లు గుఱిచేతు బాణములకు

జానకీవిరహాగ్నిని శాంతపఱుప, వచ్చుచున్నాఁడు వరుణుఁడు వారిధారా.

సుము—దేవా! కుమారుఁడు ప్రయోగించిన యాగ్నేయాస్త్రము నిల్పు లక్ష్మణుఁడు ప్రయోగించిన వారుణాస్త్రమని నేనూహించెదను.

కంకా—(ఎడమవైపున) దేవా! దశాననమహారాజ? తరువాతఁ గొన్ని క్రోఁతులు మన కుంభకర్ణుని గోటికొనలు లేగిలి రోమములాడి సంగులవలెఁ బాపములఁ బడుచు మంత్రింపఁ బడినవో యనఁ జిక్కులఁబడుచుఁ బగులఁగొనుచుఁ గట్టుబట్టలవలెఁ దోపలను మూయుచు నశ్వసైనికులకళ్ళెంబులవలెఁ బిఱుందులపై నొత్తుచు సుజనులవలె మధ్యస్థము లగుచుఁ జేపకుటుంబములవలెఁ బ్రక్కల నిలుచుచుఁ దరుణీస్తనములవలె ఱొమ్ముపై విస్తరిల్లుచు జపములవలెఁ గ్రొత్తములవయి వ్రేలాడుచుఁ జిరకాలమునకు వచ్చినబంధుగులవలె మెడలు గౌఁగిలించుకొనుచుఁ జెక్కులనుండి జాఱుజలబిందువులవలె గడ్డముల నంటుచుఁ జుంబనాసక్తులవలె నధరముపీడించుచు పరిమళమువలె ముక్కుపుటంబులలోఁ దూఱుచు మంచిమాటలవలెఁ జెవిలోఁ బ్రవేశించుచు నిద్రవలెఁ గన్నులపై వాలుచుఁ దిలకములవలె నొసటఁ బ్రవేశించుచు నావరింపఁ బడిన నీడలవలెఁ నెత్తియెక్కుచు విటులవలెఁ గచగ్రహణ మాచరించుచున్నవి.

రావ—కుంభకర్ణుఁ డీప్లవంగయూథపతుల నేమిచేయుచున్నాఁడు?

కంకా—కొందఱిం జంపెను. కొందఱికాళ్ళు విఱిచెను. మోచేతిపోటులచేఁ గొందఱిం గూల్చెను. కొందఱి యెముకలు పిండిచేసె. మఱికొందఱిం గుప్పిళ్ళం బిసికియు నఱచేతులం జఱచియు లెంపలు వాయించియు గ్రుద్దియుఁ దన్నియుఁ బొడిచియు నొడిచియు రూపుమాపెను.

కరం—ఇదియంతయు నిజమే.

క. చేతులచేతం గ్రుద్దుల, చేతన్ మోకాళ్ళఁ గాళ్ళచేతను నస్త్ర
వ్రాతాయితావయవుఁడగు, నీతమ్ముఁడు క్రోఁతిమూఁక నేలం గూల్చెన్.

సుము—(కుడివైపున నీటిబాధపోయిన ట్లభినయించి) లంకాపతీ! ఒక్కమాఱు శత్రుబలమును దనబలమును గూడ నశించునేమో యని సౌమిత్రియే యావారుణాస్త్రము నుపసంహరించినాఁడు.

గీ. బాగుగా మండె దగ్ని యిప్పటికి ధూళి
కలుషితుం డగురవి యొడ లూడిగికొనియె
నడఁగెఁ జాత్కార మశ్వవృషాలాగ్నియందు

[illegible]

[illegible] --([illegible]) [illegible] కోపించి—

ఉ. [illegible] [illegible] శేషులఁ బ
[illegible] [illegible] మెచ్చన్.

[illegible]! [illegible]!

సీ. [illegible] మీకుంభకర్ణ
[illegible] [illegible].

[illegible] --([illegible]) [illegible] జీకటిని
[illegible] [illegible] నారాయణశరీరముకీతి
[illegible] [illegible] నాకసము నల్లనై భయం
[illegible]!

[illegible] -[illegible]? [illegible] సూర్యుఁ డెందున్నాఁడో తీసికొ
[illegible]. (ఆనియాలోచించి నవ్వును)

(లోలో) గీ. [illegible] జేసి లక్ష్మణునిఁ జంపి
వానరులఁ [illegible] యాపైన వారి
[illegible] సైతము [illegible] నీవు
[illegible] సూర్యుఁ డెటకో పాఱిపోయె.

[illegible] —(మరల నవ్వి) ఇంక సూర్యుఁడు మేఘనాదుని యెదుటికి రాఁడు.

సుము——దేవ! నీపదాతిలవమగు సుముఖుని యూహవినుఁడు. రణాంగణచారు లగు
రాక్షసుల సంపతిని గ్రుడ్డివారినిఁ గాఁజేయ సౌమిత్రి [illegible] ప్ర
యోగించెను.

గీ. [illegible] సంబంధము చెంద
[illegible] [illegible]
[illegible] జీకటులు [illegible]
[illegible] [illegible] [illegible].

[illegible] -(ఎదురుగాఁ జూచి) ఇట్లు [illegible] కుంభకర్ణతనూకంపము చే [illegible]
[illegible] [illegible] వానరులతోఁ [illegible] బలాయమానుఁడు గాఁగ
[illegible] సుగ్రీవుండు [illegible] [illegible] యొక [illegible] పెకలి
[illegible] [illegible].

రావ—(నవ్వి) ఇది తామసతూఁటివే మసగాము గొట్టుటయంటిని.

కింక—(రావణు నుద్దేశించి) సుగ్రీవుఁ డాతాయిపినెను. కాని నాపము—

గీ. అజిభీషణాఁ డైనసీయనుఁగుఁపమ్ము, ముష్టిఘాతకున నదిముక్కముక్కలయ్యెఁ
జెపరి నస్త్రైపలకుఁ బర్వ్వ చిన్నిఛాల్లు, కపివరుల లక్షలకొలందిఁ గసిమసంగ.

రావ—మహదంభకౌర్తనిలన పీరలంపజిక సీకితినే నాన్ను మూడినది.

దుర్ము—(గుడివైపున) ఆశ్చర్యమాశ్చర్యము. సంప్రతాంతము ప్రవింపఁ గునలయంబులు వికసింపఁ గమలంబులు ముకుళింపఁ జకోరంబులు ద్రావఁ బొలయలుకలు గలలలనలు పశ్చాత్తపింప మనోన్మత్తులు భ్రమింప విరహిణీనయనంబులనుండి రెండింతలుగాఁ గన్నీరు ప్రవహింప సగలతోఁ గూడినమగువలు మూఁడింతలుగా సంతసింపఁ గుపితమానవతులకుఁ జేయునమస్కారములు నాలుగింతలుగాఁగ జేఁకటిగొంగలగుచుఁ జంద్రబింబములు బయలుజేజినవి.

రావ—ఓరీసేవావిదగ్ధ! ఇంద్ర! రావణసేవాసమయము నీవు బాగుగ నెఱుఁగుదువురా.

(అని దుర్ముఖువంకఁ జూచి)

గీ. ఎల్లప్పుడుఁ బందువెన్నెల జల్లవసల
నింపియుండిన రాక్షసనేత యయ్యెఁ
బాత్రుఁడ సటంమఁ జెక్కుటూపములు దాల్చి
నన్ను సేవింపఁగా వచ్చుచున్నవాఁడు.

సుమ—దేవా యట్లుగాదు. తామిస్రాస్త్రమును హరించుటకై సౌమిత్రిప్రయోగించిన చంద్రాస్త్రము.

కంకా—(ఎదమవైపున) దేవా తనవిసరినరాయి చూర్ణముచేసె ననుకోపముతో మరల సుగ్రీవుఁడు—

గీ. కప్పుంజెన్నరన మేఱుగా ప్రవింప, ఫణులు చందననగములపట్టు వీడ
మలయనగమును రెండుచేతులను విసరి, దశముఖానుజునిం జంపఁవలఁచినాఁడు.

రావ—అన్నా! మర్కటకీటకము పొగరు.

దుర్ము—(కుడివైపున) రాక్షసేశ్వరా! తమ్ముఁ బట్టుకొని వచ్చుచున్నవని సూర్యచంద్రులు భయంపడఁ బలపుష్టులు భువనంబు నిండినవి.

రావ—(ఆలోచించి)

గీ. తనకు దేవతలకుఁ జాలతరమునుండి, యున్నపగ నేఁడు దీర్పఁగ నుత్సుకపడి

[illegible] విభీషణుండు
(ఆకాశమున) [illegible]! [illegible]. రావణుండు శరణన్నవారిని రక్షిం
చునా [illegible].

సుము — దేవా [illegible] రామబాణమును.
[illegible].

[illegible] దైవవిదులు
[illegible] సంచయంబు

[illegible] — ([illegible]) [illegible] సుగ్రీవుండు [illegible] యున్న [illegible]

[illegible] విని [illegible] దగిలించి వాయుబాణంబు విడిచె
[illegible]

[illegible] — ([illegible]) [illegible] రామాస్త్ర [illegible] వాఁడె.

[illegible] — [illegible]!

గీ. [illegible] విడిచిన బుజము [illegible], మూలముశాననె లే లోకమూలఁద్రిప్పు
తేవ్వనేలేదు సుగ్రీవుఁ డెట్లునచ్చె, నో! రణార్థియై వారాశినుండివచ్చె.

రావ—(తనలో) బలములో నిరఁదు వాలికన్నను నెక్కుడవాఁడై కాఁబోలును.
(ప్రకాశముగా) క్రోఁతిజాతికి గంతులు మాత్రమే చేతనైనవి.

దర్మ—(ఎదుర చైపున) లంకాపురమేశ్వరా చూడు-చూడుము! కౌస్తుభమణిలాంఛి
తంబు లగునక్షంబులయందు వ్రేలాడు వనమాలలయంపలి మకరందంబును గ్రోలు
తుమ్మెదలవలె నుండు కట్టు పచ్చులతో నల్లగల్వలకాంతి గలవిగ్రహంబులతో గరు
త్మంతుల నెక్కిన నారాయణు లాకసంబున నిండియున్నారు.

రావ—(సమ్మదములో)

క. తనయెదపైఁ బొడలురమా, వనితను హరియింతు నన్నభయమున నాసే
నను జేయఁ బెక్కుమూర్తులు, కనిపింపఁగ వచ్చుచుండెఁ గమలాక్షుండుక్

(ఆకసమున) ఓరీనారాయణ! రావణుఁడు శరణన్నవారి పెండ్లాముల నపహరింపఁడురా

సుము—దేవా నాతలఁపేమనఁగా? రామబాణసంహారమునకై సౌమిత్రి నారాయ
ణాస్త్రముం బ్రయోగించినాఁడని.

గీ. పద్మయెక్కన మీఱఁగఁ బాంచజన్య, రవము మిన్నంట నాల్గుకరంబు లలర
నీలమేఘాకృతులు నింగి నిండియుండె, రాముపుల్లెల్ల నడఁపఁ గారణములగుచు

కంఠా—(ఎడమ చైపున) ఇట్లు సముద్రమునుండి వెలువడి సుగ్రీవుఁడు కంగా[illegible]

లబడి విల్లులాగికొని యది నేలపైఁ బడవైచెను. సీతమ్మంతయు గోపముచేఁ గన్ను లెఱ్ఱవడఁ జక్రములఁ బ్రయోగించియుఁ బట్టసముల విడిచియుఁ గవచధారుల శరీరములు పయిపైని ఛేదింపఁదగిన భుసుండులు వదలియు మేను పులకరింపఁ గత్తులు ఝళిపించియు సుగ్రీవు నెదుర్కొనెను. అతండును నానాశస్త్రము లన్నియు వమ్ముచేసి నియుద్ధమ్మునకు మరలి బాహువు లప్పళించి కిలకిలారావముచే భూనభోంతరములు నిండించెను. దేవతాసంఘంబులు సంపన్నకుతూహలంబునం బఱుగెత్తి వచ్చుచున్నారు. నిశాచరాంగనలు లంకాపురీప్రాకారశిఖరములధిష్ఠించుచున్నారు. వానరులు చేతులలోని ఱాళ్లు నేలవైచియు రక్కసులాయుధములు ప్రక్కలం దిడుకొనియుఁ జూచుచున్నారు. ఇరువురును బరస్పరగ్రహణోపాయములకై చేతులాడించుచుఁ బలుమారును భుజము లప్పళించుచుఁ బరస్పరకరతాళధ్వని వినిపింతు రస్తులై కొంతసేపును నన్యోన్యబాహుస్తంభగ్రహధృతకంధరులై కొంతకాలంబును బరస్పరాంఘ్రితాడనంబులఁ గొంత యడుగు దూఱల్కరించుచు మల్లయుద్ధమారంభించిరి. ఒకజుట్లుపట్టుకొనుటయు, నొకగ్రుద్దులు పీకికొనుటయు, నొకముక్కులూడఁగ్రుద్దుకొనుటయు, నొక పండ్లూడఁగొట్టుకొనుటయు, నొక గోరులతోఁ జీరుకొనుటయు, నారుచేయు పెక్కుపనులు వినోదముగా నున్నవి. పర్వతంబులు సైతము గంపితశైలములు గ్రక్కుచున్నవి. భూమి చీకాకరించుచు గిఱ్ఱునఁదిరుగుచున్నది. బరువాఁపలేక కూర్మపతియుఁ దలవంకరగఁ ద్రిప్పుచున్నాఁడు. కావున నీసమయమున దేవర విల్లుధరించిపోవుటయే శ్రేయమని నాకుఁ దోఁచుచున్నది.

రావ—(నవ్వి) వెఱ్ఱివాఁడా! యిది యొక ద్వంద్వయుద్ధమటరా? దీనికి నేఁబోవలయునా!

గుప్త—(కుడివైపున) దేవా! యిది యేమి వింత! యింతకల్లు ద్రావి మత్తిల్లిన నర్తకివలె మత్తిల్లుచు ముకుళితనేత్రను గూడ యువతులను గాఁ జేయు శక్తితోఁ బూవుందూపులు ధరించి విరహిణీకంఠంబులకుఁ బంచమరాగంబు గలుగఁ జేయుచు మృగాంకబాలమిత్రులును మాతృకాకుమారసమీరులు నగు మన్మథులు వచ్చుచున్నారు.

రావ—(సంతసముతో)

గీ. లోకము లెంతయు గెలిచి ముల్లోకములను, వారిమువ్రులఁ బొందిన పంచబాణు
లెల్లఁ గొలువంగ మారుఁ డయ్యాశు భీతి, నన్ను శరణొందఁగా వచ్చుచున్నవాఁడు

(ఆకాశమున) ఓరీ మకరధ్వజా! రావణానుగ్రహంబున నీకు మహాదేవుని వలన నయితము భయము గలుగదు గా.

సుము—శైత్యాస్త్రము నుపసంహరించుటకై మందోదరీ నందనుఁడు మన్మథాస్త్రము ప్రయోగించెను.

గీ. సిడముల మొనల్లు పూవిండ్లు చేతులందు, మధుసహాధ్యాయ మగుపంచమస్వరంబు
గలుగు మసనులు తెలిసెవికవతుఁబంపి, రమ్యతుల నిందిరాలోచనాంచలముల.

కుంకా—(ఎడమవైపున) దేవా కుంభకర్ణుఁడు సుగ్రీవుని సర్వాంగసంధులు విఱిచి యాకసంబునం గిఱగిఱఁ ద్రిప్పి నేలంబెట్టి కొట్టెను.

రావ—అట్లయిన మత్తశేనుఁగు చేతంబడిన యరఁటిచెట్టువంటి యవస్థ వచ్చెది.

కరం—ఇంకొక చిత్రము జరగుచున్నది.

గీ. నేలఁ బడియున్న వానరానీకనాథుఁ, గక్షపంజరదాత్మ్యూహకల్పఁ జేసి
యనుజూఁడదె వచ్చుచున్నాఁడె జయంబునీకు, దేవతావైరి! లంకాపతీ! నిజంబు.

గీ. చంకనిఱికించుకొని నాల్గుజలపులందు। నన్నునుంచెఁ గదా వీని యన్న మున్ను
దానికభిమాని యైన నాతమ్ముఁ డిపుడు, కీశనాథునకుం బ్రతిక్రియ యొనర్చె.

కంకా—కుంభకర్ణకక్షాంతరగతుం డగుసుగ్రీవునిం జూచి రభసపడన్నాపురరక్షనాకే యూథులగుచు బృందారకవందిసుందరులంపటు నృత్యమారంభించుచున్నారు. దేవా చూడుము చూడుము.

రావ—(సంతోషముతోఁ బరికించి)

ఉ. ఏల పులోమకన్యయు ధనేశుని కాంతలు చంద్రినాంద్రుఁ జే
జేలవెలందులుం బలుకుఁజేఁతలు చేయుటఁ బంపుఁ డౌలకుం
జాలు సపత్నులుం గొడుకుచానలు గొల్వఁగ వచ్చి దేవియే
ప్రోల నటింపుచుఁగాత్రఁ గడుమోదమునం జలపాణిపద్మయై.

దుర్మ—(ఎడమవైపున) దేవా యిదియేమి యబ్బురము. ఖట్వాంగములు ద్రిప్పుచు నట్టహాసములు చేయుచు డమరుకములు మ్రోగించుచు వేతాళము లెదుట నృత్యము సేయ దేవతాపురంధ్రులు భయముంపఁ దలలవీఁడి చంద్రఖండంబులఁ గదల్చ, నాకాశగంగాతరంగంబులు ఘూర్ణిల్లఁ గోపంబునం బుస్సురని బుసకొట్టు పాపజందెంబు లుద్వేలాడఁ బ్రచండవేషధారు లగుచుఁ జండికాపతు లేతెంచుచున్నారు.

రావ—(సంతసముతో)

గీ. తలలు తెగఁగోసికొనినయందులకుఁ దగిన, యట్టి వరమును నితనికీనైతి మున్ను
నేఁడొసంగెద నంచు ననేకమూర్తి, యగు నుమకాంతుఁడిదె నన్నుఁ బ్రోవ నరుగుదెంచె.

సుము—దేవా యట్లుకాదు. మన్మథాస్త్రము నుపసంహరించుటకై తృతీయబాణశక్తి

యీశ్వరాస్త్రముం బ్రయోగించె నని నాయూహ.

గీ. బాలశశిశేఖరులును గాకోలగళులుఁ, బన్నగాలంకృతులునైన భర్గు లకట
గడియ లోపలఁ జిచ్చఱకంటిలోని, మంటలోపలఁ గలిపిరి మన్మథులను.

కరం—(కుడి వైపున)

ఉ. క్రేవులుతుంపఁగాఁ గదలు వీలుఘటిల్లఁగఁ జంకఁగాఁటి వి
ద్రావితుఁడై నఖంబుల నురంబు పగిల్చి రదాళిచేత న
గ్గ్రీవల నాసికం గఱచి లీలఁగఁ బర్విడె మింటివైపు సు
గ్రీవుఁడు నీసహోదరు నుగింపనితోఁక నె నెత్తి మొత్తు మున్.

రావ—(దుఃఖముతో) ఔరా ప్రమాదము? వానరులు కపటప్రచారు లనుమాట త లంపకయే తమ్ముఁడు పోరుచున్నాఁడు.

కంకా—ఈసుగ్రీవుఁ డట్లు కుంభకర్ణుని వంచించి యంతలో గగనమార్గంబునం బ్రథమతాపసుని సన్నిధికేగెను.

కరం—కపి చక్రవర్తి యొనర్చినచాపల్యమునకుం గోపించి మధ్యమపౌలస్త్యుండు ను సమరసమారంభమే శరణముగాఁ దలఁచి లంకాపురీగోపురము వెడలఁగా సర్వసేనాపరివృతుండై స్వయముగా రాముఁడే యతని నెదుర్కొనియె.

కంకా—జాంబవన్మణిమన్మహాముఖసుస్వహప్రభృతు లగు నెలుఁగురాయ లొక్కప్రక్కను గయగవయగవాక్షకటాక్షప్రభృతు లగుగోలాంగూలాధిపతు లొక వైపునను దధిముఖదరీముఖదుర్ముఖప్రభృతు లగువానరనాయకు లొకవంకను శరభకేసరకిశోరప్రముఖులొకదండను నిండియుండ నెదుటికి వచ్చిన రాముంజూచి కుంభకర్ణుడు.

రావ—ఇదియే పిపీలికాపన్నగన్యాయము. యేమిచేసెను?

కంకా—ముద్గరప్రహారములచేత నచ్ఛభల్లకులంబును మూర్ఛనొందించి కొండముచ్చులం బాఱఁద్రోలి వానరసేనలం బిండిచేసి రామున కభిముఖుండై మూర్ఛదేఱిన వానరులచే నలుదిక్కుల నాక్రమింపఁ బడుచుఁ గోపాంధకారమునం గన్నులుగానక ప్రక్కలనున్న పరిజనములతో నిబిడవలీముఖకబలనకేళియందుం బ్రవర్తించెను.

(తెరలో) దేవా దాశరథి! వానరసేనాసంరక్షణమునకై త్వరపడుము.

చ. బలరిపుకుంభికుంభములు బ్రయ్యలుచేసి కృతాంతుపోతుకొ
మ్ములు మొదలంట నూడిచిన ముద్గరముం ధరియించి రక్తముం
గొలుచుచుఁ గుంభకర్ణుఁ డడుగొఁ ద్రిదశాంగన లెల్లనవ్వ శ
త్రులుఁ దనవారు నంచు మదిరోయక మ్రింగుచువచ్చె నక్కటా.

రావ—ఔరా తమ్ముని యత్పృష్టియు నధ్యవసాయమును గొనియాడఁ దగినవి!

కరం—(కుడివైపున) దేవా రాముఁడును దోర్బంధబంధూకృతచాపుఁడై కుంభకర్ణుం దార్కొనె. కుంభకర్ణుండును ముద్గరముం దాల్చి వెన్నిక నిలువంబడియె.

రావ—ఎప్పుడును మాతమ్ముని సంగర మభంగురమైనదియే.

కంకా—అయ్యో! అయ్యో!

గీ. త్రిదశసతులకుఁ దిలకము ద్దిద్దుచేయి, యరులఁ దునుమాడఁ బైకెత్తినట్టియుండ
రామశరఖండితం బయి భూమిమీఁద, దొరలె మోచేతిదనుక ముద్గరముతోడ.

కరం—ఒక్క చేయియే కాదు. భుజదండముగూడ ఖండింపఁ బడినది.

రావ—(కన్నీటితో)

గీ. కంకణీకృతదేవతాకరిరదంబు, మృతకవానర రక్తరంజితతలంబు
తమ్మునకుఱ్ఱనిబాహుదండమ్ము నడియె, నకట నరపశుశరలూన మగుచునవని.

కంకా—(అని మూర్ఛవోవును) దేవా! యూరడిల్లుము. ఎడమచేతనే ముద్గరము పట్టుకొని నీతమ్ముఁడు మరలరాము నెదుర్కొనుచున్నాఁడు.

రావ—(మూర్ఛదేఱి చూచును)

(తెరలో)గీ. దంతఖాతాధరముభయప్రభుకుటియు, జ్వలితనయనంబుకోపకషాయగండ
మైన నీసోదరుని తల యవనిఁ బడియె, నరివిముక్తార్ధచంద్రాకారశరముచేత.

(అందఱును క్షోభము నటింతురు)

(మరలఁ దెరలో)

చ. శరమునఁ గంధరంబు తెగి చచ్చియుఁ జావక కోరలన్ భయం
కరమగు కుంభకర్ణు తలకాయ పొరింబొరి సిద్రమత్తుతో
ధరఁబొరలాడు చుంటఁగని దానిని వాయుకుమారుఁ డింక నె
వ్వరినిదిభ్రమింగునో యనుచు వారిధిలోఁ బడవై చె రావణా

రా—హా! వత్స. కుంభకర్ణ! నావలన నీకెట్టి పాటు వచ్చెనురా తమ్ముఁడా (అని యేడ్చును)

(తెరలో)

గీ. పుష్పకంబులు మరలించిపోండు సురలు, కపులు దైత్యులు పోండు సంగరము విడచి
రవిరథము దూరమేగుము భువినిఁబడెడుఁ, గుంభకర్ణుని మొండెము కొండవోలె

రావ—(శోకము నటించుచు)

ఉ. నేఁటికి శేషపన్నగము నీవొనరించిన యొగ్గు మర్వ దిం
తేటికి గౌరి సింగమును నుగ్రుని దంతియుఁ బోలె పోరు నీ
పాటవమున్ సుమేరువును బట్టి కదల్చిననాఁటి వేలుపుం
బోటుల పాట్లు నే మరచిపోయెదనన్నను బోవు తమ్ముఁడా.

సుము—(ఎవమనైపున) దేవా! ఊరడిలుము పెక్కుదుఃఖములు వచ్చినఁ బక్కున నవ్వవలయునఁట. పుండుమీఁదఁగారము రాచినట్లింకొక యాపదమూడినది. అచట లక్ష్మణుండును—

క. వింటం దూపిడి పురముల, నంటించిన వాని భైరవాకారుని మ
క్కంటిం దలంప నాతని, కంటి సెగల్ మేఘునాగుఁ గడతేర్చెఁగటా.

రా—హా పుత్ర! హా పుత్ర! (అనిమూర్ఛపోవును) అంపఱును యథోచిత మాచరింతురు.

రావ—(కొంతసేపటికి మూర్ఛఁదేఱి)

చ. కెరలుచు వజ్రి అొమ్ముపయిఁ గేలిడి నిద్దుర వోవుఁగాత ని
ర్జరులును గాలిసంకెలలు జాఱి సుఖింతురుగాత దేవతా
తరువుల పూలు దేవతలె త్రాల్తురుగాత దశాస్యుచేత నె
వ్వరికిని దెల్పరాని దురవస్థకుఁ బాలయితయ్య పుత్రకా.

(అని యెత్తెత్తి యేడ్చి) ఓకింకరులారా! నన్ను మందోదరీ భవనంబునకుం గొంపొండు

(అని అంపఱును నిష్క్రమింతురు)

ఇది... శ్రీతిరుపతి వేంకటేశ్వర విరచితంబగు నాంధ్రబాలరామాయణ
నాటకమునం దష్టమాంకము.



శ్రీరస్తు.

బాలరామాయణము.

నవమాంకము.

(పిదప యమకింకరుఁడు ప్రవేశించును)

యమ:— ఆహా! పూజ్యుండును లులాయవాహనుండును సకలప్రాణిభయంకరుండును నగు శ్రాద్ధదేవుని విశ్వాతిశాయి యగు ప్రభావము!

గీ. నిత్యవికసితనీరజాసననివిష్టుఁ, డగుచుఁ దనయిచ్చ నీరేడు జగములను సృ
జించి మించినవాఁడు విరించి చేత, కర్త యూర్ధ్వదేఁ బితృపతికతనఁ గాదె.

(పరిక్రమించి ప్రక్కకుఁ జూచి) ఔరా! పితృచూడామణియగు నక్తంచరేంద్రుని ప్రతాపము! గరుత్మంతుని రథముగాఁ జేసి మాతలిసుతుండగు సునీతుఁడు సారథిగా యుద్ధరంగమునకుఁ దేవరాజు నీకొఱకుఁ బంపించితినఁయు నేఁడు రామ రావణులకు ద్వంద్వయుద్ధము జరుగుననియుఁ బుత్రవత్సలుండును మాకుఁ బరమమిత్రుండును నగు దశరథమహారాజుతోడను యుద్ధప్రచారము వినిపించు చారణమిథునము తోడను సేనాయుద్ధరంగమునకుఁ బోవుచుంటి ననియుఁ జిత్రగుప్తుని పుస్తకములో లంకానివాసుల లెక్కఁ దీయించి మాకుం బంపుము—

గీ. లంకలో నున్న రావణు లెంక లెంత, రెప్పు డెవ్వరిచే వధియింపఁ బడుదు
రదియు రామునిచేత లంకాధిపతికి, నెట్లు మృతి యగునో దాని నెఱుఁగవలయు.

అనియుఁ బురుహూతుఁడు దనకుం బంపించినవార్త త్రిలోకనియామకుండగు యముండు కూడ నాతో నేకాంతముగాఁ జెప్పి యీపని నెఱవేర్పు మనియె. నేను జిత్రగుప్తుని కడకుం బోయి యీ లెక్కలు దీయించి యవి పురుహూతున కంపఁ జేయవలయు. (అని యాలోచించి) ఔరా! దశాననుఁడు పరాక్రమములో నందఱికిని మీఁదివాఁడే కదా! కాఁడేని—

గీ. దేనిఁ గనుఁగొన్న నిర్జరాధిపతి యైన, వేయి కన్నులు ముకుళింపఁ జేయు భీతి
నట్టి యముని కాలదండమీయసురనాథు, కంఠమునయందు మాత్రము కుంఠమగునె.

మఱియును—

గీ. సకలజంతువులకు వినాశంబుఁ జేయు, దండధరుండగు యముఁడును దండమూని
వీని నెదిరించుటం గాదె విఱిగిపోయెఁ, బురుషభావంబుతోఁ గూడఁ బోతుటెమ్ము.

(అని నలుదెసలు పరికించి) ఇదుగో చిత్రగుప్తుఁడు (అని సమీపించును)

చిత్ర:—(ప్రవేశించి)

గీ. వానరులచేత రాత్రిందినంబులందుఁ, జంపఁబడినట్టిదైత్యుల చావులెక్క
లట్టె వ్రాయఁగ ఖేదజడాంగుళీక, కోరమయి చేతి తిమ్మెర తీఱదాయె.

యమకిం—(డాయంజని చెవిలో నేమోమో చెప్పును)

చిత్ర—స్వామి యానతిప్రకారము చేయుదును (అని నలుదిక్కులుఁగలయంజూచి) యీ పార్శ్వములం బ్రచ్ఛన్నుఁడు గాని మత్తుఁడుగాని యెవ్వఁడును లేడు గదా! మంత్రము వెలియగును. (అని లెక్కలపుస్తకము వానిచేతికిచ్చి) సరిచూచుకొనవలయును నీవు చదువుము.

యమకిం—(చదువును.)

గీ. కృతయుగము చన్నపిదపను త్రేతనాదిఁ, గార్తికంబునఁ గృష్ణపక్షప్రథమది
నమున గట్టిరి వార్ధిఁ గ్రావములచేత, రామభక్తులు కపులు దోర్బలము మీఱ.

గీ. కోప ధూమ్రాక్షుఁ గాటుక కొండఁ బోలు, వాని ధూమ్రాక్షు విగతకంపను నకంప
నుని వధించెను మారుత తనయుఁ డధిక, రోషవివశుండు చెఱియొక గ్రుద్దు గ్రుద్ది.

గీ. దీర్ఘభుజుఁ డగు నీలుండు దీర్ఘనగ్ర, నొంపఁ జేసెఁ బ్రహస్తు రఘూద్వహుండు
కుంభకర్ణుని గాటుక కొండవంటి, వాని ఖండించె రెండవవారమందు.

గీ. అంతకుండయ్యెఁ బోర నరాంతకునకు, నంగదుండు భుజాలంకృతాంగదుండు
అంతకునిఁ జేర్చె హనుమ దేవాంతకత్రిశి, రసులఁ బిడికిలిచేఁ గలదసులఁ జేసి.

గీ ఋషభుఁడను వానరుఁడు వధియించెఁ బిదపఁ
బార్శ్వములు చించి యలమహాపార్శ్వనాముఁ
జేసె నతికాయు నిష్కాయుఁ జిత్రయుద్ధ
ఘనుఁడు సౌమిత్రి మూఁడవ దినమునందు.

గీ. కడఁగి కుంభనికుంభులఁ గుంభకర్ణు, లను వధించిరి రవిసుతతనయు లచల
దామరసలోచనుఁడు ఖరాంతకబలుండు, రామభద్రుఁడు మకరాక్షుప్రాణముడిపె

గీ. మేఘనాదుఁ జంపె సౌమిత్రి నిహత, నాయకములైన నిశితాగ్ర సాయకముల
నాలుగవనాఁడు వానరనాథుఁడలుకఁ, గొని విరూపాక్షుని మహోదరుని వధించె.

గీ. రాఘవేంద్రుండు నిశితాస్త్ర లాఘవమునఁ, గడఁగి చంపఁగలఁడుఁ దశకంఠు విహిత
సంగరోత్కంఠు నేఁడు నిజంబు నిజము, పరసతీహర్తలకు నిట్టి పాటులనఁగ.

చిత్ర—సరిగానే యున్నది నీవు చని వేగముగా నివి దేవేంద్రునికిచ్చి మరల మనస్వామితో నివేదింపుము నేను కార్యశేషంబునకై పోయెద. (అనియిరువురును నిష్క్రమింతురు)

(యిది విష్కంభము.)

(పిదపc బురంచర దశరథులును చారణమిథునంబును బ్రవేశింతురు)

చార——ఆర్యా! మాతలీ. సకలదానవేశ్వరపరాక్రమణంబును గౌతూహలోత్తానిత సకలలోకలోచనపక్ష్మంబును నైరంతర్యలక్ష్మంబును గగనాంగణసంచరణవేగత రళిత మాణిక్యకింకిణీనినాద నిష్యందనం బనగు స్యందనంబు వేగ నడపుము: సురాసురసంగరప్రదేశంబు నతిక్రమించియున్న రామరావణసమరాంగణము లోచనగోచరం బగుచున్నది.

(అంపఱును రథవేగమునటింతురు)

దశ——భగవంత! గీర్వాణనాథ! అనుగ్రహించి దృష్టిలీవైపునకుం బఱపుము.

క. లతతోడ న్వికసించిన, యతసీగుచ్ఛమన రాముc డదె చొచ్చె రణ
క్షితి ధన్వియగుచు లంకా, పతియును విలు పూని నచ్చె వారిద మనcగc.

(ఆకసంబునc జెవియొగ్గి) రభసోల్లసితహృదయామోదముద్రుం డగురామభద్రుం డేమనియోాయను చున్నాడు.

"మ. అసురాధీశ్వర సీత నిమ్ము నిను నే యాచించితి న్మానుమీ
యసదాచారము మించలే దిపుడు కార్యం బైన లేదేని రా
ర! సమాకృత్తఖరాదికంధరగలప్రక్తావిలం బైన నా
రసముం బూని దశాననంబులు ధరారంగంబునం గూల్చెదన్."

పురం——భూదేవేంద్ర! మీరామభద్రున కెన్ని యేండ్లున్నవి? ఇంతటిప్రాయములోనే! యేండ్లు గడచిన పెద్దలనవలసినమాట లభ్యస్తములయినవి.

దశ——(వినయముతో) దేవా! ఇది దేవరయనుగ్రహమే. ఇనుము ద్రవించుటకు నూదంటుజాతిబలిమిగాక వేఱున్నదా. (మరల మింట చెవియొగ్గి) ఇవిరాక్షసరాజు మాటలు. "ఓరీరాముcడా! దోర్దండ చండిమాహృతపరశురాముcడ! నాపరాక్రమమును నీపూర్వపురుషుcడే సహింపలేక పోయెను. నీవన నెంత!

గీ. తావికై వచ్చుతుమ్మెద దంతిచెవుల, చేత దెబ్బలు దినులీలc జేతcగాక
చెంపకాయలు దినియె నాచేత మునుచ. రేణ్యగుణుc డగు మీయనరణ్యనృపతి.

ఇంతియే కాదురా! ఓ యనరణ్యకులకుమార!

మ. నను దాcకె న్హరిచక్రముం గుపితకాంతాకుండలాఘాతమో
యన నామూcపునc గాలవంచమ మృణాలాకారమై యుండె ఱొ
మ్మునc గాంతాకుచహారమట్లు దొరలెంబో వజ్రముం మాపు లీ
వును నాపై నిగిడించెదేని నవి పూర్వంపు లో రాఘవా."

పురం—(ఆలోచించి) రామరావణుల వచనరచనయం దెంత హెచ్చులొచ్చు గలదో చూడుము. గౌరవము బుద్ధిమత్తచే వచ్చును గాని వయస్సుచేత రాదు.

చార—(చెవియొగ్గి) ఆమాటను రాముఁ డిట్లనుచున్నాఁడు. (తెరలో) అట్లయిన ననంగబాణోపమానంబులగు నా బాణంబులు సహింపు మివిగో విడుచుచున్నాను.”

చారణి—(సంభ్రమముతో నమస్కరించి) దేవా విశదకమల మనోహరంబు లగు నయనాంచలంబు లీవంకకుం బఱపుము. ప్రళయకేతుదండాకారం బగు బాణంబు కోదండదండంబునుండి మొదటవిడిచినపిదపనే రామభద్రుని ముఖంబునుండి మాటలు బైలుదేఱినవి. భగవానుఁడా! యింద్రాణీవల్లభ! యీరాముని చరితవంటి చరిత వినియుఁ గనియుఁ గూడ నెఱుంగము. మందోదరీ చుంబనవిలుప్తతిలకం బగు దశానను ఫాలఫలకంబున జయధ్వజదండంబుగా నొక్కబాణమును నాటెను.

చార—సుగేహిని! నీవు బాగుగ గుర్తింపఁ గలవు సుమీ.

చ. ఎదటఁ దృతీయలోచనము నీశ్వరుఁ డర్థి వహించి యుండె నో
యెదట విశేషకంబుఁ బృథివీశ్వరు లంపరు తాల్చుచుందురో
యెదటఁ ద్రిభంగికాకృతి సహింపఁగ జేయునో క్రోధ మేరి కే
నదటున రాఘవేంద్రుఁ డొకయమ్మునఁ గొట్టెను రాక్షసేశ్వరున్.

చారణి—అయ్యో! అయ్యో! దశాననహతకుఁడు దళదింద్రనీల దళాభిరామంబగు రాముని పెన్నురంబునం గృతాంత దంష్ట్రికరాళంబగు శరంబు గ్రుచ్చెను.

దశ—ఏమఁడురా! అక్కడ పురందర మిత్రం బగు దశరథుఁ డెదుట నుండఁగానే రావణుఁడు రామునిం బ్రహరించుచున్నాఁడటే.

పురం—సఖా! దశరథ యిది ద్వంద్వయుద్ధము కదా! యిరువురు పోరాడుచుండ మూఁడవవాడు చనుట క్షత్రియధర్మము కాదు

దశ—పూజ్యుల మాట కడుగు దాటను గాని యిప్పుడు కర్తవ్య మేమి

పురం—చేయదగిన పని రాఘవదశరథనందను మన రామచంద్రుఁ డే చేయఁగలఁడు

చారణ—ఔరా! యీమొక్కలి రక్కసుని పొగరు.

గీ. జానకీదేవి నిదురించు శయ్య, పైడి, లేటితోల్దాల్పు గ్రాహకవాటసమము
చిరపరిత్యక్త మౌక్తికసరము నైన, రాము, నురమందు గ్రుచ్చె నారాచ మకట.

దశ—దశకంఠా! మంచి నేర్పరివిరా ఒక్క యమ్ముచేతనే దశరథరాములిరువురి హృదయములను వ్రచ్చితివి.

చారణ—(సంతోషముతో [illegible]) దశరథమహారాజ

కం. మందోదరి వలిగుబ్బల, యందలి కుంకుమము చేత నరుణంబయి వె
న్నొందు రిపు నెడఁదపయిఁ జొ, న్నొందారుణమైన శరము నీకొండుకుబలా.

చారణి—(చమత్కారముతో) చెవి దాకఁ దాకు వింటి నడుము నుండి వెడలుతూపు
లు ముజ్జగంబుల నిండ రామరావణులొనరించు నిర్భరంబగు సమరంబుఁజూడఁ జూ
డ మన ముప్పొంగుచున్నది.

పురం—మిత్రమా! మహీనుహారాజ మనరాముని ధనుర్విద్యాపాటవంబుం గనుంగొని
నఁ త్రిపురాంతకుఁడు నాతలఁపునకుం దగులుచున్నాఁడు మిమీ

దశ—(ఆకసమునఁ జెవియొగ్గి) మిత్రమా పురందర రామభద్రుని చరిత్రకు సంతసించి
తివని యీపశకంఠుఁడు నన్నుఁగూడ నేమోమో మాటలుమిగులుచున్నాఁడు.

(తెరలో)

మ. పతికిం బంధముఁ బాపి బ్రోవు మనుచుం బౌలోమి కోరం దయా
నుతి నే నిన్విడనాఁడు నాటిగతి సంస్మరింపవే నీకీ! దిన
స్పతి! యేమీ! యిటుతప్పఁ బల్కితిని రక్షస్స్వామికింబాణిసం
శ్రితధారాశితచంద్రహాసునకు నిన్నీ యిట్లనం బోలునే.

ఓకపిలలోమశబాహూ. అహల్యాజార.

ఉ, రాముని పేరుచెక్కిన శరంబులు నాలుగు మింటి నంటఁగా
నేమని వేయి కందోవలు నింతలు చేసెద వోరి మూఢ సు
త్రాముఁడ నేడె రావణుఁడు రామునినిందెగటార్చు రేపునీ
బాములు చూడు మడ్డపడువాఁడెవఁడో నిను బందివెట్టెదన్.

దశ—(మరల నాకసమునఁ జెవి యొగ్గి) ఆమాటలువిని రామచంద్రుఁడు త్తరము చె
ప్పుచున్నాఁడు దేవా! వీరిరువురి సల్లాపములను వినుము.

(తెరలో) ఓరీ! వాలిబాలమిత్రమా. పౌలస్త్య! వీరధర్మపరిభాషలు మీవంటివారా!
ప్రవర్తింపఁ జేయువారు. ఇది యేమి. ఒకఁడు ప్రతిపక్షుఁడై యుండంగా నిం
కొకనిపైఁ గోపగించెదేల పోరఁగల వేని నాతోనే పోరుము. ఇట్టి యసంబద్ధ ప్ర
లాపములాడు నిన్ను క్షత్రియుండగు రాముఁడే శిక్షించువాఁడు.

రావ—(తెరలో) ఓరీ మానుషీపుత్ర! రాముఁడే క్షత్రియుఁడా రావణుఁడు కాఁడు
గదా! కానిమ్ము శిక్షించువాఁడెవ్వఁడో శిక్షింపఁబడువాఁడెవ్వఁడో చూతము.

రామ—(తెరలో) ఓరీ! అమానుషీపుత్ర! రాముఁడే క్షత్రియుఁడా! రావణుఁడు కాఁడు.

చారణ—ఇట్లు వాక్యోపవాక్యములచేఁ దామసములు హెచ్చి రామరావణులిరువు

రును శరవర్షములు గురిపించుకొనుచున్నారు.

చారణి—ఓ దేవతా పరమేశ్వరా! యుద్ధ మతిబీభత్సముగానున్నది జెండాగుడ్డలు కూలుచున్నవి ధురాబంధంబులు విఱిగిపోయియుఁ ద్రాళ్లు తెగియు నరరంబులు ద్రుస్సియుఁ గూబరంబులు భగ్నంబులయ్యు తేర్లు దొర్లుచున్నవి. ఇంద్రియంబులు చెడియు చరణంబులు వికలంబులై పదాతులు మడియుచున్నారు విద్యాధరదంపతుల నడ్డుచు దేవతామిథునంబులఁ గాయపఱచుచుఁ బన్నగ వివరంబులందూరుచు గంధర్వవర్గంబుల గంధంబులడంచుచు సిద్ధులం దఱుముచు శకుంతసంతానంబులకుం బెదరుపుట్టించుచు వీర ప్రతివీర ప్రయుక్తంబులగుశరంబులు లెక్కలేక యెక్కడఁ జూచినను నిండియున్నవి.

చార—(లెస్సగనాలోచించి) యీవిరించి విరోచనకులతిలకులకు ధనుర్విద్యాపాటవంబునం జాల హెచ్చుతగ్గు గలదు.

గీ. పదికరంబుల నొకసారి పఙ్క్తిముఖుఁడు, పదిశరంబులు రాఘువుపైకిఁబఱుప
శరములీరేను రాఘవస్వామి యొక్క, చేతసంధించి వాని భంజించుచుండె,

మఱియునో దేవతాచక్రవర్తీ, కామ్యమానకాంతాపరిగ్రహంబులగు వస్తువు లెవియైనను గాముకులకానందజనకంబులే.

చం. ఉరమునఁ గౌఁగలించుకొను చుండె ధరాసుత చేతి గందపుం
గురుతులుగల్గు రామనృపకుంజరు తూపులు పఙ్క్తికంఠుఁడద్దిర మరుశక్తి యక్కఁతన దేహము చెమ్మటవట్టి పుల్కరిం
చె రసవశత్వమున్మిగత చేష్టలుఁ జెప్పఁగనేల వానికిన్.

చారణ—అయ్యలారా! వినుఁడు. విచికిత్సాక్రోధములతో రాముఁడేమోమో యనుచున్నాఁడు.

రామ—(తెరలో) ఓరీ మూఢ రావణ! యీసమబాణవర్షముచేత నే రాముని బడాయి తెలిసిన దనుకొనకుము నిన్నుం జంపుటకు మావిశ్వామిత్రభగవాను లుపదేశించిన దివ్యాస్త్రములు పెక్కులుగలవు.

చారణి—(సంభ్రమముతో) ఇదియేమి. ఆమూలఫలితస్ఫులింగ, జటిలజ్వాలావళీవిలీనతుహినసరణిసారణీపూర్యమాణమందాకినీచంద్రభాగాదినదీసార్థమంథరిత విస్తారంబును నుత్తరదిగంతరస్థంబును సకలకులశైలరాజంబును నగు హిమవంతమా! లేకసంతతతపనోత్తపన తరళ శిలాజతునిష్యంద నిర్భరదహ్యమానచరణచంక్రమణాక్రందితకరీంద్ర ఘీంకారంబును స్రోతస్సలిలస్ఖలితతటాంతః పతత్ప్రస్తరవిస్తార ప్రవృత్త

శబ్దసందోహభరితగంభీర గుహాగుహాకుహరమధ్యంబగు వింధ్యమా లేక సీమసీమా
యమాన శ్రీఖండమండలీభ్రష్ట భుజగభోగభ్రియమాన తామ్రపర్ణోపవనవిచ్ఛిన్న
నితంబడంబరాలంకృతదక్షిణమహీవలయంబగు మలయమా లేక దాహాకుపితకుంభ
సంభవమహామునిగేహినీ దత్తవిసర్జ దృష్టిచ్ఛటాకలాప సంకుచిత చటుల జాలుకో
త్పీడ పరిభ్రామ్యమాణ మాణిక్యచక్రవాళ వేల్లితశిలాతలలతాభవనరభససంభావిత
హుతవహోచ్ఛేద ముహూర్తసుఖసుప్త విద్యాధర మిథున జనితమనోమోహనం
బగు రోహణమా

పుర౦—అవియేవియునుగావు పౌలస్త్యునిం జంపుటకై యస్తతంద్రుఁడగు రామచం
ద్రుండు ప్రయోగించిన యాగ్నేయాస్త్రము.

చం. బిరబిర విల్లుద్రిప్పచును బీఁకము బొంపిరి వోవ రాక్షసే
శ్వరు పయి రాముఁడేయు శరజాలము లాతనిఁ దాఁకి మీఁదుగా
నరి మురి నెచ్చటంబడెనో యచ్చట నొక్కొక శాడబంబు సా
గరముఁ బుట్టఁ జేయుగతిఁ గ్రాచుచు నుండెఁ బదీయనీరమున్

మఱియును.

గీ. పైడిమల పైడి ద్రవమయి పాఱఁదొడఁగె, మాడెఁ గల్పాగముల కుసుమవ్రజంబు
నిప్పుకలు గుఱిపించెను నీరదములు, రామనిర్ముక్త వహ్నిశరంబుచేత.

చార—(ఆకాసమునఁ జెవియొగ్గి) ఆర్యులారా యీ రావణుని పల్కులు వినుండు
(తెరలో)నీవు దివ్యాస్త్రములు ప్రయోగించిన నేను ప్రయోగించలేనా!

గీ. హృదయతాపంబు బాష్పవాహినులు శ్వాస, ములనునాగ్నేయవారుణానిలశరముల
సీతకయి యోర్చుచుండిన జెట్టి నేమి, సేయునర రామ నీదివ్యసాయికములు

చారణి—పారిజాతవృక్షముల మొదలంటఁ బెఱికివైచుచుఁ గల్పవృక్షములనున్మూలిం
చుచు సంతానసంతానంబులం బెల్లగించుచు మందారద్రుమంబులఁ గంపంబులాడ్చు
చు హరిచందనంబులం బాడొనర్చుచు నీరేఁడు లోకంబులు కంపిల్ల జంఝూమారు
తంబులు విసరుచున్నవి దేవా! విలోకింపుము

పురం—రామ నిర్ముక్తమగు నాగ్నేయాస్త్రము తనకుం దగినది కాదని దానిం బ్రజ్వ
లింపఁ జేయుటకై పౌలస్త్యుండు వాయవ్యాస్త్రముం బ్రయోగించెనని నేతలంచెద.

చ. అమరాగంబులఁ గూల్చుచుం ద్రిదివసద్యానంబులం ద్రోలుచున్.
భ్రమదోద్యానములందు వతిఁజెలెను జెండాకంబము ల్వాల్చుచున్

గమనీయాగ్నిజ బర్హిపింఛమును దూరం జేయుచున్ వచ్చె సం
భ్రమునం గల్గిన విద్రుమ ప్రతతి నీరౌఘంబు ముంచం బయ్యరల్.

చారణి—దేవా! పురందర ఇది యేమి మసృణరాజపట్ట స్నిగ్ధముగ్ధంబగు నల్లనికాంతి గగనంబున కుల్లాభంబు గట్టుచున్నది. కలకలరవోత్కంఠ కంఠంబులగు శితికంఠంబులు నృత్యంబు సేయుచున్నవి. నిబిడోల్లాసిత వంశకరీరంబులును దులితకరీంద్రంబులు నగు జలధరంబులు గర్జిల్లుచున్నవి

పురం—పవనోద్దీపితమగు నాగ్నేయాస్త్రముం జల్లార్పుటకై రామభద్రుండు జలధరాస్త్రముం బ్రయోగించె నని తలంచెద.

సీ. పలువితంబులగు రంగులు గల్గు శక్రచాపం బొకనంక శోభను వహింప
నీటిబ్రప్పలు మొల్వ నీరధారలు నేలఁ బడకుండఁ జాతకపక్షి గ్రోల
శక్రచాపమువంటి చాయలు కల్గు పింఛమ్ములు విప్పుచు నెమ్మలాడ
రవనూని మొయిలుఁగిడి సపరఁగాదువ్విన యాంధ్రకాంత శిరోరుహములపగిది

గీ. మొగలితీవల క్రొల్లెవ మొగ్గలాడవఁ, గడిమిపూవుల తావి లోకములు గప్ప
కమలములరూపు మాయఁగఁ గదుపుగట్టి, గగనమున నిండెఁ బెనుకాఱుమొగులపండు

గీ. పుడమికిని నింగికిని గల నిడివికొల్చి, పంపముల భాతిగా నీరధారలలర
ముజ్జగంబులు గూడ సముద్ర మధ్య, మందునొకసారి మున్గుచున్నట్లు దోఁచె.

చారణి—దేవా! యిటు చూడుము నీటి యేన్గులు పరస్పరముం బోరాడఁ దరగలపై నాడుకొనుటకై జలాంతరమగ్న పర్వతంబుల యంపలిపక్షులెగురుచుండ లక్ష్మామైరావతబాంధవంబును సముల్లసత్ప్రియభాషశేషంబును దృశ్యమాన దేవద్రుమాలవాలంబును నవలోక్యమాన నారాయణ సూకరసముద్ధృత ధరణీపృష్ఠనిలయస్థానంబును విస్తార్యమాణ కౌస్తుభ సగోత్రమణి కరంబితపాతాళ జంబాలంబును సముచ్ఛలల్లక్ష్మీబాలవిలాసోద్దేశంబును ససంభ్రమ భ్రమత్కచ్ఛపాది డింభక వర్గంబును బ్రకటాయమాన దామోదర నిద్రావిమర్ద శయనీయశేషరమణీయంబును దిమి తిమింగిల తిమింగిలగిలాది జలచరజంతుభీకరంబును నగు సముద్రసమూహంబు జగంబులు ముంచుచున్నది.

పురం—నిజముగా వారిదాస్త్రము తనకుం బగనిదని యెంచి తదుద్దీపనార్థంబుగాఁ బౌలస్త్యుండు పవనాస్త్రముం బ్రయోగించె నని తలంచెద.

ఉ. రక్కసు లేడ్చు నేడ్పులకు బ్రస్సినశుక్తులు లోని ముత్తెము
లగ్రిక్కఁగ నొవ్వముం జలచరంబుల యాప్తాతి బిట్టు మండఁగా

చెక్కులు గల్గు కొండలు చలింపఁగఁ బొంగెడునెల్లలోకముల్
గ్రక్కున ముంచివేయఁగల కాలమునంబలె వార్థులక్కటా.

చారణి—దేవా! దశరథాత్మజ! చూడుము! చూడుము! కలికాలనిర్వాపణక్షములు
ను వార్ధిసప్తకపానప్రవీణులును నిర్వాణనగరరాజమార్గాయితులును ధర్మ్రమా
రామభూతులును క్రోధపాదపపరశుప్రాయులును నిబిడితజటాజూటబంధులు
ను గమండలుమండితహస్తులును ప్రకటితయోగపట్టాభిరాములును బ్రహ్మసూత్ర
పవిత్రితభుజస్కంధులును భగవంతులు నగు నగస్త్యమహర్షులు లక్షలకొలంది వ
చ్చుచున్నారు.

పురం—భుజగంబులు ముందు కపిలిపేరిటి పెనువెల్లి నుపశమింపఁ జేయుటకై రఘు
కులపురంధరుం డగస్త్యప్రదిష్టంబగు నగస్త్యాస్త్రముం బ్రయోగించెఁ గాబోలు.

మ. పతిభక్తిం బరిచర్యలం జరుపు లోపాముద్రలం గూడి ఘా
తతరంబై వగు చీరతో ద్రుహిణ సూత్రభ్రాజితాంసంబుతో
రతనంపుంగనకొండ నుండెడు తపోరాసుల్మనుల్ కర్ణసూ
త్రిత రుద్రాక్షమయాక్షమాలికులు వీరే వచ్చుచున్నారొగిన్.

చారణ—నముచిమంథనప్రస్పృష్ట మన్యుండవగు శతమన్యుఁడా; ఇట్లు దివ్యాస్త్రముల
చేతం దివ్యాస్త్రములనుపసంహరించుచు రక్షోలక్ష్మీవిరాముండగు రాముం డొన
రించిన పని నివేదించుటకు నాకు నమ్మకము తోఁచకున్నది. మాటలు రాకున్నవి!
ఘోరా దశాననునిప్రతాపము. (ఆలోచించి ధైర్యము తెచ్చుకొని) దేవా! నివే
దించుచున్నాను సావధానుఁడవై యాకర్ణింపుము.

సీ. ఏవేళఁ బల్కిన నీరేడు జగముల కాపతి పల్కులే యానతిచ్చె
నే వాఁడు చూపిన నానారిపుత్రాస కృత్ప్రకలిత హుంకృతులె మాపె
నే చాయఁ జూచిన వీరోఁపులిడు సురప్రముఖుల యాననాబ్జములె మాచె
నే కాలము నుతింపనెల్ల మార్తుఁడ్రుంచు శాతాసిఁ జంద్రహాసమెనుతించె
గీ. నట్టి దశకంఠు మొగములయందు నొకటి, రామభల్లాగ్రలూనమై భూమిమీఁదఁ
బడియె నంతఃపురస్త్రీల బాష్పధార, తోడ బిందులు వెల్వటించులు జెలంగ

పురం—ఓహోహో! దశరథమహారాజ మనరామభద్రుఁ డతిదుష్కరమగు కార్య
మొనర్చినాఁడు.

ఉ. ఏ తల చంద్రహాసమున నీశ్వరు ముందర మున్ను భిన్నమై
భూతము లెట్లు విస్మయము బొందఁగఁ గీడ్ణ సహించి మించెనో

యా తల నేఁడు రాఘవశరాహతిచే స్మరణీయమై రణ
క్ష్మాతలమందు దొర్లుచు విచారము గల్గఁగఁ జేసె గంటివే.

దశ—రాక్షసరాజనఁగా వీఁడే రాక్షసరాజు వీనిగాంభీర్యమే త్రిభువనశ్లాఘనీయము. ఇట్టి యవస్థయందును బ్రాచీనాహంకారమువదలలేదు కదా!

గీ. తెగి గళము నుండి పడువీని మొగముఁజూడు, వింటిపైఁ దూపుపై దృష్టిపెట్టుచుండె
నవల ననువయింప లంకాభిముఖము, నగుచు రాముని దూషించినగు మనుండె.

చారణి—దేవా! పురందర. మహారాజ! దశరథ. ఇఁక దశాననుని నవాననుఁడనవచ్చును.

చార—ప్రియురాలా మంజువాదిని యిప్పటికి నవాననుఁ డేకాని యిఁకనొక్క త్రుటిలో నిరాననుఁ డని కూడ యందువు.

దశ—ప్రతిభాశాలి యగు చారణుని వాక్యము విని చేలచెరంగున ముడివైచికొంటిని.

చార—(మింటఁ జెవియొగ్గి) నవాననుతో రాముఁడేమో మో యనుచున్నాఁడు.

(తెరలో) ఓరీరాక్షసీపుత్ర

చ. మదమున గౌరి కాళ్ళకు నమస్కృతి సేయఁగ సంశయించె నె
య్యది మును పాడుపంచు, నచలాత్మజ పైధృతిఁ గన్నునైచెనె
య్యది, తెగినేలమీఁదఁబడె నయ్యది నేటి? శాంతమయ్యెనా
మది సురబందు లెన్నఁ బరిమార్చెద నింక భవన్నవాస్యముల్.

చార—రాజా! యిప్పటికిని నవాననుఁ డుత్తరమిచ్చుచున్నాఁడే.

(తెరలో) ఓరీ. పిచ్చివాఁడ. సహజభ్రాంతిగల చర్మదృష్టిగలవాఁడవు. ఏ తలరా నాది తెగిపోయినది.

దశ—(ఆలోచించి నమస్కరించుచు) త్రిభువనైనవీరా! శునాసీర! రావణుని మాయ తలకాయఁ జూచి మఱింతకోపముతో రాముఁ డకాండచండంబులను నంతరితమార్తాండమండలంబులును నగు కాండముల వర్షము గురిపించుచున్నాఁడు చుమీ.

చారణి—దేవా! చూడుము చూడుము. నిబద్ధభ్రుకుటీ కోటి కుటిల పట్టంబులును జరఠదంష్ట్రాదండ నిష్ఠుర దష్టాధరోష్ఠంబులును రభసనిస్సర దీర్ఘ హుంకార దారుణంబులును నగు లంకేశ్వరునితలలు రామశరలూనంబులగుచు నల్దెసలం బడుచున్నవి.

దశ—(చమత్కారముతో) భయహేతువు సమసినను దత్సంస్కారము కొన్నాళ్ళవరకు వదలదు కాబోలును.

గీ. ఏ యేడెసకుక్ రాముని, సాయకములఁ దెగిఁతలలు చయ్యనఁ బడునో

యాయాదెసఁగల సురల, య్యోయని కాల్కూలఁదిఁ బొఱచుచుండిరి భీతిన్.

(వేగముగాఁ గన్గొని) ఔరా రావణుని మాయావిత్వము.

క. ఎవతెగక రాముశరములు, పదిఁ గొట్టుచునుండఁ గానె బడిబడి మొలవం
దొడఁగె దశవదను శిరములు, తడెయక యిది యెవట మాయ దారుణ మకటా.

మ. ఇనగోత్రుం డరివోయు నంపగమి మేనెల్లం బుధారాతికిం
బెనుగండ్లు ల్వడ నల్కహెచ్చి ధృతగాంభీర్యంబుగాఁ బల్కునా
తని వాక్యంబుల నొక్కకక్షురము కృత్తంబౌచు బల్మారు బు
ట్టిన యొక్కొక్క మొగంబునన్ వెడలుచుండెంగంటివె వాసవా.

చార—(మింటఁ జెవియొగ్గి) అయ్యలారా! శతధాభిన్నంబు లయ్యు మరలమొలుచు చున్న దశాసను ,మొగంబులం గనుంగొని విసికియును మన రామునిమాటలు వింటిరా.

(తెరలో) ఓప్రతికూలదైవమా! స్మరాంధుండనై నేచేయు కార్యంబు సైతము విపర్యాసము జెంపఁ జేయుచున్నావు.

ఉ. శత్రువు చచ్చెనం గద విచారము పోకయు భార్యరాకయున్
జిత్రము వీని యాస్యములు ఛిన్నము లయ్యును మొల్చుచుండె నే
మాత్రమిఁకేమి చేయఁగల మాయలమారి దశాస్యుఁ గేవ
లాపాత్రుఁడ నింతకుం గులము పాఁడగు కాలమువచ్చె నక్కటా.

రావ—(తెరలో) ఓరీ! రామ యళీకశిరః ఖండనాడంబరముచే స్వాత్మను నిందించుకొనుచున్నావు. అవంధ్యజన్మములగు రాక్షసపతి తలలు నీచే ఖండింపఁ బడునటరా.

రాము—(తెరలో) ఓరీ! పిశాచనాథ నీమాయావిలాసములు చూచుటయందలి ప్రీతిచే నూరకుంటిని గాని లేనిచో నీవెంతరా.

గీ. తెగియు నీతలలన్నియు మగుడమొలచు, చుంటయే నాకు వేడుక యోరిమూఢ
యెన్నిసారులు తెగఁగొట్టకున్న భార్య, నపహరించిన నీమీఁది యలుక తీరు.

రావ—(తెరలో) ఓరీ క్షత్రియకీటమా, కాపటికతాపస, మొట్టమొదట శివధనురారోపణసమయమందు నేవరించిన సతిని జెండ్లాడిన నీవే యుపపతివైతివి గాని నేనుకాను కావున నీతలయే వ్రక్కలు చేయఁదగినదిరా.

రాము—ఓరీ పిశాచాపశదా! నిశాచరనాథ.

ఉ. కోడలిపొందుసేయుటకుఁ గోరినవాఁడవు మూఢ నీకకం
గూడనిసేత యేది రవిగోత్రమునం జనియించినట్టి మా

వాఁడెవఁడేని సైఁపఁడెపవాదయుసైనె మకార్యమింక నే
వాఁడొనరించు నిందులకు భాస్కరదేవుఁడె సాక్షి గావుతన్.

కావున నిట్టియపవిత్రపుఁ గూతలు గూయు నీనోరింక నైన శుద్ధమగును గాత.

చార—(ఆలోచించి భయముతో) రాఘవుని కోదండ పాండిత్యమును నిరుపమాన
మే రావణుని పురుషకారమును సాటిలేనిదే. ఎలన.

గీ. దాశరథిక్రుత్తమగు తనతలయె తాన, కేలఁగొని రావణుం డవలీల విసరి
యతనివక్షంబు గుఱిచేసి నంతరాముఁ, డబ్జకుట్మల తులితాత్ముఁ డయ్యెఁ దాన.

దశ—హా వత్స! రామభద్ర! ఈ ప్రహరణమెంతటిదోయీ. దీనిచేతనే మూర్ఛ
నొందితివి.

పురం—మిత్రమా! దశరథ! రామభద్రుని గుఱించి విచారింపకుము. ఇతఁ డెల్లవీరు
లు విఱువలేని శివధనుస్సు విఱిచిన వాఁడుగదా.

చార—దేవా! రామునివచనములాలింపుడు.

(తెరలో) ఓరీ. మాయావీ! వఁటియొక అవయవముతోఁ గూడ నీసారినీతలఖండించె
ద. దానికేమాయ పన్నెదవో చూతము.

చార—కేవలమనుటయే కాదు చేసి చూపించి మరలనేమో యనుచున్నాఁడు
వినుండు.

(తెరలో) గీ. తెగియు విలుబూనె పిడికిలి మగుడ మొలచి
తెగియు బాణంబు వట్టె కేల్మగుడ మొలచి
తెగియుం గుఱిచూచె నక్ష్ణింబు మగుడ మొలచి
పార్థి గట్టుట యక్కటా వ్యర్థమయ్యె.

దశ—అన్నా! యీపిల్లవాఁడు ఛిద్యమాన మాయాశిరః ప్రపంచపందిత శరలాఘవుండై
తెగినయవయవములన్నింటిని మరలమొలపించుచున్న యీదశకంధరునెట్లు జయిం
పఁగలుగునో తెలియకున్నాను.

పురం—కులాచలసందోహవహనంబునఁ గాలాగ్ని రుద్రుండు జయమందినట్లే

చార—(సంభ్రమముతో) త్రిదశచక్రవర్తీ! నీవు శెలవిచ్చినట్లే జరిగినది.

క. దశదిశల మాయ నెందఱు, దశవదనులు చాపదండధరులున్నారో
దశరథ సుతులందఱు నా, దశరథసుతుఁ డొక్కఁడయ్యె చాకెంగనుమా.

దశ—నేటికి బురందరప్రసాదము నాయందు ఫలించినది. యుద్ధమున మాపిల్లవాఁడు
దశాననునతిక్రమించుచుండఁగాఁ జూచుచున్నాను.

చార—ఆకసమునఁ జెవియొగ్గి. ఇవిగో! రాముని మాటలు.

(తెరలో) అవుగాక. విశ్వామిత్రుఁ డుపదేశించిన మాయాపహారాస్త్రముచే నీమాయా
వి మాయనడంచెద.

చార—(బాగుగ నవలోకించి) దశరథమహారాజ! నేత్రములఁ దృప్తిపరపుము చూ
డఁదగినది చూడుము.

గీ. రామనిర్ముక్త మాయాశరంబుచేత, మాయచూచుచునుండఁగ మాయమయ్యెఁ
దలలుసర్వంబు దెగియొక్క తలయెమిగిలె, రావణుం డొక్కఁ డేయుండె రణమునందు.

వ. (నాల్గుదిక్కులు గలయం జూచి) రావణభయశరణాగత సమగ్రనాకియై పినాకి
యు త్రిభువన స్వస్త్యయన నిమిత్తముద్రాహ్యబ్రహ్మమై బ్రహ్మయు నిరంతర
చింతానిశ్చేష్టనుండై ప్రచేతసుండును సంభావితజగన్నాశుండై కీనాశుండును సము
పాలబ్ధవిధియై విధియు రిపుగ్రామనిధనదుండై ధనదుండును మారోత్క్షిప్తరణుండై సమీ
రణుండును విగళితవసుండై విభావసుండును దురపత్యజననిందిత పులస్త్యుండై యగ
స్త్యుండును కళ్యాణధ్యాననిష్ఠుండై వశిష్ఠుండును సామపారాయణవికాసితమిత్రుం
డై విశ్వామిత్రుండును భయాలాపస్ఫురితాధరుండై విద్యాధరుండును నుండ భువ
నాభోగమంతయు నిర్వాణోత్సృతచారణంబుగను హాహారవముఖరబృందారకబృం
దంబుగను జేయుచు ప్రాణములయందలి యాశవదలి రాక్షసేశ్వరుండు సమీపిం
చి రాముని రథంబుతో గూడ సండిటఁ బట్టి గిరగిరఁ ద్రిప్పుచున్నాఁడు.

దశ—(నమస్కరించి) భగవతులగు రఘుకులదేవతలారా దశరథు ననుగ్రహింపుడు
భగవంతుఁడా! ఇంద్ర! దంభోళింగాని యంభోధరలాంఛనంబగు చాపంబుగాని ధ
రింపుము రామచంద్రుని రావణరాహువు మ్రింగుచున్నాఁడు. (అనిమూర్ఛవోవును)

పురం—ప్రియవయస్యా! ఏల వ్యాకులపడెదవు. జలదమాల యెంతదాక మార్తాండ
మండలమును గప్పఁగలదు.

దశ—(నాల్గువంకలకుఁ జూచి) ఓ సమరసుందరా! చూడుము. చూడుము.

గీ. తురగములతోడసారథితోడసిడము, తోడచక్రయుగంబులతోడగూడ
రామునిరథంబు నింగిపై రావణుండు, కటకటా త్రిప్పుచుండె బొంగరముపగిది.

(అని మూర్ఛపోవును)

పురం—ఔరా! యీరాక్షసరాజెంత భుజపరాక్రమములు గలవాఁడో.

చార—సముద్రమును మకరాలయమని వర్ణించు టెందుకు.

(తెరలో పెద్దకలకలము అయినతరువాత)

చ. దశదిశలేలనెవ్వనికి ధాత సృజించె దశాననంబు లుం
దశయుగ బాహుడై యెవ డుదాత్తులనంపతిఁ గొలుపుచ్చె నా
దశముఖునాజిలోఁ ద్రిదివధాముల చిత్తము లుల్లసిల్లఁగా
దశరథ సూతి గూల్చె విదితంబుగఁ దా బదివాడియమ్ములన్.

దశ—(విని) ఎవరయ్యా యీమహానుభావులు శ్రవణామృతవృష్టిచే మమ్మాదరింపుచున్నారు.

చార—దేవా! ఇవి యూరడింపుమాటలుగావు. లంకాపై తాళికుఁడు విభీషణునకై ప్రియము నివేదించుచున్నాఁడు.

దశ—అట్టైన భగవంతుండగు సహస్రలోచనుండేల యీప్రియము నివేదింపఁ బడలేదు.

చార—దేవా వినుము.

గీ. భూమియంతయునొకసారి క్రుంగునట్లు, రాక్షసేంద్రుండు శ్రీరామురథముఁ ద్రిప్ప

దశ—(కొంచెములేచి) రావణునిచేత ద్రిప్పఁబడిన రథంబుక్రిందఁ బడకుండఁ బట్టుకొని పిల్లవాని నెవ్వరైన బ్రతికింతురా లేదా.

చార—(సంతోషముతో) దేవా! ఎవ్వరును బ్రతికింపనక్కరలేదు. మాట యానవాలుపట్టి.

దక్షిణమవాని పదియవ తలయుఁగూడ, రాఘవుడు గ్రుంచె నొక్కశరంబుచేత.

పుర—(నవ్వి) నీయొక్క శబ్ద వేధిత్వము నేర్చుకొని నీకొడుకు నీకంటె యెక్కువవాడాయెను. రాముని బాణమునుండి వెడలిన బ్రహ్మాస్త్రముచే మనకిట్టి భద్రము చేకూరినది.

దశ—ప్రియము ప్రియము. సంతోషము సంతోషము.

చారణి—అయ్యలారా. దేవతలందరు దుందుభులు మ్రోగింపుచున్నారు సుమారుని పై పుష్పవర్షము గురిపింపుచున్నారు. కారణమేమి.

చార—కారణమా. వినుము.

గీ. ఒక్కమొక్క విభీషణుం డుండునట్లు, తులువపొలదిండికోలమును దుంపద్రెంపి
మాయచే పెక్కుసారులు మరలఁ బ్రదుకు, పంక్తికంఠుని జంపినప్పటికిసురలు.

గీ. కేరిదుందుభి మ్రోత మ్రోగింపదొరి, ఎలమిఁ బువుసోనలును గురియింపదొరి
మరలజీవించునేమొకో మాయలాడు, రావణుండను భయమున రాజపదన.

(తెరలో)

మ. ధ్వజషండంబు శరాళిఁ ద్రుంట్లువడ గృధ్రశ్రేణి సవ్యాంక మాం
సజిఘృక్షం దిరుగాడ సారథియు మూర్ఛంజేటె యాలంకకున్
నిజదోశ్శక్తి కొలందిఁ దప్రథికు మెండెంబూఁతగాఁ దోలెదై
త్యజనస్వామి రథంబు వెంట రుధిరాత్వర్థంబు లేపారఁగన్.

పురం—సఖుఁడా! రామభద్రుని పురుషకారమనన్యసదృశాకారము.

వ. గుహుఁడల క్రౌంచశైలమునకుం బిలమొక్కటి గొట్టె శంభుఁడుం
దహనము పాలుచేసెఁ బురదానవపుంచము వచింత్రుగాని యా
తహాతహా చూడ మోదశరథా! పదిమోములుద్రుంచి రావణున్
నిహతునిఁ జేసె వీరగణనీయుఁడు కాఁడొకో రాముఁడద్ది రా.

చార—(నవ్వి) దశాననుఁడు చచ్చెనని సంతోషించు వేల్పులమూఁక మనదాశరథుల
పైఁ బ్రసూనవర్షముఁ గురిపించుచున్నారు.

(తెరలో)

మ. యామికులార పొండు నిలయంబుల కోసురలార వేల్పురా
సామజరాజముం దనదు సాలకుఁ దోలుము మావటీఁడ యా
రామనునంద యుంచుఁడు సురద్రుమపుష్పములెల్ల నంతక
స్వామి భటుల్ దశాననుని వక్త్రిముఁ గట్టిరి కోటకొమ్మకున్.

చార—ఈపురందర ప్రతీహారుని వచనములచే దేవేంద్రుండును భూలోకదేవేంద్రుం
డగు దశరథమహారాజుం గూడ నదృష్టవంతులైరి. ఇంతయుద్ధముఁ జేసినను రా
ముని శరీరమాపంతయుఁ గసిగంపకున్నది.

గీ. రణరసికురాంద్రుఁ దేవతారమణులెల్లఁ, బుష్పవర్షముఁగురియఁ దమ్ముఁనిబుజంబు
మీఁదఁ గేలిడి డిగె జిగిమీర మాఁగ, ధులునుతింపఁగ రామభద్రుండు తేరు.

(అని యందఱును నిష్క్రమింతురు)

ఇది...శ్రీతిరుపతి వేంకటేశ్వర విరచితంబగు నాంధ్రబాలరామాయణ నాటకమున
నవమాంకము.

శ్రీరస్తు.

బాలరామాయణము.

దశమాంకము.



(తరువాత నేడ్చుచు లంక ప్రవేశించుచున్నది)

లంక — హా! గుర్వతతపోవిశేషపరితోషితవిరించాసనా! హా త్రిభువనైకమల్లా! దశకంఠ! హా! హేలాబందీకృతమహేంద్రా! మేఘనాద! హా సమరసంరంభ సుప్రసన్న! కుంభకర్ణ! యెచ్చట నుంటిరి. మాఱుమాటాడరేమి?

అలక — (త్వరగాఁ బ్రవేశించి ముందుఁ జూచి) ఇదిగో లంక! దశాననుఁడు కడతేఱెనని యేడ్చుచున్నది. (ఆలోచించి తనలో) ప్రభువులు దుర్గుణవంతులైనను భృత్యులయెడ నాదరము కల్గినవారైనచో గతించినపిదప వారిచే స్మరింపఁబడుదురు గదా! (ప్రకాశముగా) సఖీ! లంకా! నిఖిలవలీముఖబల బలాత్కారము విని నిఖిలనాకతలతిలకాయమానం బగునమరావతియు మర్త్యభూమండల పురీసముజ్జయిని యగునుజ్జయినియు రసాతలభోగభంగీభూతయగు భోగవతియుఁ దదనుచరం బగుసకలపురీచక్రంబును నీకుశల మరయుటకై నన్నుఁ బంపిరి. నేనును సఖీస్నేహముచే వచ్చితిని.

గీ. కూలి పోలేదుగద దివ్యకుజచయంబు, కాలి పోలేదు గద సౌధగణము పూర్వ
తెగుగద పరిఘవలయము సోలాదుకెల్లఁ, గూలలేదుగదా యేల కుందె దిపుడు.

లంక — (గద్గదస్వరముతో) సఖీ కైలాసోత్సంగవాసినీ! కుబేరపుణ్యరాశీ! దేవతానిలయా! అలకా! అన్నియును జరిగినవి. వాయుదేవునివలన నంజనాదేవియందుఁ బుట్టిన వానరుఁ డొకఁడు మకరధ్వజునకుఁ గులభవనంబును మలయ వాయువునకు విశ్రామస్థానంబును హృదయంబున కానందకరంబును నెల్లప్పుడు వసంతుని కునికిపట్టును బంచవిధకల్పద్రుమారామభరితంబును నగునశోకవనము సుకుమారకామినీకపోలకోమలంబులగు కిసలయంబుల తోడను లాటబాలనాధరోష్ఠమంజిష్ఠంబులగు పుష్పగుచ్ఛంబులతోడను గూడి బందీకృతలగు దేవతాకాంతల చరణప్రహారదోహదములయందుం దగులుకొనిన లత్తుకచిన్నెలతోఁ గూడిన వృక్షములతోఁ గూడఁ బెగలఁ బెట్టెను గదా! నేఁడు పాతాళలోకంబు వఱకు వ్యాపించి యున్న యగడ్త గుట్టుబట్టబయలై యున్నది. మా తాళజంఘునికైన దాఁ

టరాని కనకప్రాకారంబు దలఁచుకొనఁదగిన దాయెను. పాడయిపోయిన మణిభవనంబుల చొప్పు చూచిన దయలేనివానికైనను జాలిపుట్టకమానదు. హతశేషులగు రాక్షసుల కన్నీటికాలువలచే సముద్రముపొంగి లంకనుముంచుచున్నదా యనునట్లు తోఁచుచున్నది. ఇంతకంటె నెక్కుడుమాటే యట్లు జరగినబాగుండును. సమానసుఖదుఃఖ యగు చెలితో నేమని విన్నవించుకొందును. నాకుఁ గలిగిన యాపదలు తలఁచుకొనినఁ దీఱునవి కావు.

అలక — సఖి! లంకా! భీషణవిభీషణుండును ధర్మస్వభావుండును రామానుగ్రహపాత్రుండును నగువిభీషణుండు నిన్నేలువాఁడైయుండ నీకేల చింత? పూర్వవృత్తాంతములన్నియు మఱచిపొమ్ము. బాష్పబిందువులు ప్రవహింపఁజేయుట మానుము. ముదియుమ్మెత్తమొగ్గ చిగురువలె నున్నదృష్టియందలి రక్తిమను మాన్పికొనుము. మాసిన కుసుంబారంగు గుడ్డపేలికవలె నున్న యధరోష్ఠము మరల నెప్పటికాంతిని బొందింపుము. ప్రమాణాధికంబు లగు నిట్టూరుపులం దగ్గింపుము.

లంక — కుబేరనగరి చెప్పినట్లే చేయుదును.

తెరలో — గీ. ధాత్రి! వరదాని! లక్ష్మి! రుద్రాణి! దివి! సరస్వతీదేవి! సావిత్రి! రామరామ
శుద్ధికై నేఁడు వహ్నిలోఁ జొచ్చుచుండె, రండు దిక్పాలురును మీరు రామరామ

లంక — (విని) విశుద్ధికిఁ గారణమేమి?

అలక — రాక్షసగృహవాసమఁట. (ఆలోచించి నవ్వి)

గీ. రాక్షసుని యింటనున్నదీరామయనుచు, రట్టు గట్టిరిగా రామరామ కకట
కటికి చీఁకటి నలుప్రక్కఁ గవియఁగాక, యల్లజాబిల్లి యెపుడైన నల్లవడునె.

లంక — అట్లేనిఁబోయి చూతమురా.

అలక — కుబేరుని యనుగ్రహము వలన దివ్యదృష్టిచే నేనిచ్చటినుండియే చూడఁగలను.

లంక — అటులేని నాతోఁగూడఁ జెప్పుచుండుము.

అలక — ఇదిగో రాముని రాణి భగవంతుం డగు వైశ్వానరునియందు శరీరమాహుతిచేయఁదలఁచి జాలిపుట్టించు క్రేంకారములతో లకుముకివలె నేడ్చుచు నగ్నిని స్తోత్రము చేయుచున్నది. విశుద్ధికిఁ గూడఁ గారణము చెప్పుచున్నది.

లంక — ఏమని, చెప్పుము?

అలక — ఆలకింపుము.

ఉ. ఎవ్వనిచేతిలోనఁ గల దెల్లసుపర్వులతిండి చిత్తజుం
డెవ్వనిచేతనయ్యె మఱఁ డెవ్వఁడు విప్రులకుం బలంబు దా

నివ్వలి కించుకేన్ఁదల దెవ్వనిచే జలరాశి కాంతులం
దెవ్వఁడుమేటి వాని నుతియింపఁగ శక్యమె వీతిహోత్రుఁడా.

మఱియును—

గీ. చెలియు మిత్రుండు ప్రభువు దేశికుఁడు శిష్యుఁ
డందఱును నాకు రాముఁడే యౌనుగాం
నెన్నిజన్మములెత్తిన నెన్నఁడైన
నతనిఁ బతిగాఁగఁ జేయుమో హవ్యవాహ.

(లంకవంకకుఁ జూచి) పిదపటివృత్తాంతము వజ్రహృదయులైనవారు తప్పవినఁదగినది యుఁ జూడఁ దగినదియుఁ గూడఁ గాదు.

లంక—అన్నా! జనకనందిని యెంతమాటన్నది! వినినచో రావణునిభార్యల హృదయంబులు గూడఁ బగులక మానవు. గగనాంగణమునుండి వర్షములవలె బాష్పబిందువులు పడుచున్నవి. తరువాత?

అలక—తరువాత.

ఉ. ఎంతగ మండుచున్నా జ్వలనుఁ డేమియొనర్చునో సీత రాముఁడే
వింతగనుండునో భువనవీరుఁడు లక్ష్మణుఁ డేమిచేయునో
యంతయుఁ జూతమంచు జనులందఱు విస్మయమంది చూడనా
వంతయు సందులేక దివినంతటఁ గప్పెను దేవయానముల్.

తరువాత—

గీ. వహ్నిలోఁ జొచ్చుతఱిసేని వన్నెచెడని, సీతనెమ్మోముగని సురస్త్రీలు పూల
సోనఁ గురిపిరి జాలిచేఁ జూచుచుండ, వేలుపుంజెట్లకడఁ బుష్పమాలికలను
తరువాత నంతర్హితలై చూచుచున్న యరుంధతీప్రభృతులగు పతివ్రతలందఱు నిట్లనిరి.

ఉ. రావణు నింట నున్నదను రట్టుతరింపఁగఁ జొచ్చుచున్నదో
పావక! సాధ్వి సీత కులపావని నీపనుమంట చల్లనై
పోవఁగదయ్య; యెచ్చటికిఁ బోయిపవిత్రుఁడ వౌదువయ్య యీ
దేవి బిసప్రకాండ మృదుదేహముఁ గాల్చెదవేనిఁ జెప్పుమా.

లంక—అహో! దేవతలకుఁ గూడఁ సీతయందలి పక్షపాతము! అందఱును గుణముల యందాసక్తులగుదురుగాని శరీరములయందుఁ గారు.

అలక—ఆహా! పతివ్రతామయం బగుతేజమితరతేజములచేఁ దిరస్కరింపఁ దగినది కాదు. ఏలన—

గీ. శుద్ధికై లోకులందఱుఁ జూడ సీత, భర్త యెదుట నె వహ్నిలోఁ బడుచునుండ
మంచునకు మంటకును భేదమించుకేనిఁ, గానరాదుపతివ్రతాగౌరవమున.

అయ్యో! అయ్యో! ఎంతదయమాలినివాఁడో యీహుతాశనుఁడు.

గీ. అంత అగ్గింప సురలంత తొందరంగఁ, బుడమికానుపు చిచ్చులోఁ బడినయంత
మింటికెగఁ బ్రాఁకుచున్నట్టి మంటలందుఁ, గానఁబడకుండఁజేసె నీఖలుఁడు కంటె

లంక—ఈదుర్మార్గుఁడు దయలేనివారిలో మొట్టమొదటివాఁడు. ఎట్టివాఁడును గాక పోయిన మారాజుగారి యశోకవన మింతలోఁ దగులఁబెట్టునా.

అలక—సఖి! లంకా! ఇట్లు కొన్నికలకలధ్వనులు గతించిన పిదప——

గీ. పావకునికంటె హెచ్చగు భవ్యమహిమఁ
దనరు ననసూయ యిడినపూదండఁ గొనుచు
వెడలి చనుదెంచె జ్వాలనంబుఁ బుడమికాన్పు
కాలిబొట్టన వ్రేలైనఁ గనులు నిలిపి.

క. ధైర్యమున నగ్నిఁ జొచ్చిన, యార్యయగు ధరాకుమారికాపాదశిరః
పర్యంతముఁ దప్తకనక, పర్యంబగు దేహకాంతి వచ్చెందానన్.

లంక—అగ్నిదుర్మార్గుఁ డనుకొంటిమిగాని మంచివాఁడే. జనకతనయ యపవాదము తోఁ గూడ శరీరమాలిన్యమును బాపెను.

అలక—సఖి సర్వాంగ హిరణ్మయి! లంకా.

గీ. శుద్ధులగువారి కొండేల శోధకంబు, శుద్ధమగువారికేల విశుద్ధియనఁగ
వహ్ని తద్దేహలావణ్యవారిచేత, శీతమైపోయె నప్పుడా సీతయొడల.

తెరలో—

గీ. అధిగత బ్రహ్మతత్త్వుఁడై మిథిలనేలు, జనకభూపాలమౌళికే సాధ్వి బిడ్డ

లంక—ఆమెకేమి?

యగ్నిలోఁ బడి పరిశుద్ధయయ్యెనామె, రామునకు భార్య రఘువంశ రాజవధువు.

తెరలో—

ఉ. వారిధిఁ గట్టి రావణుని వర్గముతోఁ దునుమాడి వహ్నిలో
దారవిశుద్ధి గైకొని యుదారత మీఱ విభీషణాదులుం
జేర విమానమెక్కి దయచేయు నయోధ్యకు రామచంద్రుఁ డా
దారిఁ గలట్టి చందములు తద్దయు జానకితోడఁ జెప్పుచున్.

గీ. భరతునొద్దకు ముందుగాఁ బంపినారు, హనుమ నాతఁడు లంకాసురాంగనాచ

యంబు భయముం గనుంగొన నరుగుచుండె, రామపట్టాభిషేక కార్యములు జరుగు.
కావున నో ప్లవంగయూథపతులారా! గోలాంగూలసేనాధినాథులారా! అచ్ఛభల్ల
చమూపాలకులారా! మహారాజ సుగ్రీవుండు మీకందఱకు నాజ్ఞాపించుచున్నాం
డు. వేగముగ సన్నద్ధులుకండు. త్రిభువనైక మంగళకలశంబగు రామచంద్రుని
తోం గూడ నయోధ్యాపురంబునకుం బోవలయు.

అలక—సఖిలంకా! మనముకూడం బోయి రామచంద్ర పట్టాభిషేకమును సేవింపమా.

(అని నిష్క్రమించుచున్నారు)

ఇదివిష్కంభము.

(పిదప సుగ్రీవవిభీషణులును సీతాత్రిజటలును రామలక్ష్మణులును విమానమెక్కి ప్రవే
శించుచున్నారు)

రాము—(సీతవంకకుం జూచి)

చ. హరునకు మిత్రుండైన యలకాధిపునోంచి హరించె రావణా
సురుండిది వానిచావున యశోధనుండైన విభీషణుండు వె
చ్చెర మనకిచ్చె దీనిం గయిసేయుము పుష్పకరాజసుం దలో
దరి మది మోద ముప్పతిల దండము పెట్టుము ముందు దీనికిన్.

సీత—(నమస్కరించుచున్నది)

రాము—(వెనుకకుం దిరిగి చూచి)

చ. రవికిరణంబు లేనగరి రాజిలు చంద్రిక వాడకుండ వే
సవ దశకంఠుభీతినదిగో నది చూపుము వ్రేలిచాయం బం
క్తికవనుం డేలులంక ముఖనీరజమించుక త్రిప్పిచూడు మా
వివరముగుండ దీనికి విభీషణుండే యిక రాజు కోమలీ.

సీత—(చూచి) మున్ను గరుత్మంతుండు మేరువునుండి తెచ్చిన పెద్దనేరేడుచెట్టుకొమ్మ
నుండి పుట్టినదందురీ లంకాపురమేనా.

రాము—జానకీ! ఔను. పురాణవిదు లట్లు చెప్పుచున్నారు. ఎదుటికి వ్రేలు చూపి

చ. వ్రణములనుండి నెత్తురు లవారణం గాఱ మహాస్త్రసాయకో
ల్బణసరణిం గచాకచి తలాతలిగాం గపిసేనతో రణాం
గణమున దైత్యసైనికులు గాటము పోరిరి నాండు చూడు మీ
రణభువియందమున్ మనము రంజిలం గేతకపత్త్రలోచనీ.

(మఱి యొకవైపు చూపించుచు)

ఉ. ఘనశిలాశంబులఁ గట్టితిచ్చట మముం బద్మాక్షి యిచ్చోట ల
క్ష్మణుడన్ మూర్ఛిల వారికై హనుమయున్ సంజీవినిం దెచ్చె ల
క్ష్మణుఁ డిచ్చోటనె యింద్రజిత్తునకు స్వర్గప్రాప్తి చేకూర్చె రా
వణు కంఠంబులు ద్రుంచె నొక్కెడ డిపటం బాకారి యగ్గింపఁగన్.

సీత—(నవ్వుచు) ఆరావణుని దున్మినవా రెవరో యార్యపుత్రు లెఱుఁగుదురు.

రాము—(సిగ్గుపడుచున్నాఁడు)

(అందఱును జెలుఁ నవ్వునవ్వుదురు)

సుగ్రీ—(జనకరాజనందని వంకకుం జూచి యుద్ధభూమిఁ జూపించుచు)

మ. జననీ చూడుము కుంభకర్ణుఁ డితఁడే చంపంబునం గూలె నీ
తని మొండెంబిది యొండు సేతువు గతిం దార్కొన్న నేవార్ధి నీ
తని ముక్కుం జెఱఁగోయఁగా నపదలై తత్ప్రక్కముల్ పాఱఁగాఁ
గని గాఢంబుగ నవ్విరెల్ల సురలాకాశంబునన్ భీతులై.

సీత—ఆర్యపుత్రునిచే దేవతలుగూడ ప్రహసనకృత్యము చేయింపఁబడిరి.

రాము—(కొంచెము నవ్వి పుష్పకముం జూచి) ఓహో విమానరాజమా! భూమి పైపై
ని నడచుట మాని కొంచెము మీఁదికి జనుము. దూరమునందున్న దివ్యక్షేత్రములను
జానకి చూచుట యందభిలాష పడుచున్నది.

గీ. పుష్పకము మీఁది కెగఁబ్రాఁకి పోవుకొలఁది, నిడివిగా విస్తరించువార్ధిసలిలచేత
మ్రింగఁబడ్డది వోలెనీ మేదినీవ, లయము గన్పట్టుచున్న దాదియుము కలికి.

(సీత వంకకుం జూచి) మైథిలీ! సురచారణ విద్యాధర కిన్నర సంకులంబగు గగనం
బుందిలకింపుము.

విద్యాధరుఁ డొకఁడు—(ప్రవేశించి) దేవేంద్రుని యానతిం జేసి రత్నశేఖరుఁడను వి
ద్యాధరకుమారుఁడు దేవరవారి దివ్యచారిత్రమును బ్రకటించుచున్నాఁడు.

రాము—ఏమీ! దేవేంద్రునికి నాయందుం గల మహానుగ్రహము.

రత్న—(జానకిం జూచి) అమ్మా! జానకీ! యిటు చూడుము.

చ. జలనిధి గట్టిరంచు మది జంకక రావణుఁ డేమి కోసమై
తల లిరువైను ద్రుంపఁబడు దాఁక రణంబొనరించె నట్టిదీ
లపనయొయార మెట్టిదొ విలాసము లెట్టివొ యంచు నిన్నుఁ బ్రా
ణులు బొమముళ్ళపై నిడి కనుంగొనుచుండిరి దేవదంతుల్.

సీత—(ప్రక్కకుఁ దిరిగి తనలో)

చ. వెలఁదుల నర్మవాక్యములు వీనులకింపగునట్లు వించు ని
శ్చలితపయోదఖండములు చాటున గోపలలోపలం బలెన్
వెలఁదులతోడి కూడికల వింట యథేచ్ఛము గాఁ జరించు వే
ల్పుల యనురాగముంగనిన లోకుల కుబ్బు ఘటించు టబ్రమే.

రాము—ప్రియురాలా! పుడమి కాన్పు. దట్టముగనున్న మేఘవ్యూహమును గూడ రెంకు తట్లుగం జీల్చుచు నీపుష్పకమెంత వేగముగాఁ బోవుచున్నదో చూడుము.

గీ. మత్తదంతి యటంచు నెమ్మదిఁదలంచి, వారిదము మీఁదఁ బువుదండనై చితీవు
దాననోమత్తకాశిని దానికిపుడు, మెఱుఁగుతోఁ గూడికొనినట్టి మెఱుఁగువచ్చె

గీ. కేళి మెయిఁ బుష్పకపుఁగిటికీలనుండి, హారములు నీవునైవనో యంబుజాక్షి
ప్రతియొనర్పఁగవోలె ధారాధరంబు, లుదక ధారలుకురియుచునుండెఁగనుము.

సీత—ఆర్యపుత్ర! పూర్వపశ్చిమసముద్రములనడుమఁబుడమికింగొలపాడమువోలెఁ జెల్లనై యుత్తర దిక్కంతయు వైశాల్యముచే నాక్రమించియున్న దీనిపేరేమి?

రత్న—అమ్మా. వైదేహి. దీన్నికై యార్యపుత్రుననడుగనేల. ఈమీఁపాదదాసుఁడు సిద్ధముగా నున్నాఁడు. దీనిపేరు హిమవత్పర్వతమందురు.

సీత—ఇదియేనా సమస్తదేవతలచే నమస్కరింపఁబడు నీశ్వరుని చరణారవిందముల ప్రతిబింబములచేఁ జిహ్నితంబులయి గంగాప్రవాహపవిత్రితంబులగు నితంబములతోడను గజాననుని దంతప్రహారములచేఁ జూర్ణితంబులగు చఱియలతోడను ముక్కంటి తత్తడిడెక్కతాకులచే నలిగిననేలతోడను సప్తర్షులచేఁ బూజకయి యుపయోగింపబడు పువ్వులచే నివ్వటిల్లు కల్పవృక్షములతోడను గౌరీదేవికిఁ దండ్రియని చెప్పఁబడు పర్వతము?

రత్న—ఔను. ఆపర్వతరాజమే యిది.

చ. హరునకు మామగారు గిరులన్నిటికిం బతి మేనకా
మనోహరుఁడు గజాననుం గనినయమ్మకుఁ దండ్రియు వేయునేల ని
న్నవ్వరి పరిభాగ్యముందినుచు వాసిగ స్వాశ్రమభూములం జరిం
తురు మునులిందు దివ్యులయి తోయజబాణుని యాజ్ఞచొప్పనన్.

సీత—ఆర్యపుత్ర. హరుఁ డీపర్వతమందే కాదా యర్ధనారీశ్వరుఁ డైనాఁడు.

రత్న—ఔను. ఓవసుంధరాపుత్రి!

చ. పరిణయమాడి మేనిసగపాలొసఁగెంగిరికన్య కిందు శం
కరుఁడు మహానురాగమున గౌరియుఁ గైకొనె వేల్పులఁ దలుకీ

ఉ. వాసుకిఁ ద్రాడుఁ జేసి సురవైరుల వేల్పులఁ ద్రచ్చువారిఁ గాఁ
జేసి పయఃపయోధికలశిం గిరియొక్కటి పెద్దకవ్వముం
జేసి మథించె వెన్నుఁ డని చెప్పుదు రంతియ కాని చూడలే
దో సతి యల్లమందర శిలోచ్చయమే యిది వేడ్కఁ జూడుమా.

(రాముని వంకం జూచి) దేవా! శత్రువులపై విషము గ్రుమ్మరించు నదియు మిత్రుల పయి నమృతము చిలికించు నదియు నగు నీకందోయి నిందుఁ బఱపి చూడుము.

గీ. పాలమున్నీరు దీనిలోపలనె సుధయు, శశియు మొదలుగ రత్నము ల్సంభవించె
నిందువోడమిన సురతరులిడిన పూల, సరముచే లక్ష్మి వెన్ను నిచ్చట వరించె.

రామచంద్ర యీవైపునఁ గూడఁ గనఁబడుచున్న దానిం జూడుము—

గీ. పగలు రాతిరి యని వేఱుపఱుపఁ దరణి, దేని చుట్టును నిత్యంబుఁ దిరుగుచుండు
నా కనక శైలమిదియె పాకారిసురలఁ, గలసి క్రీడించు దీని మేఖలలయందు.

రాము—ఓహో పుష్పకరాజమా! యింతకంటెను గొంచెము పైకిఁ బొమ్ము. వీరింద ఱు దివ్యక్షేత్రపర్యవలోకనకుతూహలంబున నింకను దృష్టి పడకున్నారు.

(అందఱును విమానవేగమును నటించుచున్నారు)

సీత—మొగిలిపూవు పుప్పొడివలెం బర్వుచున్న సారపుంజమువలె ముక్తాఫల విశదచ్ఛాయ వలె నానందము గల్గఁ జేయుచున్నది. ఇట్టి వెన్నెల యెందుండి వచ్చుచున్నది?

రాము—చంద్రలోకసమీపమునకు వచ్చినామని తోఁచుచున్నది.

రత్న—ఔను. మారీచమారకుండు సెలవిచ్చినట్లె.

ఉ. చందనపంకలిప్తమగు చందము నింగికిఁ గల్గఁ జేయునీ
యింమని జూడుమా సురలయేనికదంతపు ముక్కపోల్కిగాఁ
జందనగంధులెల్ల మరుజాబులు వేడ్కఁ బఠింప దీపమై
యింపుదయించుచుండె ఘృణులింపగు మత్తెపుఁ గోవలట్లుగన్.

(సీతవంకకుఁ జూచి)

చ. పొలఁతుల మోముతోడ సరిపోల్పఁగఁ జాలినవాని దాక్షిణా
త్యల మృదుదంతకాంతులకు దాపగు కాంతులవానిఁ జూడుమో
లలనరొ పార్వతీపతి విలాసశిరోమణిఁ గామతంత్రదీ
క్షలకుఁ గురుస్మృగాంకుని వికత్తజనవంశ్యుల కెల్లఁ జుట్టమున్.

(రాముని వంకకుఁ జూచి) దేవా! ఇంతకుఁ బైని భూమి లస్మాదృశులు పోఁదగినవి కావు. అందు బ్రహ్మలోకమున్నదని వింటిమి. అచ్చట బ్రహ్మర్షి పరివారముతోఁ

గూడి పరమేష్ఠి గరిష్ఠంబగు తపోనిష్ఠతో నుండునఁట.

రాము—(చమత్కారముగా)

చ. హరిధరియించె బొమ్మనఁ బ్రియం దనమేనిసగంబొసంగె శం
కరుఁడును భార్యకంచు మదిఁ గన్గొని పిన్నటనాఁటనుండి యీ
కరణిసరోజసంభవుఁడు కామినికిం దనమేన నైక్యము
బొరయఁగఁ జేయఁగాఁ దలఁచి బిట్టుతపంబొనరించుచుండెడిన్.

(అందఱును నవ్వుదురు)

సీత—గగనాంగణపుష్పమగు నోపుష్పకమా దయయుంచి మరల నంబురాశితీరంబున కుం దిగుము. జలనిధియానపాత్రంబును నార్యపుత్రప్రతాపప్రథమమార్గంబునగు సేతుబంధము చూడవలయు నని యున్నది.

రత్న—దేవా! రామభద్ర నీకుజయమగు. నేను బోవుచున్నాను.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

త్రిజట—(సీతవంకఁగనుంగొని) వరుణదేవునియింటి మోసలయంచలి నీలమణికుట్టిమంబువలెఁ బాతాళతిమిరచక్రవాళంబునకు నిర్గమనమార్గంబునుంబోలె భువనమహామహీరుహంబునకు కాలవాలంబురీతి దిశావిలాసినులకు గోష్ఠీస్థానముపగిది గగనాభోగంబునకు నద్దనుచాయ నున్న యీమహోదధిని బ్రియసఖి చేరలఁగొల్వఁజాలు నేత్రంబులచే విలోకించుఁగాత.

లక్ష్మ—వధూనికా!

గీ. త్రవ్వె సగరుండు గంగయం పరుణినొసఁగె
ముదమున భగీరథుండు రాముండు కట్టె
మామలయు భర్తాదియు దివ్యమహిమయైన
సాగరం బిది చూడుమో చంద్రవదన.

సీత—లక్ష్మీలతాకందలికి మొదటిదుంపయు హరచూడాచంద్రున కుపయాచలంబును నైరావణంబునకుఁ గట్టుకట్టయుఁ బీయూషంబునకుఁ గలశంబు నగు భగవంతుఁడగు నుదన్వంతునకు నమస్కరించెదను.

రాము—చ. అనయముఁ దీపిబువ్వ తినునట్టి సుపర్వులకున్న నిత్యయౌ
వనము వెలంది మిన్నలకు వారుణిచేయు వికారచేష్టలున్
బ్రణయపుటల్కఁ బాపి పతిపై యనురాగము పుట్టఁ జేయు నం
దనని గనుఁగొన్న నంబునిధియౌ దోయధి సొంపము లేటతెల్లనా.

వసుసగ్రమొక్కు మండఁ బిసపం బసవాముకరంబునం బగా
పరమున నొండుకేల వడిఁదాళము వేయుచు నవ్వెఁ బక్కవన్.

రాము——ఈనీహారగిరీంద్రము సర్వాద్భుతనిధానమని వేఱె చెప్పవలయునా!

రత్న——దేవరవారు మంచిమాట సెలవిచ్చిరి.

చ. గిరిసుత పెండ్లి యిచ్చటభగీరథపుత్రిక పుట్టువుం గజా
సురపతిచావు నిచ్చట నజుండొక శీర్షముఁ బాసె నిచ్చటం
దురగముఖుల్ వెలందులకలతోఁ దమపిన్నటి చాఁటి పార్వతీ
పరు చరితంబుఁ జెప్పుదురు బాపురె యీగిరి నెన్నశక్యమే.

సీత——ఈహిమవత్పర్వతమందే చంద్రశేఖరుఁడు మకరధ్వజునిం దగులబెట్టెనని మాపె
ద్దలు చెప్పుచుందురు. అదియెచ్చటనో.

రత్న——మరకతమణిమరీచినిచయంబుచే నిర్మింపఁబడినదియుంబోలె గిరీశకంఠనీలకాం
తులచేఁ గప్పఁబడ్డదివోలె ననూరుసారథిరథతురంగమరోమపఙ్క్తులచేఁ బరికల్పితమై
నదానిరీతి శితికంఠకంఠచ్ఛవిచే రచియింపఁబడ్డదివోలె నున్న యీయాశ్రమమే
యీశ్వరుని యాశ్రమము.

ఉ. ఇదియె సుందరి దేవదారువనమిం దీశానవుం డుండఁగా
మనమందించుకలావతంసుని పయిం బాణంబు సంధించి యా
మదనుం డాలయినాఁడు తన్నయనభూవైశ్వానరజ్వాలచే
నెచటం బార్వతిఁ జూచెఁ బ్రోవుమని దేవేంద్రాదు లర్థింపఁగన్.

సీత——పరమేశ్వరుని శరీరమందుం బ్రయోగించి బాణతైక్ష్ణ్యంబుఁ బరీక్షించిన యీమక
రధ్వజుని యాశ్రమ మెక్కడనున్నది?

రత్న——చ. ఇదిమదనాశ్రమంబు రతియే మమి యిచ్చటి చెట్లు పెంచె నీ
మదకలకూజితాండజ సమాజము నాయమపెంచె సర్వదా
యిదిరసరాజ సంభరిత మిందువసంతులు నిందునుండు రి
ప్పదమున నుండు నెల్లప్పుడుఁ బంచనురాగము గూడ జానకీ.

సీత——(సంతోషముతో) పుంజీకృతం బగు నార్యపుత్రుని కీర్తిరాశి ననుసరించి ప్రోగ
గు ముక్కంటి యట్టహాసమనఁ బ్రళయాగ్నిచేఁ దోడుకొనిన పాలసముద్రమనఁ
బ్రకాశించు నీకొండపేరేమి?

రాము——రుద్రనివాసం బగు కైలాసం బనికొనియెదము.

రత్న——తాటకాతాడనులగు దేవరవారు సెలవిచ్చినట్లే——

మ. ఇది కైలాసము వెండికొండ యుమతో నిందే గిరీశుండు స
మ్మద మొప్పారఁ గుబేరునందుఁ గలప్రేమం గాపురం బుండు న
న్న దశాస్యుండు భుజావలేపమునఁ గన్నుంగాన కీయద్రి నే
కపలించెం గనుపట్టు నిప్పటికిఁ బ్రక్కం దన్నఖచ్ఛేదముల్.

ఈకైలాసపర్వతమునందే యొకపట్టనము గలదు. (అని చూపించుచు)

ఉ. ఇది యలకాపురం బినికి యుండెపుడా హరు సంగడీని కి
యది వెదవింటి చెయ్యులకు నాకరు మేల బహూకృత్త లుత్పన
ప్రపలగుచుండు రిందు పళవర్తి డు ఇచ్చిననాఁట నుండియు
న్నరుల నిండ్లలోన మొగసాలల వీథులఁ గాంత లందఱున్.

రాము—(ముందుఁ జూచి) పర్వతటాకంబులను మించి సముద్రంబువలెఁ బ్రకాశించు చున్న యీచెఱువు పేరేమో?

రత్న—కలహంసలకుత్పత్తిభవనంబును గనకారవిందంబుల కాకరంబును దేవదేవుని కు విలాసదీర్ఘికయు గజాననుండు డిగికల మిటచేతఁ బంకిలంబై తరంగంబులఁ బా సినదియు గగనమున సంచరించుచంద్రునియందలి లేడిచేఁ ద్రాగఁబడు జలబిందువు లు కలదియుఁ దీరంబున గూళ్ళువెట్టిన కుమారుని మయూరంబుచేత మెడసాచి వీ క్షింపఁబడునదియుఁ గరిమకరగ్రాహాక్రమణ భయంబునం జేసి యైరావతంబుచేత సేవింపఁబడు శాద్వలోపకంఠము గలదియునై తీరంబున హరవృషభంబును దేవకా రువనాంతరంబున నాదివరాహంబును సలిలగర్భంబున నాదికమామత్స్యంబులును గలిగి మూఁడుకాలములయందు నరుంధతిచేఁ గోయఁబడు పత్త్రపుష్పములచేఁ బవి త్రితంబులగు కమలినీలతలచే మానసంబునకు సంతోషంబు ముప్పిరిగొనఁ జేయు మానససరోవరము. (సీతసంకేతంబుఁ జూచి)

ఉ. రమణిరో చూడు మానససర స్సిది పార్వతి దీనిలోని ప
ద్మములను గోసి యీశ్వరుపదంబులఁ బూజయొనర్చు గంగ ని
ర్గమమిట నీశ్వరోక్ష ఘుటఘుట్టన పూతములైన దీనినీ
ళ్ళనలము లంచు సప్తఋషులాపటఁ గొందురు పర్వవేళలన్.

సీత—రత్నశేఖరా! ఎల్లప్పుడు ముదిమిలేని వృక్షములచేఁ బ్రకాశించు నితంబంబులును మార్తాండుని రథచక్రంబునకుం దగులుకొను శిఖరంబులును గల యీపర్వతము పేరేమి?

రత్న—జానకీ జనకరాజనందనీ!

గండోలకుపైన చందనాగములకంశ, నారికేలరసంబుపానంబునకును

రాము—(ముందుఁజూచి) సుందరీ భూమినందనీ! యీప్రక్కకుం జూచి దృష్టిపా
రణముగావించుకొనుము.

శా. దంతోలూఖలులు కందభక్షకులు పత్రప్రాశనుల్ఫేనపు
ల్ప్రాంతస్వాంతులు నం గుటీచకులునుం దత్కాలపక్వాశనున్
చెంతంగ్రాలఁగఁ బీతవారిధితపస్విశ్రేష్ఠుఁ డీపర్వత
ప్రాంతంబందున నుండె భార్యయగు లోపాముద్ర సేవింపఁగన్.

(చేయెత్తి)

క. పొగద్రాగుమునీశునిని, స్థగఁ దగు మొఱరించుచుండె సప్తాశ్వనియం
తెగుఁజూపునిలిపినీవా, గగనముపైఁ జనదు పుష్పకము నీడయగున్.

(శాంతము దూరము నడిపించి) ఓదేవయానరాజమా!

గీ. శివునిమందిర మిది ప్రదక్షిణముగాఁగఁ, బోయి క్షణమాత్ర మందు నిల్వవుము పెంగ్రు
లచటనున్నారు వారిపాదాబ్జములకు, వందనము సేయుగతి సుంత వంగిపొమ్ము.

సీత—ఆర్యపుత్ర! హుతవహునియందు హోమము చేయువారును పుణ్యశ్లోకులకథ
లు వివరించువారును వేదంబులు చదువుకొనువారును ధర్మశాస్త్రంబు లుపదేశిం
చువారును సమామాధిగ్రంథములం జూపించువారును నతిథిసత్కారంబులను సేవించువారును
నై యీపర్ణశాలాంతరమునయున్న జటాధారులం జూచి నస్మత్పృథులకుఁ గూడ సం
సారగ్రంథి విడిపోవుచున్నది.

రాము—ఒనర్చిన నిట్టి తపమే యొనర్పవలయును. (ముందుఁ జూచి)

మ. సుమము ల్బ్రాజకుఁ బూచె నీలతిక లిచ్చోవీరికై వ్యోమమా
ర్గమునం గోణము లాన్నవిరి న్మృగగ్రాసంబుచే వీరు న్ప్ర
క్షములం బిక్షము లెత్తు మండిరి ఫలేచ్ఛాశ్వీయ కంచుండి రా
చమనార్థంబుగ రిక్తపాత్రల మృగానాంతంబులన్ పీరొగన్.

(అంతటనుగాంచి) తరుణీ యీకుంభిస్తంభవురి యాశ్రమవృక్షములం జూచి నేత్రపార
ణము గావించుకొనుము.

గీ. చదివిచదివి శిష్యులు విశ్రాంతిఁ జెంద, నిత్యమును లోపాముద్ర నీరువోయ
వృద్ధిచెందిన యిచ్చటివృక్షచయము, తప్పకతిథులకై సద్వనా ఫలించు.

అత్మ్ర—ఈభూములన్నియుఁ దపస్విసంకరములే.

రాము—ఓ విమానరాజమా! ఎచ్చటనే నొకచోట నిలువుము. నేనగ్నిమారుతసంభ

పుంపగు ముని నొకసారి చూచి వచ్చెదను.

(అందఱును విమానమును దిగుచున్నారు)

సుగ్రీ—
విభీ — } దేవా! స్వరపదము. ఈ మైత్రావరుణుండు ముల్లువెలఁగ చెట్టుక్రింద భగవతి యగులోపాముద్రతోఁ గూడ మనల నెదురు చూచుచున్నాఁడు.

(పిదప అగస్త్యుఁడును లోపాముద్రయుఁ బ్రవేశించుచున్నారు)

అగ—భగవతి! ధర్మతనయా! లోపాముద్ర!

గీ ప్రేమమయులయి త్రిదశు లర్చింపనార్త్రి, గట్టి రాత్రించరుల నెల్లఁ గసిమసంగి తరుణితోడ వైమానికత్వంబుఁగొనఁగఁ, గాంచితిమి నేఁడు సంపూర్ణ కాము రాము.

రాము—(సమీపించి) రెండుకాళ్ళుపట్టుకొని—

గీ. తెల్లుపూవులఁబోలు శరీరకాంతి, కలుగు మునిచంద్ర పావకానిలకుమార కుంభసంభవ భాస్కరకులుఁడు రాము, ప్రణతి కైకొమ్ము మిత్రావరుణకుమార.

(అందఱును నమస్కరించుచున్నారు)

అగ—గీ. చేవ నిన్నెఱి యాశీర్వదించువాఁడఁ, జల్పితివి ముజ్జగంబు నిష్కంటకమ్ముఁ జేయవలసిన దొకటి యాశీర్వదింతుఁ, గొడుకులిర్వురిఁ గనుఁగాతఁబుడమికాన్పు.

రాము—రఘువంశము మిగుల ననుగ్రహింపఁ బడినది.

లోపా—గీ. రార జానకిసి యొద్దకు రామచంద్ర, శిరము మూర్కొని నేను నాశీర్వదింతు నాయనా దశకంఠు బాణంబులెట్లు, నైచితివి వానితలలెట్లు చదిపితీవు!

రాము—(సిగ్గుపడుచు) తల్లీ! లోపాముద్ర మహానుభావురాలవైనను స్త్రీస్వభావసులభంబుగ మాటలాడుచున్నావు.

లోపా—(రాముని తల మూర్కొని)

గీ. అనకట్టకునై కొండలన్ని త్రవ్వి, తనువు నీయత్త కోపగించినదొ యేమొ నాల్గువారిధు లాచమనంబుఁ జేసి, నట్టి మావారితోఁ జెప్పవైతి కట్టి

అగ—ఓ సుతపస్విని! లోపాముద్ర! వసిష్ఠుఁ డుంచిన రాజ్యాభిషేకముహూర్తము సమీపించినది. కావున రామునకు సెలవిమ్ము.

లోపా—వత్స రామభద్ర! సగరభగీరథులను మఱపించి రాజ్యమేలుము.

(అందఱును లేచి విమాన మెక్కుట యభినయించుచున్నారు)

సీత—పుణ్యవశమున నేఁటికి మాయమ్మను జూచితిని (అని భూమివంకఁ జూచుచున్నది)

రాము—భూమిమాత్రమే కాదు. అంతఃప్రవిష్టదేశములోనికి వచ్చితిమి.

ఉ. ఆకులు పోకలుం గపుర మారని ముస్తలు నేలకాయలున్.

లక్ష్మ — చ. అమృతములిచ్చియు న్విధుఁడు నప్సరసల్మదిరారసంబు జ
న్మము గనె నెందు వహ్నియును నుండు యదీయపయస్సమిష్టలన్
బ్రమదము మీఱ నాజలధిభర్త యనుజ్ఞవహించె సేతుబం
ధమను మిషంబునం గిరులు తజ్జలపీఠికఁ దేలియాడఁగన్.

సుగ్రీ — దేవీ! భగవంతుండగు భాగీరథీవల్లభుని మహిమము త్రిభువనజయపతాకమగుచున్నది చూడుము—

ఉ. కాంతల మేలుబంతి యగు గౌరికిఁ దమ్ముఁడు మంచుఁగొండకు
న్సంతతియైనపర్వతము శక్రుఁడు ఱెక్కలుద్రుంచునంచు లో
నెంతయు భీతచిత్తమయి యీజలరాశి మహోదరంబునన్
సంతసమొంద డాఁగెను రసాతల పంకమునందు మైథిలీ.

విభీ — చ. గజముఖుఁ డీసరస్వదుదకంబుల స్నానము చేయ దానగం
ధజమగు నీసుచేత జలజంతులు పైకొన నేకదంతుఁ డుం
గజిబిజిగాఁగఁ దద్భటులు కట్టిమోఁదుచుఁ బట్టి తెచ్చియు
క్కజముగ శంభునొద్దనిడఁగా విడిపించునతండు ప్రేముడిన్.

సీత — (తిర్యగ్గమనమభినయించుచు) అఖండితాఖండలకోదండమండలప్రతిరూపంబగు నీమండలము పేరేమిరో ?

విభీ — చ. సువతులకెందు మౌక్తికపుసొంపులు పెక్కు లభించు దేనిలో
నిది మణిభూమియైన యవనీధరరాజము కాంతలందు సొం
పుదొలకు నెచ్చటం గరికి పోఁచలవంటిది దానిఁ జూడుమా
యుదధి యగడ్తగాఁ జెలఁగుచున్నది సింహళదేశమంగనా.

మఱియును—

గీ. అమృతము లభించు జనులవాక్యములయందు, రత్నములు పుట్టుచుండు పర్వతములందు
ముత్యములు గల్గుచుండు సముద్రమందు, ద్వీపముల సింహళముఁబోలు దీవిగలదె.

సీత — భగవంతుండగు నగస్త్యమహాముని యీరోహణపర్వతము చెంత నేగదా యున్నది.

రామ — రోహణపర్వతము చెంతనున్న యిది లోపాముద్రాభర్తయగు నమ్మహానుభావుని యాశ్రమము. ఆయ్యనఘుధర్మాశ్రమపథము ముందుఁ గనఁబడఁగలదు.

సుగ్రీ — దేవా రఘుకులతిలక! ఇంతలోనె—

గీ. ముత్యములు పుట్టుచుండు భూములను దాఁటి, వచ్చినారము కాటుకవంటి నలుపు
గలిగి సాంద్రతమాలవృక్షములచేత, దిగ్విభాగంబు తెలియని దేశమునకు.

రాము—(సీతవంకఁ జూచి)

గీ. ఋశ్యకెల్లను మాల్యమై వెదురుపొదలు, దట్టమగునిది మాల్యవంతంబు తరుణి
కనులుమూయుచుఁ జెఱచుచుఁ గలఁతనిద్ర, నీఁగుమందు మతంగమునీంద్రుఁ డిందు.

సీత—ఇచ్చటనేగదా మీరువర్షాకాలమందు నివసించినది?

రాము—ఔను. వైదేహి.

ఉ. చీకటిచెట్లవంశ వికసించిన మల్లెలు నిండ హంసలం
దాఁకనెయుండఁ గేకులమనంబులు పండ వెదుళ్ళమొల్కలుం
బ్రాఁకుచు నాల్గువంకల నగణ్యము నిండఁగ నేగుదెంచెనే
మీకడ నుండ వర్షఋతువింతిరో దిక్కులు గానకుండఁగన్.

(ముందుకుఁ జూపించుచు)

గీ. ఈమయూరకుమారుఁ డోయింతి కొంత, చఱియలోనుండి మెడయెత్తి సఖియుఁ దాను
దాండవంబొనరించుచునుండెఁ జూడు, మనుపమస్నేహమయముగ మసలఁగనుచు.

సీత—ఓమయూరపుత్రికా యిటు రమ్ము. ఎగిరి యీవిమానశిఖరంబుపై కెక్కుము.

రాము—ఈజానకి యతిసుప్రసన్నురాలు గదా!

సుగ్రీ—(సీతవంకఁ జూచి)

గీ. తమలపుందీవగమి పూగతరులనిండ, మిరియపుందీఁగ లెల్లెడ మెఱయఁ గామ
లయగిరీంద్రంబుతనరు నేలాలతాలి, కదలిపైఁ బ్రాఁకఁ జందనాగముల వీఁక.

సీత—కామమిథునంబునకు విచారకారణంబును గామినీమానగ్రంథి విప్పఁగలనేర్పుగ
లదియు నగు మలయవాయువు విసరుచున్నది.

రాము—దేవి! బాగుగఁ దెలిసికొంటివి.

ఉ. ఉయ్యెలలందుఁ గామినుల నూచుచు నెజ్జల యొద్దనున్న రా
జియ్యలమేనిచెమ్మటల సేదలడంచుచుఁ దీఁగల్కలం
దొయ్యనఁ జూలు నిల్పుచు రతోత్సవఖేదము వాపుచుండు నీ
పయ్యెరలీగిరీశ్వరముపైని జనించినవేతలోపరీ.

ఇంతియకాదు. మఱియు నిటుఁ జూడుము.

గీ. కాంచురత్నంబులను మౌక్తికములనను చుఁ, గడలిఁజేవేయుఖండెల్ల గౌరవమునఁ
వనరునది తామ్రపర్ణి యోతలిరుబోఁడి, యీగిరీంద్రము చఱియలం దేజనించెఁ

ఈపర్వతమునకు సౌభాగ్యకారణమిది యొక్కటియే కాదు.

గీ. తామ్రపర్ణి జనించె ముక్తాఫలములు, కనికిప ట్టగునదియాను టుండె నిందుఁ

జోక యొనర్చు వీడియము సొంపును గల్గిన యట్టిదేశ మిం
దే కుసుమాయుధుండు వసియించును గేళిగృహంబు గాఁజెవిం
దాఁకెడు నీదు నేత్రముల దైర్ఘ్యము సార్థము గాఁగఁ జూడుమా.

మఱియును—

గీ. కులుకుఁ గ్రీఁగంటిచూపులే ములికిగములు, గాఁగముక్కంటి నైనను గాసిపెట్టు
ద్రవిడకాంతల బొమముడి దర్పకునకుఁ, గాముకులనోంచు రెండవకార్ముకంబు.

సుగ్రీ—(దక్షిణపువైపుఁ జూపించుచు) దేవా సప్తగోదావరతీరంబున నున్న భగవం
తుం డగు భీమేశ్వరస్వామికి నమస్కరింపుము.

రాము—(చేతులు జోడించి)

గీ. ప్రణతి యొనరింతు మేటి సర్పములచేతఁ, జుట్టుకోఁబడి పెంపొందె నట్టి ధవళ
పలితకాయంబు జడలను పల్లవములు, గలుగు హరిచందనక్ష్మాజమునకు.

(అంతయును నమస్కరించుచున్నారు)

రాము—చ. అనుదిన మెందుఁ జేర్మిఁ ద్రివిధాభిధయాంబుల ముద్దులొల్కు వా
మనయన లెల్లఁ గేలి మెయి మన్మథనాటక మాడుచుండ్రు మం
తనమునఁ జూడుమా తెలుఁగునాఁడిది గౌతమి యేడుపాయలై
వనధిలోపలం గలసె భామిని నీకుడికంటి చాయలన్.

మఱియును—

గీ. హరుని సెగకంటిచే దగ్ధమైన పంచ, శరుని బ్రదికింప జాలు నోషధులు సూవె
తెలుఁగునాఁటి నెలంతలకులుకుఁ జూపు, లమలశారదపూర్ణహిమాంశువదన.

విభీ—ఉభయతటములయందును దట్టముగఁ గొబ్బరిచెట్లును బోఁకచెట్లు నలమికొనియున్న యీ ఘనసీలలలామమే కావేరి.

రాము—దేవీ! కదలిదేవేరి యగు నీ కావేరికి నమస్కరింపుము.

శా. కావేరీనది, వేణియై పుడమి సింగారించెఁ దాంబూలపుం
దీవల్ప్రాఁకిన పోఁకమ్రానగమి నిర్దేశించె నాశ్లేషవి
ద్యావైశద్యము ప్రాచికిన్మురళిఁ గర్ణాటీనితంబావిలం
బై విస్తారితదీయ నాభికుహాలం దావర్తితంబై సఖీ.

మఱియును—

గీ. [illegible] గుబ్బచందోయి లలితశంఖున, భాగములు గల్గు కర్ణాటవామనయన
లెదట వృష్టిఁ బ్రయోగింతు రచటికేగుఁ, గుంటవింటిసజీరు ముందుఁ బరువెత్తి.

సుగ్రీ—భరతాగ్రజ! ఇదిగో మహారాష్ట్రదేశము.

రాము—(చూచి ఆనందించుచు సీతవంకఁ జూచి)

చ. త్రిదివంబేఁగ మంచిదారి నిగమశ్రీ సప్తమాంగంబు నై
తృణఖండంబునకంటె స్వాదువు సువాచారూపనేత్రంబు స
త్కవి కావ్యంబు రచించు నెందు రసవత్కాంతంబు మాసర్గ నై
భవయుక్తంబుగ దీనినామము విదర్భంబంద్రు సుభ్రూమణీ.

మఱియును—

గీ. సురతసౌభాగ్యవిద్యల సొగసు లెఱిఁగి, నట్టి కుంతలకాంతలకందఱును
నిరతము చమత్కారంబులు నేర్చుకొనఁగ, శిష్యుఁడై కింకరుండగుఁ జిత్తభవుఁడు.

సీత—ఈదేశమందేకదా యస్మత్పురాణశ్వశురపత్నియగు నిందుమతీదేవి జన్మించినది?

త్రిజ—వింధ్యమహీధరంబునం బుట్టి యీదిక్కుగాఁ బ్రవహించుచున్న యీనది పేరేమో?

సీత—నర్మదానది.

త్రిజ—ఎన్నాళ్ళకుఁ జూచితి నీనర్మదానదిని!

సీత—ఆర్య సుమంత్రుండు మమ్మటవికిఁ బంపి యిచ్చటినుండియే మరలిపోయినాఁడు.

రాము—(ప్రక్కకుఁ దిరిగి సీతతో)

గీ. జల్లులాటలయందు హస్తతలయంత్ర, గలిత జలధార నీపయిఁ గదియకుండఁ
దరుణి గుబ్బలపైనున్న తామరాకు, గొడుగుగాఁ బట్టుకొంటివి గుర్తుకలదె?

మఱియును—

గీ. ఒకరికొక్కరు దవ్వుపడఁటి మిదటి, యిసుమతిన్నెలఁ బొలయల్కనింతి మనము
తూర్చి వలిగాలి యొజ్జనై కలుపఁ దెలుపు, కౌఁగిలింతల నిది జ్ఞాపకంబు గలదె.

విభీ—(ఎదుర ప్రక్కకు వ్రేలు చూపుచు) విశ్వంభరాశిరశ్శేఖరాయమానంబగు లాటదేశం బిదియే.

రాము—(సీతతో)

ఉ. వేలుపుబాసకియ్యది నివేశము విద్యలనేర్తురిచ్చటన్
స్త్రీలును భాషఁ జూడఁ బరుషీకృతవర్ణము చిన్నమాటలం
గ్రాలెడు మంచిప్రాకృతపుగీత పఠించుచునుందురిచ్చటం
బాలురు మాడుమాయిడి యసాహము లాటపదంబు కోమలీ.

మఱియును—

గీ. లాటకాంతలగురిచేసి ఘాటుబంటు, మరుఁడు సంధించుశరములు మరలి వచ్చి
వారి సౌందర్యమునకు వివశతఁ గన్న, యిందువిల్కానిఁ దన్నె వేధించు నంత.

సుగ్రీ—ఇది యుజ్జయినీపురము. భగవంతుం డగుమహాకాలనాథుని మందిరము.

రాము—(దోసిలొగ్గి)

గీ. మరుఁడు విడిచిన కేతకమార్గణంబు, మేనిపైఁ బడివక్రమై నూనమేమ
హానుభావునితల చంద్రరేఖనుమిషమునఁ, జనరు నాయీశ్వరుఁ దలంతు ననుదినంబు

(సీతవంకకుంగనుంగొని)

చ. చటువాక్యంబుల కాటపాటలకుఁ జంచత్ప్రీతిఁ గ్రేఁగంటఁ జూ
చుటకుం జక్కనిమందయానముల మెచ్చుల్గుల్కఁ గూర్చుంటకున్
బటులాంగంబుల మారసంగరమునం జూడత్వముం జూప నె
న్నటిప్రోయాండ్రును జాలరుజ్జయినిలో జన్మించుప్రోయాండ్రకున్.

మఱియును—

గీ. నిండుజాబిల్లి కాయువెన్నెలలు తినఁగఁ
జలివియును దేటయుఁ జకోరములకె కలుగు
మదనసంగరమందలి మర్మములను
జలివితేట లవంతికాంతలకె కలవు.

సీత—గీ. వానకాలమువందెందు వరలుపంట, కంటికింపగురీతిగాఁ గానిపించు?

త్రిజ—మాలవ దేశమునందు.

సీత— కనులకానందసుఖములు గలుగఁ జేయు, మాలవంబిదియేసుమి మధురవాణి.

రాము—గీ. సుజనులతిశృంగారులు సొగసుకాండ్రు, గల్గునీమాళవంబునఁ గమలపాణి
వానకాలమునందు డాబాలనెక్కి, కూడియుందురు స్త్రీలతోఁ గోడెకాండ్రు

సీత—వసుంధరాపురంధ్రి జడపాయవలె, వింటనుండి స్రవించు పంకమువలె, నింద్ర
నీలకంఠికవలెఁ గాళిందీనది ముందు చెలువారుచున్నది.

రాము—ఉ. కాళియపన్నగంబునకుఁ గాఁపురమైన ఘనీలలామగం
గాళికళిందపుత్త్రి యమునాపగఁ గన్గొను మేఱులెవ్వియుం
బోలవు దీని దీనికి యముం డనుజుం డరుణుండు తండ్రి తోఁ
బాలుగు దీనికిం గనకశోభకముజ్జనియించుతాపియున్.

సీత—(నమస్కరించుచున్నది)

లక్ష్మ—ఆర్య! భగవతియగునయోధ్య మిగులదూరము గాదు. అప్పుడే పాంచాలదేశములోనికి వచ్చినాము.

రాము—(సీతతో)

గీ. దేవి కనుంగొమ్ము పాంచాలదేశములను, మనకుఁబడమట గంగాయమునల నడుమ
లౌకికములగు సద్భోక్తులకును బోలెఁ, గావ్యములకిందుఁ గనరాదు గౌరవంబు.

అదియునుంగాక—

గీ. కాముకల లఱువదినాల్గుఁ గలతు రనుచు, ఖ్యాతిగాంచిన పాంచాలకాంతలయెడ
వస్త్రవిన్యాస మొనరించు నంగజుండు, కులుకుఁ గ్రీఁగంటి సోఁగచూపులకు జడిసి.

లక్ష్మ—ఇదిగో మందాకినిచేఁ జుట్టువారియున్న మహోదయపురంబునకు వచ్చితిమి.

రాము—గీ. ప్రబలసౌధములందము పగఱకలవి, గానికోటయుఁ గలదియీ గాధిపురము
తెలుపుచేసినమీల శోభలు హరించు, కులుకుఁ జూపులఁ జూడుమో కోమలాంగి.

అదియునుంగాక—

గీ. తాతముత్తాత తాతలతరమునుండి, పరమపూతములని నుతింపఁబడు రెండు
అబ్జలోచన యీ కాన్యకుబ్జపురము, హరశిరోకృతభూషణం బగు స్రవంతి.

మఱియును—

ఉ. చీరలకట్టుఁ బల్కుబడి చిత్రము విద్యలనేర్పు వేణిసిం
గారమలంకృతుల్ సొగసుగా ధరియించుట యందచందము
ల్గారుణిఁ గాన్యకుబ్జపురధాముల భామలయొద్ద నో సఖీ
నేరు మతోవలె సకలనీరజనేత్రలు వేయు నేటికిన్.

లక్ష్మ—(విమానవేగమభినయించుచు) ఆర్య! దివ్యనదులగు గంగాయమునల సంగమము నొద్దకు వచ్చితిమి.

రాము—(సీతతో)

గీ. మఱ్ఱిచెట్టిది శ్యామనామంబు తరుణి, మనుజగంగయిదేశంబు మౌళిపతిత
దీని పేరు ప్రయాగ యిందే కలిగెను, గంగతో సూర్యపుత్రికి సంగమంబు
(అందఱును నమస్కరించుచున్నారు)

లక్ష్మ—ఆర్య! ఇదియే భగవంతుండగు విశ్వనాథునకు నివాసమగు కాశి.

రాము—మ. ఇదివారాణసి యన్నపూర్ణయును విశ్వేశుండు నిందే వసిం
చుచు రింతుంగల మానులెల్ల సుకృతుల్ సామైథిలీ సర్వదా
హృది సేవింతురు విశ్వనాథు మరణంబే మోక్ష మిచ్చోట య

స్మరసద్వేషి యొనర్చు తాటకమహామంత్రోపదేశంబునన్.

సీత—దశకంఠసూదనా! వారాణసీసంకీర్తనముచేత నాపుట్టినిల్లగు మిథిలానగరము సామీప్యమున నున్నదని తలంచెదను.

రామ—ఓవిమానరాజమా! వేగ సీతకు జనకరాజధానియగు మిథిలాపురిం గనంబఱచుము.

లక్ష్మ—ఇదిగో వచ్చితిమి!

సీత—భగవతి మిథిలానగరి! గురుజనమునకును నీకును గూడ నమస్కరించుచున్నాను.

రామ—చ. జనకుని రాజధాని యిది జానకి శాంతుఁడు యాజ్ఞవల్క్యుఁడుం
డు నిచట సూర్యశిష్యుఁడు కనుంగొను మాభవదీయ జన్మభూ
మి నిమికులీను లేలుదురు మిన్నును మన్నును నుండుదాఁక దీ
నినిచటఁ బెండ్లియాడితిని నిన్నుఁ బురారిధనుర్విదారినై.

విభీ—ఇచ్చటనే క్షత్రియాంతకుండగు పరశురామునకుఁ బరాభవము కలిగినది.

సుగ్రీ—ఈభార్గవుఁడేనా—

గీ. ఫేనమును ద్రావి సంతృప్తిఁ బూనుపగిదిఁ, జంద్రికల జల్కమాడిన చందమునను
దేవికౌసల్యకనని క్షత్రియులనెల్ల, యేసువాఁడులమార్లు జయించినాఁడు.

రామ—(సిగ్గుపడుచున్నాఁడు)

సీత—లంఘితసాగరుండగు హనుమంతునికంటె నాదృష్టికి శీఘ్రగమనముగలదు. ఇచ్చటినుండియే యయోధ్యాపట్టనముం జూచుచున్నాను.

(అంతట హనుమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు)

హను—(నమస్కరించి) దేవా నావలన వృత్తాంతమంతయు విని వసిష్ఠుఁడు భరతశత్రుఘ్నులతోడను సకలప్రకృతిమండలముతోడను భవదీయపట్టాభిషేకసంభారము లంగూర్చుకొని సిద్ధముగా నున్నాఁడు.

(అందఱు నాదరముతో వినుచున్నారు)

రామ—(ముందుచూచి నమస్కరించి)

గీ. అమరపురి యందమును గేలిసేయఁ జాలు, రవికులీనులు పాలించు రాజధాని
చందురునిబోలు తెల్లని జలముగలుగు, సరయు వీపురిచుట్టు నెసంగుచుండె.

(అందఱును నమస్కరించుచున్నారు)

రామ—(ముందుచూచి) విమానరాజమా! వసిష్ఠాదులు నాకై యెదురుచూచుచున్నారు. కావున రాచనగరులో దిగియెదము నెలవిమ్ము.

(అంపలును విమానము దిగుచున్నారు)

(పిదప వసిష్ఠుఁడును భరతశత్రుఘ్నులును బ్రవేశించుచున్నారు)

వసి—నాయనా! భరత! శత్రుఘ్న!

మ. శివశిష్యుం ద్రుహిణప్రపౌత్రు నితఁ డేచేట్పాటులొందించె న
య్యవి రెండుం దలపోయఁగా నగవు నత్యాశ్చర్యమున్ బుట్టుఁ బు
ణ్యవిశేషంబున నేఁ డెఱుంగనుట సంప్రాప్తించె శ్రీరాము నీ
రవి వంశంబిఁక శ్వేతమానమగు నిర్యన్మార్గులం గీర్తులన్.

(అంపలును బరిక్రమించుచున్నారు)

రాము—(వినయముతో సమీపించి పాదములు స్పృశించి)

గీ. గురువులెవ్వార లిక్ష్వాకుకులమునకు వ, శిష్ఠులెవ్వారు దివి సప్తఋషులయందు
వారికిప్పు డరుంధతీవల్లభులకుఁ, బ్రణతి యొనరించుచున్నాఁడు రాముఁ డితఁడు.

వసి—"గీ. దేవ నిన్నేమి యాశీర్వదించువాఁడ." (అను పూర్వోక్తపద్యముం జదువుచున్నాఁడు)

రాము—ఋషివచనములకుఁ గతులు వేరైనను నైక్యముకలుగుచుండును. ఈవసిష్ఠుండు గూడ మున్నగస్త్యుం డాశీర్వదించినట్లె యాశీర్వదించెను.

సీత—(నమస్కరించుచున్నది)

వసి—జనకరాజపుత్రి! రాముని యాశీర్వచనమే నీకు నాశీర్వచనము. ఇదియునుంగాక.

గీ. ఇంతదనుకీ యరుంధతియే పతివ్ర, తావ్రతము చేయుచున్నది తరుణులందు
ఆవ్రతము చేయ నీవు నోయనుఁగుబిడ్డ, పంచుకొంటివి భాగంబు వరము పగిది.

లక్ష్మ—ఇక్ష్వాకుకులగురూ! వసిష్ఠ! లక్ష్మణుఁడు మ్రొక్కుచున్నాఁడు.

వసి—వత్స లక్ష్మణ! ఇంద్రజిత్తుని జయించిన నిన్నేమని యాశీర్వదింతును?

భర—ఆర్య! రావణవిద్రావణ! ఇదిగో నీతమ్ముఁడు భరతుఁడు నమస్కరించుచున్నాఁడు.

రాము—(చేతులుసాచి) తమ్ముఁడా యిటురమ్ము.

గీ. కట్టి నినుఁ గౌఁగిలించితి కుతుక మొదవ, వేగ నాకిమ్ము నీవు నీకౌఁగిలింత
సోదరులమేను సోఁకిన సోదరునకుఁ, జంద్రికయుఁ గూడ సుంత వెచ్చగనె యుండు.

భర—(సీతకు నమస్కరించుచున్నాఁడు)

సీత—నీముఖారవిందము నెత్తుము. నీదృష్టి యానందమంద పరిస్యందయగుఁగాక.

శత్రు—పాదసేవకుఁడు శత్రుఘ్నుఁడు నమస్కరించుచున్నాఁడు.

రాము—(లేవఁదీసి) పుణ్యమున మారెండవ లక్ష్మణునిఁ జూచితిని.

శత్రు—(సీతకు నమస్కరించుచున్నాఁడు)

సీత—వత్స శత్రుఘ్న చిరకాలము జీవింపుము. మీయన్నలెచ్చటనున్నారు?

శత్రు—(మంగళద్రవ్యములు చేతఁ బూని యంతఃపురద్వారమున నిల్చుచున్నాఁడు)

లక్ష్మ—(భరతునకు నమస్కరించుచున్నాఁడు)

భర—గీ. మిందువేడ్క నను గౌఁగిలించుమయ్య, లక్ష్మణా లేచి సింహలక్షణుఁడవు

ఆర్యసేవాపవిత్రము లైననీదు, గాత్రములు నన్నుసుఖపెట్టుఁగాత యిపుడు.

శత్రు—(లక్ష్మణుని గౌఁగిలించుకొని) నిర్విఘ్నముగ రామసేవ చేయుట కొనసాగించుకొన్న నీయందు నాకుస్నేహము రెండింతలగుచున్నది.

రాము—భగవంతా వసిష్ఠ! ఇతఁడు సూర్యపుత్రుఁడును కిష్కింధాపురాధిపతియునగు సుగ్రీవుఁడు. ఇతఁడు లంకాధిపతితమ్ముఁడును ప్రస్తుతము లంకాపురవీశ్వరుఁడు నగు విభీషణుఁడు. వీరిరువురును నమస్కరించుచున్నారు.

వసి—రామచంద్ర! భవదీయకీర్తిలతకు వీరిరువురే కాయమానస్తంభంబులు.

రాము—భరత! వీరును నీకు మఱఁదులే కావునఁ గౌఁగిలించికొనుము.

(భరత శత్రుఘ్న సుగ్రీవ విభీషణులు పరస్పరముఁ గౌఁగిలించుకొనుచున్నారు)

వసి—(అందఱివంకఁ గని)

మ. దశకంఠుం బరిమార్చె రాఘవుఁడు సీతాదేవి సాధ్వీమహా

దశఁగాంచెన్ శుచియందు లక్ష్మణుఁడు గాఢాయింద్రజిత్తుం జయిం

చె శెబాసీ భరతుండు పాదుకలచేఁ జేయించె రాజ్యంబు స

ద్యశముం బొందుట కేమిలోపమిఁక సప్తాశ్వాన్వయం బంతయున్.

(రామునివంకఁ జూచి) వత్స దాశరథీ రామభద్ర! ప్రశస్తమగు ముహూర్తమాసన్నంబైయున్నది కావునఁ దివ్యంబగు సింహాసనం బలంకరింపుము.

రాము—(అట్లు చేయుచున్నాఁడు)

(వసిష్ఠుఁడు తప్ప తక్కినవారందఱు సాష్టాంగ నమస్కృతులు చేయుచున్నారు)

(తెరలో మంగళగీతములు పాడుచున్నారు)

(ఆకాశవాణి)

క. చిరకాలము ఘనదుఃఖశం. కరుణం బ్రజలుతిందు [illegible] పుష్పకం బొప్పించెన్

ధరణీశుల నేఁటికని [illegible] పరమాప్తో నిసంగు మహాపతి కదినుఁబలన్.

వసి—వత్స రామభద్ర! ధన్యుండవు. సాక్షాత్కుబేరుఁడు నిన్ను యాచించుచున్నాఁడు.

రాము — విమానరాజమా! భగవంతుండగు కుబేరుఁడు ప్రార్థించుచున్నాఁడు. వా
నికి మరల నిన్నిచ్చెదను. (పైకిఁ జూచి) అనినంతనే యీవిమానము కుబేరుని యొ
ద్దకుఁ బోయినదే.


వసి — రామచంద్ర! నీకింక నేమిప్రియం బొనరించువాఁడను.

ఉ. కోపములేదు శంకరునకుం దనచాపము భగ్నమైన సం
తాపము లేదు వార్ధి కెడఁదం దనకడ్డము గట్టిరంచు ని
ర్వాపితుఁ డయ్యె మన్మఁడని వారిజగర్భున కీసులేదు సం
ప్రాపితుఁ డయ్యెఁ బుష్పకవిమానము నేఁటికి యక్షనాథుఁడున్.

అయినను నిట్లగుఁ గాత!

ఉ. పండితులెల్ల సంసరణబంధముఁ బాపెడు కావ్యబంధము
ల్నిండగు నర్థమున్ లలితనీతులు సూక్తులఁ గూర్చి చేయుతన్
బండువు గాఁగ సజ్జనులు బ్రహ్మకుమారుగఁ గావ్యమూర్తి నె
న్నండును బాయకుండుత మనంబులఁ బండినభక్తి పెంపునన్.

(అందఱును నిష్క్రమించుచున్నారు)



గద్య. ఇది శ్రీకంకవీరేంద్రఘంటాపంచానన విద్వత్కవి బాలకళానిధి బాలసరస్వతీ శతావధాని
తిరుపతి వేంకటేశ్వరవిరచితంబగు నాంధ్రబాలరామాయణ నాటకంబునసర్వం
బును దశమాంకము.

